ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 139 పేజీలు: 12 వెల: 6.50

జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్: నలుగురు మావోయిస్టుల మృతి 9లో

అమెరికాలో మళ్లీ కాల్పులు.. ఇద్దరి మృతి



## పట్టాలపై ఘోరం
### పశ్చిమ బెంగాల్‌లో దుర్ఘటన

# గూడ్స్‌ను ఢీకొన్న ఎక్స్‌ప్రెస్

సోమవారం డార్జిలింగ్ జిల్లాలో గూడ్స్‌ను ఢీకొన్న ఘటనలో గాలిలోకి లేచిన ఎక్స్‌ప్రెస్ బోగీ

- గాలిలోకి లేచిన బోగీలు
- 15 నిండు ప్రాణాలు బలి
- మరో 60 మందికి తీవ్ర గాయాలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఘటనా ప్రదేశానికి వెంటనే వెళ్లిన రైల్వే మంత్రి వైష్ణవ్, సిఎం మమత
- మృతుల కుటుంబాలకు రూ. 10లక్షల పరిహారం ప్రకటించిన కేంద్రం
- యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు

**కోల్‌కతా, జూన్ 17:** పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో ఘోర రైలుప్రమాదం జరిగింది. ఒకే ట్రాక్‌పైకి వచ్చిన రెండు రైళ్లు ఢీకొనడంతో ఓ బోగీ గాల్లోకి లేచింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15మంది ప్రయాణికులు మృతి చెందగా.. మరో 60 మంది తీవ్రంగా గాయ పడ్డారు. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు బయల్దేరిన కాంచన్‌జంఘా ఎక్స్‌ప్రెస్ మధ్యలో న్యూజల్‌పాయ్‌గుడి వద్ద ఆగింది. అక్కడి నుంచి బయల్దేరిన కాసేపటికే రంగపాని స్టేషన్ సమీపంలో వెనకనుంచి ఓ గూడ్స్‌రైలు దీన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోగా.. ఎక్స్‌ప్రెస్ రైలు రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఓ బోగీ గాల్లోకి లేవడం ప్రమాద తీవ్రతకు అద్దంపడుతోంది. సమాచారమందుకున్న రైల్వే పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై డార్జిలింగ్ అదనపు ఎస్పీ మాట్లాడారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సిగ్నల్ జంప్ కారణంగా ఈప్రమాదం చోటుచేసు >>2



ప్రమాదంలో దెబ్బతిన్న బోగీలు, రైల్వే ట్రాక్





సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించి పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు. చిత్రంలో మంత్రులు, అధికారులు

# పోలవరాన్ని నాశనం చేశారు

- దారికి రావాలంటే మరో 4 సీజన్లు కావాలి..
- కాఫర్‌డ్యాం, డయాఫ్రంవాల్ ధ్వంసం
- గైట్‌బండ్ కుంగిపోయింది
- గతంలో 30 సార్లు వచ్చి ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లా
- జగన్ రాష్ట్రానికి ఓ శాపం
- నిర్వాసితుల పరిహారం బాగా పెరిగింది
- పోలవరం ప్రాజెక్టులో మీడియాతో సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త / ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా**

పోలవరం ప్రాజెక్టును ఎంత వేగంగా పూర్తి చేయాలని ఆశించామో అంతగా వెనక్కిపోయిందని ఇప్పుడున్న పరిస్థితిని పూర్తిగా అధ్యయనం చేసి నిధులు ఇస్తే అన్నీ అనుకున్నట్లు జరిగితే మరో నాలుగు సీజన్లు పడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టును సోమవారం సందర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టులోని సమస్యలను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యానని, ఓ విధంగా తాను భావోద్వేగానికి గురవుతున్నానని కూడా చెప్పారు. కాఫర్ డ్యాం, డయాఫ్రమ్ వాల్, గైట్ బండ్ సమస్యలు ప్రాజెక్టును పూర్తిగా వెనక్కినెట్టేసాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాఫర్ డ్యాం పనులు చివరి దశలో ఏజెన్సీని మార్చవద్దని ఎంత మొత్తుకున్నా వినలేదని, >>2



# 24 నుంచి అసెంబ్లీ 3రోజులు సమావేశాలు

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ముందుగా ఊహించినట్లు ఈ నెల19న జరుగడంలేదు. ఈ షెడ్యూల్ మారినట్లు అసెంబ్లీ వర్గాలు స్పష్టం చేసాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి అసెంబ్లీ సమావేశం కానుంది.మూడు రోజుల పాటు ఈ సమావేశాలు జరుగుతాయి.వాస్తవానికి ఈ సమావేశాలు బుధవారం నుంచి జరగవలసి ఉంది.అయితే గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్ బక్రీద్ సందర్భంగా శెలవుపై మూడు రోజులు తమ స్వరాష్ట్రం కర్నాటక వెళ్ళినట్లు సమాచారం.దాంతో సమావేశాలను 24కి వాయిదా వేయాలని నిర్ణయించారు. సమావేశాల తొలి రోజున గోరంట్ల బుచ్చయ్యను ప్రోటెర్మ్ స్పీకరుగా ఎన్నుకుంటారు.తరువాత శాసనసభ సభ్యులతో ప్రమాణ స్వీకారం జరుగుతుంది. స్పీకరుగా టీడీపీ నుంచి అయ్యన్న పాత్రుడు. జనసేన నుంచి డిప్యూటీ స్పీకరుగా >>2

# రాష్ట్ర ఆర్థికం ఆందోళనకరం

### నియోజకవర్గ నప్రజల కోసం నిద్రమానుకొని పని చేస్తా: ఉరవకొండ బహిరంగసభలో మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి భయంకరంగా ఉందని పుస్తకాలు తిరగేస్తే పరిస్థితి అవగాహనకు వస్తుందని గడిచిన ఐదేళ్ళలో ఏం జరిగిందో తెలుసుకొని గాడిలో పెట్టే బాధ్యతను చంద్రబాబు తనపై పెట్టారని దాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తానని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ఆయన సోమవారం అనంతపురం జిల్లా తన సొంత నియోజకవర్గం ఉరవకొండకు రాగా ఎన్డీఏ కూటమి శ్రేణులు ఆయనకు అడుగడుగునా అఖండ స్వాగతం పలికారు. ఉరవకొండ పట్టణంలో రాత్రి 8.30 గంటల ప్రాంతంలో కవితా సర్కిల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి మోదటి కూలీనవుతానన్నారు. నియోజకవర్గ ప్రజలు చూపిన ఆధరాభిమానులు చూస్తుంటే నాపై ఎంత బరువు బాధ్యతలు ఉన్నాయో అర్థమవుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై నమ్మకంతో గెలిపించడం ఒకెత్తైతే ఉరవకొండ చరిత్రను తిరగరాసిన ప్రతి ఒక్కరికి శిరస్సువంచి నమస్కరిస్తున్నానన్నారు. తాను కష్టాలు,



ఉరవకొండలోని నిర్వహించిన సభలో బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

కన్నీళ్ళు, అవమానాలు చాలా చూశానని ఇప్పుడు అభిమానం చూస్తున్నా న న్నారు. గుండెల్లో పెట్టుకున్న నియోజకవర్గ ప్రజల కోసం ఒక గంట ఎక్కువైనా పనిచేస్తానుగాని నిమిషాన్ని కూడా వృథా చేయనన్నారు. రైతులు, మహిళలు, యువకులు అన్ని వర్గాల అభివృద్ధికి మోదటి కూలీనవుతానన్నారు. తనకు మంత్రి అనే పిలుపు కన్నా కేశవన్న..కేశవ్ అనే పిలిస్తేనే గుండె నిండుగా ఉంటుందన్నారు. సాగునీటి సమస్య కోసం రేపటి నుంచే పనిచేస్తానని చెప్పిన పయ్యావుల కేశవ్ నిద్ర మానుకొనైనా చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. 28 సంవత్సరాల వయసులో టీడీపీ జండా పట్టుకొని వస్తే ఆశీర్వదించారని నేను చేసిన తప్పులతోనే నన్ను ఓడించారుగాని మరొకటి కాదన్నారు. నేను అమరావతిలో ఉన్నా ఢిల్లీలో ఉన్నా నా గుండె చప్పుడు ఎప్పుడూ ఉరవకొండ..ఉరవకొండ అనే వినిపిస్తుందన్నారు.30 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎవరినీ ద్వేషించలేదని ఎవరైనా దూరం అయినా వారిని అక్కున చేర్చు కుంటానన్నారు. పొత్తు ధర్మాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రిగా పయ్యావుల కేశవ్‌కు కరువు సీమను సస్యశామలం చేసేందుకు అవసరమైన నిధులు తీసుకొచ్చే బాధ్యతుంటుందని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు.

# బాత్‌టబ్‌కు రూ.45 లక్షల ఖర్చు!

- రుషికొండపై జగన్ దంపతుల 'మాయా మహల్'
- ప్రజల సొమ్ముతో నివసించటానికి రూ.500 కోట్లతో నిర్మాణం
- అప్పటి మంత్రి రోజాకు ఆ బంగ్లా ఎందుకుకట్టారో కూడా తెలియదా!
- రాష్ట్రపతి, ప్రధానమంత్రి కోసమని కొత్త నాటకం

**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార మాయలో ఉన్న జగన్‌రెడ్డి తనకే అధికారం శాశ్వతం అనుకున్నారని, రాష్ట్రంలో ఇల్లు లేక పేదలు అల్లాడుతున్నా... తాను, తన భార్య అప్పుడప్పుడు నివసించటానికి ప్రజలు సొమ్ము రూ.500కోట్లు వెచ్చించి రుషికొండకు గుండుకొట్టి మాయామహల్‌ను నిర్మించుకున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. జగన్‌రెడ్డి పెదవులపై మాత్రమే పేదల మాట.. అని మనసులో సిరుల మూట అని అన్నారు. నడిచేది ధనవంతుల బాట అని ఈ మాయా మహల్‌ను చూస్తే స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. సోమవారం ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలో ఏ నాయకుడు తన నివాసానికి ప్రజాధానం వెచ్చించలేదన్నారు. ఇంత భవనం నిర్మించలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల్లోభారతపార్లమెంట్ నిర్మాణానికి రూ.700 కోట్లు ఖర్చు అయ్యిందన్నారు. >>2



మీడియా సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

# 20న పిఠాపురానికి పవన్‌కల్యాణ్

**విజయవాడ,జూన్ 17,ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ నెల 20న తన అసెంబ్లీ సిగ్మెంట్ పిఠాపురం వెళ్ళనున్నారు.ఈ నెల 19న ఆయన సచివాలయంలో తన పదవి బాధ్యతలను స్వీకరించనున్నారు. ఇందుకోసం ఆయనకు సచివాలయంలో 212 చాంబర్(గదిని) కేటాయించారు.జనసేన పార్టీకి చెందిన ఇతర మంత్రులకు కూడా కీలక శాఖ లుదక్కాయి. మంత్రి నాదెండ్ల మనోహర్‌కు పౌర సరఫరాలశాఖ, వినియోగదారుల వ్యవహారాలు అప్పగించారు. అలాగే మంత్రి కందుల దుర్గేష్‌కు పర్యాటకు, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలు అప్పగించారు సీఎం చంద్రబాబు నాయుడు. వీరం దరికి వరుసగా పవన్ కల్యాణ్‌కు కేటాయించిన చాంబర్‌లు పక్కనే గదులు కేటాయించారు.ఇక జనసేన అదినేత పవన్ కళ్యాణ్ పదేళ్ళ పోరాటానికి ఫలితం లభించింది. గత పదేళ్లుగా రాజకీయాల్లో ఉన్న ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రజల తరపున పోరాటం చేసారు.






సోమవారం న్యూఢిల్లీ ఖర్గే నివాసంలో జరిగిన సమావేశంలో రాహుల్, ప్రియాంక తదితరులు

# వయనాడ్‌కు రాహుల్ గుడ్‌బై బరిలోకి ప్రియాంక

### రాయబరేలి ఎంపీగా కొనసాగలని రాహుల్ నిర్ణయం

**న్యూఢిల్లీ, జూన్17:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్లా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి ఆయన గెలుపొందారు. వీటిలో ఏ స్థానాన్ని వదులుకుంటారని సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా దీనిపై రాహుల్ నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ ఎంపి సీటును ఆయనవదులుకోనున్నారు. రాయ్‌బరేలీ ఎంపిగా >>2



# కొత్త ఐటి విధానం తెస్తాం: మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన ఐటీ పాలసీని అమలు చేసే దిశలో కీలక చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ విద్యా,ఐటి శాఖ మంత్రి లోకేష్ నారా స్పష్టం చేసారు.విశాఖను ఐటి హబ్‌ను చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.ఏపీలో ఐటి,ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహకాలను అందించే దిశలో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం ఇస్తున్న ప్రోత్సాహకలపై తనకు స్పష్టమైన నివేదిక కావాలన్నారు.ఐటి శాఖపై సోమవారం కుడా ఆయన సంబంధిత అధికారులనుంచి కీలక సమాచారం తెలుసుకున్నారు.మనం తీసుకుని వచ్చేనూతన ఐటీ పాలసీ కచ్చితంగా పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి అనుకూలరీతిలో ఉండే విధానాలతో అమలు చేస్తామన్నారు.తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలనిపేర్కొన్నారు.పేరున్న ఐటి. ఎలక్ట్రానిక్స్ కంపెనీలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని లోకేష్ అధికారులకు తెలిపారు.

# తిరుమలేశుడు ఎంతెంత 'దూరం'!

**పి.పద్మనాభమ్/తిరుమల**

కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనం కోసం రోజుకు లక్షలాదిమంది భక్తులు దేశం నలుమూలల నుండి తరలివస్తున్నారు. వచ్చిన ప్రతి భక్తునికి సంతృప్తికర దర్శనమ్ కల్పించే మాట ఎలా ఉన్నా ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తులు సంతోషంగా తిరిగి వెళ్ళాలని తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు ఆకాంక్షించడం పరిపాటి. అయితే అందకుతగ్గట్లు తిరుమలలో ఏర్పాట్లు ఉన్నప్పటికీ పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తే ఆలయం వెలుపల కిలోమీటర్లు దూరం క్యూలైన్లు బారులు తీరి భక్తులు గంటల తరబడి నిరీక్షిస్తుండటం పరిపాటిగా మారింది. ఈ విధానం మార్చాలని పదేళ్ళక్రిందట అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ దొండపాటి సాంబశివరావు అధ్యయనం చేసి ఆలయానికి చేరుకునే క్యూలైన్లు చేరువచేయాలని కార్యాచరణ సిద్ధం చేశారు. అందుకు తగ్గట్లు క్యూలైన్లు, కాంప్లెక్స్‌లు నిర్మించారు. అయితే ఇప్పటికీ ఆ విధానం అమలుకావడం లేదు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం రోజువారీగా సాధారణరోజుల్లోనే లక్షమందివరకు భక్తులు కొండపైకి వస్తే వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు నిండిపోతున్నాయి.



- కిలోమీటర్ల మేర పెరుగుతున్న క్యూలైన్లు
- స్వామిని చేరుకొనే సులభ'మార్గం' ఏమైంది?
- కార్యరూపం దాల్చని గత ఇఒ ప్రణాళిక
- క్యూలైన్ల కుదింపు తక్షణావసరం

ఒక్కోకంపార్టుమెంట్‌లో 400మంది లెక్కన 25వేలమంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ఆ తరువాత వచ్చిన సామాన్యభక్తులు ఏటిసి, నారాయణగిరి ఉద్యానవనాల వరకు విస్తరించిన క్యూలైన్లలో నుండి ఆలయంలోనికి చేరుకోవాల్సి ఉంది. అంతేగాక 60వేలమంది భక్తులు దాటితే ఇక క్యూలైన్లు చాంతాండంత దూరం వ్యాపిస్తాయి. ఇక్కడ ఎండకు,వానకు సామాన్యభక్తుల కష్టాలు వర్ణనాతీతం. సర్వదర్శనానికి రద్దీరోజుల్లో, వారాంతం రోజుల్లో ఏకంగా 30నుండి 40గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులు వున్నాయి. దీంతో వేలకిలోమీటర్లు దూరం నుండి తిరుమలకు వచ్చిన భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తుంటాడు. ఈ విధానంలో మార్పుతీసుకువచ్చి,సామాన్యభక్తులకు క్యూలైన్లు చేరువచేయడం ప్రస్తుతం టిటిడి అధికారులకు ఉన్న తక్షణ కర్తవ్యం. సామాన్యభక్తులకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌ను వినియోగించుకుంటే కొంతవరకు నిరీక్షణ కష్టాలు తప్పుతాయి.

**క్యూలైన్లు కుదింపు పై అధ్యయనం ఏదీ!?:** ఏడుకొండలవాడా గోవిందా గోవింద అంటూ నిత్యం తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు ఆలయాన్ని చేరుకునేందుకు కిలోమీటర్లు దూరం విస్తరించిన క్యూలైన్లలో అవస్థలు తప్పడంలేదు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లు నిండితే ఇక సామాన్యభక్తులు ఎక్కడ నుండి వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌కు చేరుకోవాలనేది అర్థంకాని ప్రశ్నగా మారింది. ఇప్పటికీ తిరుమలేశుని దర్శనం కోసం టిటిడి అధికారులు రోజువారీగా ఆన్ లైన్‌లో 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలు, >>2



# వైఎస్సార్సీకి శిద్దా గుడ్‌బై

### వ్యక్తిగత కారణాల వల్లనే అని జగన్‌కు లేఖ

**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ నేత, మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత శిద్దా రాఘవరావు వైఎస్సార్సీకి రాజీ నామా చేశారు. ఈమేరకు పార్టీ >>2

# పోలవరాన్ని నాశనం చేశారు



సోమవారం ప్రాజెక్టు చిత్రాలను తిలకిస్తున్న సిఎం చంద్రబాబు

>> ఆ నష్టం ఇప్పుడు తీవ్రమైంది అన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన కేవలం అయిదు రోజుల్లోనే పోలవరం నిర్మిస్తున్న సంస్థను నిలిపివేసి రివర్స్ టెండరింగ్ పేరుతో మార్చారని ఆయన వివరించారు. లాస్ట్ గ్యాప్‌ను పూర్తి చేసి ఉంటే ఈ దుస్థితి ఉండేది కాదన్నారు. పోలవరం ప్రాజెక్టును ఇప్పటికి తాను 30సార్లు సందర్శించానని 100సార్లు పైగా సమీక్షించానని చెప్పారు. 2019-2020లో వచ్చిన భారీ వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ నాలుగు చోట్ల 35శాతం ధ్వంసమైంది అయిందన్నారు. ఈ మరమ్మతులకు 427 కోట్లు ఖర్చు అవుతుందని, అదే తిరిగి నిర్మిస్తే 990 కోట్లు ఖర్చు అవుతుందని స్పష్టం చేశారు. కాఫర్ డ్యాం పైన కింద కలిపి 550 కోట్లతో కట్టారని వరదల కారణంగా వచ్చిన సుడిగుండాల వల్ల 250 మీటర్ల డ్యామ్‌కు గాను 150మీటర్లు కొట్టుకుపోయిందని తెలిపారు. ముఖ్యంగా గైడ్ బండ్ గరిష్టంగా కృంగిపోయిందన్నారు. ఈ దుస్థితిలో మళ్లీ చేపట్టి ఐఐ స్థాయికి తీసుకురావాలంటే మరో నాలుగు సీజన్లు పడుతుందని ఇంజనీర్లు చెబుతున్నారని అన్నారు. ఒక వ్యక్తి రాష్ట్రానికి ఎలా శాపంగా మారతారో పోలవరం పరిస్థితిని ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు. 2020 నాటికి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ జగన్ మూర్ఖత్వం కారణంగా ఈ పరిస్థితికి వచ్చిందన్నారు. మీడియా, ప్రజలు దీనిపై చర్చించాలని సిఎం కోరారు. నిమిషంలో కాంట్రాక్ట్‌ను మార్చే జగన్ ఈ స్థితికి తెచ్చారన్నారు. వారి మూర్ఖత్వం, అహంకార ధోరణి వల్ల పోలవరాన్ని పూర్తిగా సమస్యల సుడిగుండంగా చేశారని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. రింగ్‌బండ్ వేసి పనులు ఏ విధంగా పూర్తిచేయాలి అనేదాన్ని అధ్యయనం చేస్తామన్నారు. కేంద్రంలో కూడా జలవనరులకు సంబంధించి అప్పటి నుంచి నలుగురు మంత్రులు మారారని ఇప్పుడున్న మంత్రికి ప్రాజెక్టు పూర్వాపరాలు వివరించాల్సి న అవసరం ఉందని అన్నారు. 2014 నుంచి తమ ప్రభుత్వంలో ఏటా బడ్జెట్లో 13,683 కోట్లు కేటాయించగా గత ప్రభుత్వం దాన్ని పూర్తిగా తగ్గించి వేసిందన్నారు. ప్రాజెక్టుల ఇప్పుడు ఎన్నో చిక్కుముడులు ఉన్నాయని వాటిని ఒక్కొక్కటి పరిష్కరించాలన్నారు. పోలవరాన్ని పూర్తిచేసి 194 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోగలిగితే రాయలసీమకు సైతం గోదావరి నీళ్లు ఇవ్వవచ్చని సిఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ ప్రాజెక్టు డైనాల్లో ప్రాజెక్టు కన్నా పెద్దదని 48 గేట్లు కలిగి రాష్ట్రంలో ఎన్నో జిల్లాలకు నీటి అవసరాలు తీర్చగలదన్నారు. ప్రాజెక్టు పరిస్థితిపై అభిలపక్ష కమిటీలు వేయడం వల్ల ప్రయోజనం ఉండదని సమస్యలు ప్రజలు చర్చించాలని కోరారు. హెలికాఫ్టర్‌లో పోలవరం చేరుకున్న చంద్రబాబునాయుడు ముందుగా ఏరియల్ వ్యూ నిర్వహించారు. ప్రాజెక్ట్ పనితీరును, పరిస్థితిని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలవరం ప్రాజెక్ట్ హిల్‌వ్యూ నుంచి స్పిల్‌వేను పరిశీలించారు. అధికారులతో సమీక్షించి వివరాలు తెలుసుకున్నారు. స్పిల్‌వే, కాపర్ డ్యాం, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతిపై జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత వారితో కలిసి బస్సులో ప్రాజెక్ట్ పరిసరాలను పరిశీలించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించారు, పోలవరం కుడికాలువను ఎక్కడ వరకు పొడిగించవచ్చన్న అంశంపై అధికారులతో సమీక్షించారు. దీనితో పాటు నీటిని గరిష్టంగా ఉపయోగించుకునే అంశంపై కూడా సమీక్ష నిర్వహించారు. వైకుంఠపురం వరకు కుడికాలువ పను పొడిచే అంశంపై పూర్తి స్థాయి నివేదికను తనకు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆదేవిధంగా ప్రాజెక్ట్‌కు సంబంధించిన కాంట్రాక్ట్ ఏజెన్సీలతో కూడా చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కాగా పోలవరం పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు. గత ఐదేళ్లుగా పనులు జరగకపోవడం, కాపర్ డ్యామ్ దెబ్బతినడం పోలవరానికి శాపంగా మారాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. కొన్ని కట్టడాలు పూర్తిగా దెబ్బతినడంతో వాటిని మరమ్మతులు చేయడం కంటే తిరిగి నిర్మించడం మంచిదని ఇంజనీర్లు చంద్రబాబునాయుడికి వివరించారు.

తొలుత మంత్రి నిమ్మల రామా నాయుడు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. పోలవరం ఎమ్మెల్యే బాలరాజు పలు వురు ఎమ్మెల్యేలు అధికారులు పాల్గొన్నారు.



సోమవారం చంద్రబాబును అభినందిస్తున్న ముస్లిం పెద్దలు

## సిఎం చంద్రబాబుకు పలువురు ముస్లిం పెద్దల బక్రీద్ శుభాకాంక్షలు

### ఇస్లాం సాంప్రదాయక దుస్తుల్లో ప్రార్థనలు చేసిన సిఎం

**విజయవాడ,జూన్17 (వార్తప్రతినిధి):** బక్రీద్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నివాసగృహంలో ఇస్లాం సంప్రదాయక పద్ధతుల్లో పవిత్ర ప్రార్థనలు చేసారు. సోమవారం ఉదయం ఆయన పోలవరం పర్యటనకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో పలువురు ముస్లిం సంఘాల నేతలు ఉండవల్లి నివాసంలో కలిశారు. ఆయనకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని ముఖ్యమంత్రి వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీదు పవిత్ర,నిస్వార్ధ జీవన విధానం,ఖుర్బాని తదితరంశాలపై ఆయన సంక్షిప్తంగా వారి వద్ద ప్రస్తావించారు.అనంతరం ముస్లిమ్ మతపెద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఇస్లామ్ సంప్రదాయక దుస్తులను ధరించారు.ఆయనను కలిసిన వారిలో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ షుబ్లీ, ఇతర ముస్లిం సంఘాల నేతలు ఉన్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ముస్లిం మైనార్టీలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు.నాలుగు శాతం రిజర్వేషన్లు అమలవుతాయన్నారు.

# తిరుమలేశుడు ఎంతెంత 'దూరం'!

>> కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ దర్శనాలు, సామాన్యభక్తులకు సర్వదర్శన టైమ్‌స్లాట్ దర్శనాలు, సాధారణ సర్వదర్శనం దర్శనాలు అమలవుతున్నాయి. ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులు నేరుగా తిరుమలకు వస్తే గతంలో వైకుంఠం 2క్యూకాంప్లెక్స్‌ల ద్వారా క్యూలైన్లలోనుండి భక్తులు ఆలయంలోనికి చేరుకునే విధానం ఉండేది. ఇప్పుడు సామాన్యభక్తులు ఈ దరిదాపుల్లోకి కూడా రావడం లేదు. తిరుమలలో సులభంగా భక్తులు ఆలయంలోనికి చేరుకునేందుకు వీలుగా 2014వ సంవత్సరంలోనే వైకుంఠమ్ 1కు సమీపంలో ఏటిసి వద్ద ప్రత్యేక ప్రవేశ దర్శనాల కాంప్లెక్స్‌ను, కాలినడక భక్తులకు దివ్యదర్శనం కాంప్లెక్స్‌కు అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ సాంబశివరావు ముందుచూపుతో నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ రెండు విధానాల్లో టిక్కెట్లు ఉన్న భక్తులు నేరుగా ఈ కాంప్లెక్స్‌ల వద్దకు చేరుకుని ఆలయంలోనికి వెళ్లేవారు.300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు భక్తులను ఎస్‌ఎంసి వద్ద క్యూలైన్లనుండి ఆలయానికి దగ్గరదారిని అమలుచేశారు.

అయితే ఇప్పుడు ఈ విధానం అమలుకాకపోగా కిలోమీటర్లు బారులుతీరిన క్యూలైన్లు సామాన్యభక్తుల ఓపికను పరీక్షించేలా టిటిడి అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇక ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్‌లేని భక్తులను రద్దీని బట్టి లేపాక్షి కూడలి నుండి గనీ, పాత అన్నదానం కాంప్లెక్స్‌నుండి గనీ క్యూలైన్లలోనికి భక్తులను అనుమతించేలా చూసేవారు.ఆ తరువాత తిరుమలకు వచ్చిన టిటిడి ఇఒలు, జెఇఒలు తమదైన రీతిలో విధానాల్లో మార్పులు తీసుకుంటూ సామాన్యభక్తులకు దర్శనంలో చుక్కలు చూపిస్తున్నారు. సహనాన్ని పరీక్షిస్తూ ఏకంగా 24గంటలుపైగానే దర్శనం సమయం నిరీక్షణ తప్పడంలేదు. ప్రస్తుతం టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు క్యూలైన్ల కుదింపుపై, సామాన్యభక్తులు స్వామిని దగ్గరగా చేరుకునేందుకు మార్గాన్ని అన్వేషిస్తే సంతోషదర్వనం చేయించినట్లేనని భక్తులు అభిప్రాయపడతున్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 216075
2nd Prize Rs.7000/- 77755
3rd Prize Rs.3500/-
06075 13323 18952 29897 36627
39922 50380 68248 73228 98201
4th Prize Rs.200/-
1842 3487 4793 5330 7114 7778 7918
8252 8645 9497
5th Prize Rs.100/-
0551 1131 2713 3953 4224 5757 6539
7855 9598 9830
6th Prize Rs.50/-
0087 1353 2777 4545 6255 7906 9029
0174 1514 2880 4601 6555 8122 9138
0186 1527 2964 4631 6644 8356 9238
0199 1677 3042 4697 6681 8536 9305
0542 1735 3254 5021 6684 8547 9313
0581 1826 3306 5144 6781 8592 9374
0741 1937 3367 5145 6795 8624 9428
0746 1965 3394 5411 6797 8646 9505
0875 1991 3550 5413 7022 8682 9550
0944 2333 3562 5680 7026 8709 9742
0977 2472 3588 5785 7181 8719
1071 2482 3694 5914 7414 8737
1223 2580 4138 6010 7493 8855
1326 2614 4353 6032 7579 8894
1332 2674 4483 6149 7751 9015

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 514821
2nd Prize Rs.7000/- 84630
3rd Prize Rs.3500/-
23795 31474 49777 63114 65980
66750 82091 87588 97061 98258
4th Prize Rs.200/-
0839 1057 2308 3253 6694 7438 7502
7800 9020 9907
5th Prize Rs.100/-
2341 2376 3643 4526 4702 5101 6534
9526 9532 9795
6th Prize Rs.50/-
0002 1039 2589 4546 6378 7848 9482
0004 1073 2598 4549 6447 7869 9678
0108 1182 2602 4603 6466 8182 9692
0152 1312 2783 5400 6746 8296 9750
0219 1347 2962 5450 6884 8348 9778
0235 1384 3140 5532 7094 8385 9809
0398 1442 3279 5611 7120 8477 9871
0552 1497 3302 5739 7205 8556 9880
0613 1563 3376 5892 7283 8557 9916
0621 1677 3441 6067 7404 8580 9945
0624 1870 3964 6154 7640 9030
0765 1989 3985 6207 7676 9041
0874 2034 4117 6305 7703 9112
0886 2408 4502 6332 7738 9406
0894 2550 4515 6353 7772 9421

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:17/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 443312
2nd Prize Rs.7000/- 50234
3rd Prize Rs.3500/-
03235 13185 16397 24666 42980
59462 62846 65019 86870 96452
4th Prize Rs.200/-
2100 2563 4691 5987 6325 6355 7073
7084 8151 9754
5th Prize Rs.100/-
0483 0993 2821 3748 4443 4921 5562
6123 8312 8576
6th Prize Rs.50/-
0008 2098 3539 4823 6229 7343 9153
0135 2465 3552 4859 6322 7420 9165
0370 2487 3572 5139 6358 7492 9213
0461 2595 3578 5150 6390 7620 9268
0519 2710 3666 5207 6437 7797 9397
0872 2798 3822 5293 6496 7804 9434
1047 3018 4067 5433 6639 7807 9450
1086 3046 4093 5474 6647 8122 9730
1367 3065 4314 5621 6824 8134 9897
1402 3077 4352 5740 6854 8231 9927
1406 3081 4385 5956 6927 8740
1520 3120 4455 6028 7050 8768
1697 3215 4567 6034 7071 8862
2075 3232 4589 6102 7185 8919
2091 3348 4811 6118 7333 8932

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 662288
2nd Prize Rs.7000/- 69151
3rd Prize Rs.3500/-
12862 29708 32232 55673 60338
66174 67195 79514 79922 96032
4th Prize Rs.200/-
0138 1270 3355 3824 6564 7276 7483
8673 9179 9693
5th Prize Rs.100/-
1044 1720 2855 5122 5541 5604 5765
5810 6728 9955
6th Prize Rs.50/-
0115 1397 2738 4048 5514 7123 8913
0146 1422 2741 4262 5664 7595 9045
0331 1447 2842 4359 5760 7774 9253
0410 1509 2871 4553 6120 7874 9334
0565 1648 2894 4570 6216 7917 9531
0595 1698 2904 4574 6240 8046 9569
0603 1711 2910 4604 6297 8121 9637
0636 1790 3130 4611 6473 8139 9731
0671 1844 3170 4773 6474 8188 9817
0746 2000 3263 4959 6530 8254 9929
0885 2135 3286 5050 6550 8304
0931 2185 3382 5094 6723 8357
0950 2380 3893 5207 6754 8725
1354 2399 3917 5268 6914 8793
1396 2711 4024 5311 6991 8808

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 124163
2nd Prize Rs.7000/- 18087
3rd Prize Rs.3500/-
00288 01021 25111 33919 34600
41617 43088 65351 76959 92743
4th Prize Rs.200/-
0290 3404 3815 4400 5723 5998 6521
7313 8102 9985
5th Prize Rs.100/-
0486 2998 4550 4869 5119 5956 8847
9338 9790 9997
6th Prize Rs.50/-
0170 1714 3329 4834 5877 7486 9313
0252 1723 3352 4835 5935 7488 9317
0367 1835 3366 4960 5968 7782 9386
0432 1905 3544 5121 5970 7818 9492
0645 1940 3732 5211 5989 7878 9598
0691 2375 3790 5234 6260 7893 9612
0692 2415 3809 5245 6365 7932 9653
1057 2539 3915 5301 6374 8207 9726
1124 2652 3932 5500 6523 8259 9836
1133 2721 3936 5529 6638 8326 9949
1244 2759 4043 5565 6793 8438
1321 2783 4279 5642 6897 8527
1434 2868 4430 5687 6904 9167
1574 3049 4471 5715 6950 9252
1590 3101 4673 5818 7067 9310

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 479557
2nd Prize Rs.7000/- 38420
3rd Prize Rs.3500/-
01868 03749 45741 47359 68259
75290 77783 80305 96961 98725
4th Prize Rs.200/-
1677 5905 5921 6325 6522 7695 7928
8387 9058 9276
5th Prize Rs.100/-
0696 1388 1800 2055 2141 3254 6044
7592 8408 9853
6th Prize Rs.50/-
0076 1266 2757 3883 5076 6766 9263
0107 1321 2772 3956 5218 6781 9336
0461 1350 2788 4182 5471 6844 9396
0473 1501 2838 4277 5497 7307 9467
0519 1558 2987 4326 5563 7786 9559
0619 1933 2989 4375 5829 7836 9562
0778 1959 3003 4397 5908 7946 9680
0897 1975 3122 4398 5929 7963 9737
0928 1998 3288 4405 6088 8214 9885
0944 2156 3470 4454 6103 8406 9899
0951 2392 3568 4462 6114 8570
0986 2485 3637 4708 6285 8650
1007 2597 3663 4822 6381 8757
1166 2668 3673 4842 6465 8792
1190 2690 3718 5033 6683 9059

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 364946
2nd Prize Rs.7000/- 98412
3rd Prize Rs.3500/-
03999 18453 21209 22612 67048
74578 77953 90419 91366 96188
4th Prize Rs.200/-
2128 3759 4723 5940 5976 8025 8230
8777 8845 9476
5th Prize Rs.100/-
0072 0199 5619 7074 7355 7497 9103
9154 9188 9280
6th Prize Rs.50/-
0008 1298 2718 3983 5248 6884 8740
0028 1398 2783 4006 5316 6969 8930
0230 1445 2835 4097 5424 6973 9165
0384 1462 2857 4119 5542 7001 9184
0483 1463 2871 4244 5718 7214 9283
0520 1541 2959 4331 5753 7241 9444
0722 1647 3199 4453 5896 7464 9571
0755 1723 3293 4695 5944 7537 9625
0782 1941 3449 4772 5999 7601 9799
0907 1984 3579 4774 6170 7630 9999
0937 2039 3723 4918 6194 8172
1040 2094 3772 5004 6255 8515
1192 2223 3850 5146 6359 8585
1227 2615 3891 5170 6470 8677
1234 2648 3961 5208 6490 8729

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 965143
2nd Prize Rs.7000/- 54594
3rd Prize Rs.3500/-
40634 40761 47412 54281 60472
76170 83793 84201 85366 96188
4th Prize Rs.200/-
0381 2124 2167 2257 5273 5640 8977
9046 9474 9759
5th Prize Rs.100/-
1263 1759 1809 1839 2396 2449 2769
4933 8290 8317
6th Prize Rs.50/-
0078 1774 3359 5398 6677 7880 9253
0188 1815 3406 5589 6712 7932 9296
0376 1843 3460 5620 6733 7986 9317
0763 1980 3476 5636 7180 8173 9709
0865 2091 3553 5699 7206 8235 9737
0959 2342 3718 5862 7225 8377 9808
0993 2425 3809 5887 7409 8381 9828
1119 2533 4148 6072 7425 8413 9844
1149 2794 4180 6151 7590 8430 9866
1232 2889 4456 6224 7622 8511 9978
1473 2949 4634 6385 7704 8551
1551 3054 4991 6398 7721 8673
1579 3098 5050 6473 7771 8816
1599 3169 5138 6502 7830 8882
1606 3306 5326 6642 7843 9242

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 246599
2nd Prize Rs.7000/- 37682
3rd Prize Rs.3500/-
00847 11024 42989 45375 69407
77623 78086 85467 86929 99204
4th Prize Rs.200/-
1088 2338 5401 5874 6078 6849 6858
7138 7266 8605
5th Prize Rs.100/-
0112 0676 0888 4188 4781 5671 6981
7715 8324 9987
6th Prize Rs.50/-
0090 2524 3501 5042 6924 7924 9199
0545 2542 3610 5093 6966 7928 9371
0799 2661 3639 5424 7034 7931 9384
0857 2669 3705 5482 7089 7988 9526
0883 2820 3805 5519 7090 8152 9615
0984 2847 3829 5535 7167 8230 9761
1275 2893 3935 5648 7180 8341 9768
1716 2908 4049 5768 7229 8511 9858
1799 2912 4173 5937 7406 8568 9905
1861 3009 4339 6393 7411 8714 9978
1890 3088 4380 6474 7561 8831
2281 3103 4384 6571 7593 8841
2348 3170 4640 6575 7675 8848
2414 3419 4760 6652 7733 8900
2419 3428 4806 6805 7873 9048

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 974835
2nd Prize Rs.7000/- 56576
3rd Prize Rs.3500/-
16582 34843 48070 51356 51463
61016 64263 67728 83858 89963
4th Prize Rs.200/-
0205 0442 0785 1526 1591 1712 3606
5011 8875 9541
5th Prize Rs.100/-
0177 0706 2444 3137 3297 4243 4974
6988 8343 9528
6th Prize Rs.50/-
0004 1288 2940 4413 5459 7081 8909
0052 1296 3036 4419 5507 7229 9121
0124 1444 3068 4437 5642 7370 9127
0231 1482 3198 4483 5650 7577 9319
0317 1740 3275 4647 5722 7628 9385
0354 1743 3410 4693 5772 7754 9478
0538 1783 3544 4818 5842 7829 9575
0600 1795 3546 4966 5884 7889 9732
0672 1848 3561 5070 5929 7895 9787
0736 2039 3568 5182 5986 8007 9798
0839 2187 3958 5282 6013 8077
0850 2315 3985 5317 6483 8139
1044 2573 4150 5323 6636 8188
1152 2671 4157 5351 6965 8571
1208 2829 4380 5359 7047 8848

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/06/24

DAY - SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 258256
2nd Prize Rs.7000/- 82841
3rd Prize Rs.3500/-
14724 25457 36596 47381 47646
58711 69900 71586 82301 93424
4th Prize Rs.200/-
0114 0348 0530 2435 4541 4547 5437
7749 7867 8198
5th Prize Rs.100/-
0014 1930 3157 3788 4937 4987 6315
6388 6928 9048
6th Prize Rs.50/-
0009 1137 2320 4171 5353 6631 7945
0036 1264 2329 4288 5545 6725 8403
0051 1326 2386 4367 5641 6847 8900
0058 1342 2730 4408 5642 6848 8981
0237 1444 3076 4417 5742 6918 9186
0277 1471 3368 4464 5860 6952 9732
0289 1519 3443 4559 5974 7019 9764
0291 1535 3731 4598 6079 7332 9774
0311 1585 3761 4615 6167 7371 9817
0421 1606 3813 4711 6169 7409 9831
0453 1688 3844 4772 6175 7453
0602 1703 3886 4789 6355 7532
0608 1865 3969 4988 6455 7647
0863 1880 4046 5233 6459 7807
0944 2319 4051 5271 6515 7909

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 768844
2nd Prize Rs.7000/- 57325
3rd Prize Rs.3500/-
13313 24724 35408 46663 68376
79430 79552 81426 92314 92465
4th Prize Rs.200/-
0175 0754 3176 3201 3244 3316 3394
5030 6175 7047
5th Prize Rs.100/-
0413 0810 2472 4674 5209 6106 6394
6659 6877 9557
6th Prize Rs.50/-
0098 1563 3252 4835 6185 7726 9333
0099 1568 3264 4892 6211 7977 9505
0443 1572 3379 5580 6242 8054 9638
0650 1664 3466 5632 6335 8056 9639
0691 1913 3564 5851 6357 8060 9666
0693 1997 3631 5864 6673 8086 9709
0905 2003 3649 5917 6855 8197 9815
0949 2222 3934 5921 6893 8216 9900
0988 2543 4040 5963 6946 8338 9965
1121 2617 4056 6052 6974 8467 9983
1203 2639 4075 6076 7146 8509
1323 2670 4249 6078 7261 8704
1331 2726 4251 6085 7272 9045
1429 3102 4327 6087 7398 9130
1518 3145 4577 6159 7492 9133

## బరిలోకి ప్రియాంక

>> కొనసాగనున్నారు. ఈ మేరకు ఎఐసిసి భేటీలో ఈ అంశంపై చర్చ జరిగింది. రాహుల్‌గాంధీ వయనాడ్‌ను వదులుకుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించారు. దీంతో వయనాడ్‌లో జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఆయన సోదరి, కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీకిఛాన్స్ దక్కింది. ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడం ఆమెకు ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ రాయ్‌బరేలీ కాంగ్రెస్ కంచుకోటగా పేరొందింది. అక్కడి ప్రజలు గాంధీ కుటుంబంపై ఎంతో అభిమానం చూపుతున్నారు. అందుకే ఆ స్థానాన్నే రాహుల్ ఎంచుకోవాలని పార్టీ నిర్ణయించింది. ఇది కాంగ్రెస్ పార్టీకి మేలు చేస్తుందని భావిస్తున్నాం. వయనాడ్ ప్రజలకు కూడా కాంగ్రెస్ పై ఎనలేని అభిమానం చూపుతున్నారు. వారికోసం ప్రియాంకను బరిలోకి దింపుతున్నాం అని ఖర్గే వెల్లడించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. 'నా పోరాటానికి వయనాడ్ ప్రజలు ఎంతో మద్దతిచ్చారు. ఆ స్థానాన్ని వదులుకోవడానికి ఎంతో మదనపడ్డా. అక్కడి ప్రజలతో నా బంధం కొనసాగుతూనే ఉంటుంది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటాం. ప్రియాంక వయనాడ్ ఉత్తమ ప్రతినిధి కాబోతోం దని నమ్ముతున్నా' అని రాహుల్ పేర్కొన్నారు.

## 24 నుంచి అసెంబ్లీ

>> డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌ల ఎన్నిక ఖాయమంటున్నారు.ఈ విషయంలో నిన్నటి వరకు జనసేన,టీడీపీ మధ్య కొంత తర్జనభర్జన జరిగిన చివరికి రెండు పార్టీలు ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.మండలిని ప్రభుత్వం డిప్యూటీ స్పీకరుతో పాటు భాషా సాంస్కృతిక వ్యవహారాలు,పాలనా భాషగా తెలుగు అమలు తదితరంశాల విషయంలో కీలకం చేస్తోం దంటున్నారు.

## బాత్‌టబ్‌కు రూ.45 లక్షల ఖర్చు!

>> అప్పటి పర్యాటక శాఖమంత్రి రోజాకి ఎందుకు ఆ బంగళా కడుతు న్నారో కూడా తెలియదన్నారు. అధికారం పోతుందని తెలిసి తూతూ మంత్రంగా ప్రారంభం చేసి ఫెన్సింగ్ వేశారని వర్ల రామయ్య అన్నారు.

**రూ.500 కోట్లతో 25 వేల మంది పేదలకు ఇళ్లు నిర్మించవచ్చు:** రూ.500 కోట్లతో 25 వేలమంది పేదలకు ఇళ్లు నిర్మించవచ్చని అన్నారు. తాను తన భార్య అపుడపుడు ఉండటానికి జగన్‌రెడ్డి మామా మహల్‌ను కట్టుకోవటం సిగ్గుచేటని వర్లరామయ్య వ్యాఖ్యానించారు. జగన్‌రెడ్డి ఏ రకంగా చూసినా పేదల మనిషి కాదన్నారు. మదించిన ధనవంతుడు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఇది గమనించారని, అందుకే జగన్‌రెడ్డికి 11 సీట్లకు ఇచ్చారన్నారు. జగన్‌రెడ్డి పేదవాడి పక్షం కాదన్నారు. ధనవంతుడి పక్షమన్నారు. సరైన వాత పెట్టారన్నారు. జగన్‌రెడ్డి భార్య,భర్తల ఆశా సౌధం రుషికొండపై కట్టిన మాయా మహల్‌లోని ఒక్క బాత్‌టబ్‌కు రూ.45 లక్షలు ఖర్చుపెట్టారని అన్నారు. ఆ టబ్ ఎవరికైనా ఇస్తే మంచి ఇల్లు కట్టుకోవచ్చని అన్నారు. ఈజిప్టు మార్బుల్స్‌తో మాయా మహల్ కడతారా? అని ప్రశ్నించారు. 7 స్టార్ హోటల్స్ కూడా లేని కారిడార్, జగన్‌రెడ్డి మాయామహల్ లో ఉందన్నారు. అంటే జగన్‌రెడ్డి ఏవిధంగా ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారో అర్ధం చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్రపతి, ప్రధాని కోసం అని కొత్త నాటకం, నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. వాళ్లు కూడా ఈ భవనం చూసి ఆశ్చర్యపోతారని, జగన్‌రెడ్డి దుర్వినియోగాన్ని గమనిస్తారని అన్నారు. విదేశాల్లో కూడా ఇలాంటి భవనాలు అరుదుగా ఉంటాయని, జగన్‌రెడ్డి పేదలకు దూరంగా ఉండే వ్యక్తి అని అన్నారు. ఇదంతా చూస్తే జగన్ రెడ్డి రాజకీయాలకు పనికిరాడని అర్థమైందన్నారు. జగన్‌రెడ్డి భార్యభర్తల ఆశలను రాష్ట్రంలోని పేదలు ఆడియాశలు చేశారని,. పేదలను కించపరిచిన ఏపార్టీ అధికారంలోకి రాదని వర్ల రామయ్య పేర్కొన్నారు.

## వైఎస్సార్సీకి శిద్దా గుడ్‌బై

>> అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి సోమవారం లేఖపంపారు. తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. కాగా సీనియర్ రాజకీయ నాయకుడిగా పేరొందిన శిద్ధా రాఘవరావు ఉమ్మడి ప్రకాశం జిల్లా దర్శి నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఒకింత ఆసక్తి కనబర్చినా వైఎస్సార్సీ అధిష్ఠానం అంతగా పట్టించుకోలేదు. అద్దంకి, ఒంగోలు, మార్కాపురం అసెంబ్లీ స్థానాల్లో ఏదో ఒక స్థానం నుంచి పోటీచేయాలనే ప్రతిపాదలను పార్టీ తిరస్కరించింది. దీంతో చివరిదాకా ఆయన మౌనంగా ఉండిపోయారు.

### వారం - వర్జ్యం

తేది : 18-06-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి ఉ.6.25,
స్వాతి మ.3.55,
వర్జ్యం రా.9.52-11.34,
దు.ఉ.8.19-9.12, 2) రా.12.07-1.00,
శుభ సమయం : ఉ.6.00-7.00,
సా.5.00-5.40
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. మీలోని ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

**మిథునం:** ఆదాయం మించి ఖర్చులు పెరుగాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**సింహం:** ఆస్తి, వివాదాలు పరిష్కార మవుతాయి. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. ఎదురైనా అవసరాలకు డబ్బు అందుతుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో సమస్యలు చిక్కులు పెట్టినా సమర్థవంతంగా ఎదురుకొంటారు.

**కుంభం:** శుభకార్యాలలో పాల్గొంటారు. ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలలో జాప్యం జరిగినా పూర్తిచేస్తారు. ఆరోగ్యం, వాహనలపట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## గూడ్స్‌ను ఢీకొన్న ఎక్స్‌ప్రెస్

>>కున్నట్లు తెలుస్తోంది. రెడ్ సిగ్నల్ వేసినా గూడ్స్‌రైలు పట్టించుకోకుండా వెళ్లినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

**ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి**

రైలు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీముర్ము విచారం వ్యక్తంచేశారు. 'ఈ విపత్కర సమయంలో నా ఆలోచనలన్నీ బాధిత కుటుంబాల వెంటేఉన్నాయి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయకచర్యలు విజయవంతమవ్వాలి' అని ముర్ము ఆకాంక్షించారు. పశ్చిమబెంగాల్‌లో చోటుచేసుకున్న రైలు ప్రమాద ఘటన తీవ్ర విచారకరమని ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని ఆరా తీశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ ఘటనాస్థలానికి బయల్దేరినట్లు వెల్లడించారు.

**రైలు ప్రమాదం తీవ్రంగా కలిచివేసింది : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ**

పశ్చిమబెంగాల్‌లో కంచన్‌జంఘా రైలు ప్రమా దంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సోమవారం స్పందించారు. రైలు ప్రమాదంలో చాలా మంది మరణించారనే వార్త తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. మృతుల కుటుం బాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. రైలు ప్రమాద ఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఘటనాస్థలంలో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు నిర్వహణ బృందాలు వెంటనే అక్కడకు చేరుకున్నాయన్నారు. అటు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దీనిపై స్పందించారు. ఇది తీవ్ర దురదృష్టకర ఘటన అని విచారం వ్యక్తం చేశారు. సహాయకచర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

**మృతులకు రైల్వేశాఖ ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

రైలుప్రమాదంలో మృతి చెందిన వారికి రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబసభ్యులకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి రూ. 2.5 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ. 50 వేలు చొప్పున ఇస్తామని తెలిపారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని, సహాయకచర్యలు యుద్ధప్రాతిపదిక కొనసాగుతున్నట్లు రైల్వే మంత్రి వైష్ణవ్ తొలుత పేర్కొన్నారు. రైల్వే, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు పరస్పర సహకారంతో పని చేస్తున్నాయని తెలిపారు. ఘటనా స్థలికి సీనియర్ ఉన్నతాధికారులు చేరుకున్నారని పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఘటనపై రైల్వే శాఖ సహాయమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు స్పందించారు. ఈ విషాద ఘటనలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

**పలు రైల్వే సర్వీసులు రద్దు.. మరికొన్ని దారిమళ్లింపు**

రైలు ప్రమాదం నేపథ్యంలో ఆ మార్గంలో పలు రైల్వే సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే శాఖ సోమవారం ప్రకటించింది. అలాగే పలు రైళ్లను దారి మళ్లించినట్లు వెల్లడించింది. 19 రైళ్లను రద్దు చేశామని.. మరో 9 రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు వివరించింది. అందులో దిబ్రుఘడ్-న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, హౌరా-న్యూజల్పాయిగురి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయని తెలిపింది. అలాగే రద్దు చేసిన రైల్వే సర్వీసులను ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించింది.

18-6Pg3exHMNWJQE.qxd:18-6Pg3exHMNWJQE.qxd 01/01/01 6:56 AM Page 1



# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

**- ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని కోరుకుంటున్నా: డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్**

**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి పండుగలోనూ గొప్ప ధార్మిక సందేశం, విశిష్టత నిబిడీకృతమై ఉంటుందని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇస్లాం మతంలో విశ్వాసం ఉన్నవారు రంజాన్‌ను ఎంత భక్తి,శ్రద్ధలతో జరుపుకుంటారో బక్రీద్ పండుగను కూడా అంతే నిష్టతో చేసుకుంటారని అన్నారు. ప్రవక్త మహ్మద్ త్యాగనిరతిని స్మరించుకుంటూ నిర్వహించుకునే ఈ పండుగ ముస్లింలందరికీ భగవధానుగ్రహం కలుగజేయాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే హజ్‌యాత్ర కూడా ప్రారంభం అయ్యే ఈ శుభ దినాల్లో ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నానని పవన్ పేర్కొన్నారు.

## ఈద్గాలో మంత్రి లోకేష్ బక్రీద్ ప్రార్థనలు

**-ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు**



**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** బక్రీద్ పండుగ పురస్కరించకుని రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ మంగళగిరి అంజుమన్-యి-హిమాయతుల్ ఇస్లాం ఈద్గాను సందర్శించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈద్గా వద్ద మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం లభించింది. ఇస్లాంలో త్యాగం, దానగుణాలకు ప్రత్యేకమైన స్థానముందని , ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ ఈద్ అల్ లదా (బక్రీద్) సమాన భావన పెంపొందిస్తుందని మంత్రి లోకేష్ అన్నారు. ప్రార్థన అనంతరం లోకేష్ ముస్లిం సోదారులను ఆప్యాయంగా పలకరించి అందరితో ఫొటోలు దిగారు. ముస్లిం సోదరులుఎదుర్కొం టున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.



# రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీపై కసరత్తు చేస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** నామినేటెడ్ పదవుల భర్తీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు కసరత్తు ప్రారంభించారు. ఒక పక్క ప్రభుత్వ పాలన వ్యవస్థను సరిదిద్దుకుంటూ,మరో పక్క మంత్రి పదవులు దక్కని ప్రజాప్రతినిధులను,కీలక నాయకులకు నామినేటెడ్ పదవులను కట్టబెట్టేందుకు ఆయన చర్యలు ప్రారంభించారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి నామినేటెడ్ పదవులిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గతంలో మాదిరిగా జాప్యం చేయకుండా నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని ఆయన భావిస్తున్నారు. పార్టీ ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో జరిపిన టెలీ కాన్ఫరెన్సులో చంద్ర బాబు స్పష్టంగా చెప్పినట్లు తెలిసింది. కూటమి విజయాన్ని కార్యకర్తలకు అంకితం చేసినట్లు టెలీ కాన్ఫరెన్సులో చంద్రబాబు పేర్కొన్నారు. ఘన విజయానికి కారణమైన కార్యకర్తల కుణం తీర్చుకుంటామన్నారు. త్వరలో నామినేటెడ్ పదవుల భర్తీ జరుగుతుందన్నారు. ఎవరు ఏ మేరకు పని చేశారననే సమాచారం పార్టీ దగ్గర ఉందన్నారు. కష్టపడిన వారికి ప్రోత్సాహం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్ర బాబు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చామని కక్ష సాధింపు చర్యలకు పాల్పడొద్దన్నారు. గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించడం ఖాయమన్నారు. గతంలో ఏర్పాటు చేసిన చోటే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని వంద రోజుల్లో అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ జరుగుతుందన్నారు. గత 20 ఏళ్లలో గెలవని సీట్లు ఇప్పుడు వచ్చాయంటే అది గాలివాటం కాదు, ప్రజలు నమ్మకంతో ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు అని వెల్లడించారు. కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో 57 శాతం ఓట్ షేర్ ను సాధించిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మెజారిటీని మనం కాపాడుకోవాలని నేతలకు సూచించారు. కార్యకర్తలకు సాధ్యమైనంత వరకు అందుబాటులో ఉంటానని సీఎం చంద్రబాబు తెలిపారు. నామినేటెడ్ పదవుల భర్తీలో గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో విపరీతమైన గ్యాప్ ఉండేది.అయితే ఈ పర్యాయం మరో నెలలోపు ఈ పదవులు భర్తీ చేయాలనుకుంటున్నారు.

# అల్లా ఆదేశాల్ని అమలు చేసారు.. చిరస్థాయిగా నిలిచారు

**- బక్రీద్ ప్రార్థనల్లో మత గురువుల బోధ**

**శ్రీకాళహస్తి, జూన్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సోమవారం బక్రీద్ పండగ సందర్భంగా ఈదుల్ అజ్‌హా ప్రార్థనల్ని ముస్లిం సొదరులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. . ఈదుల్ అజహ ప్రార్థనలను రాజీవ్‌నగర్ ఈద్‌గాహ్‌లో 7గంటలకు ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ఉదయం 8 గంటలకు అయ్యనాడు చెరువులో ఉదయం 8.30గంటలకు ప్రార్థనలు జరిపారు.ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ముఫ్తీనయిం సాహెబ్ పండగ ప్రాధాన్యతను సుదీర్ఘంగా వివరించారు. మహానీయులు,ప్రవక్తల త్యాగనిరతి భావి తరాలకు మార్గ దర్శకం కావాలన్నదే అల్లాహ్ సందేశం అని సోమవారం ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ముఫ్తీనయిం సాహెబ్ ప్రవక్తల సత్యసంధతను వివరిస్తూ అల్లాహ్ ఆదేశాల్ని అమలు చేయటం ఒకటైతే కలలో వచ్చిన సందేశాన్ని తూచ తప్పక భావితరాల హృదయాల్లోచిస్థాయిగా నిలిచారు. ఇబ్రహీం ఖలీలుల్లా సొల్లె అలా సొల్లం. ముఖ్యంగా బక్రీద్ అంటే 'ఖుర్బాని' అని అర్థంగా వివరిం చారు. స్తోమత ఉండి కూడా ఖుర్బానీ ఇవ్వని వారి జీవితం నిరర్థక మన్నారు.'దైవాజ్ఞతో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి కూడా వెనుకాడని మహా నీయుని జ్ఞాపకార్థం జరుపుకునే పండగే బక్రీద్ అని బోధించారు.అంతరార్థం మన బిడ్డలను క్రమశిక్షణతో పెంచాలని, బిడ్డలు తల్లిదండ్రుల మాటను జవదాటకూడదని అర్థం అన్నారు. అలాంటి మహానీయుల సంతతి నేడు ఎలా ఉందో మనం ఆత్మపరిశీలన చేసుకొవాలని సూచించారు. ఇస్లాం పుట్టినప్పటి నుంచి ఎందరో ప్రవక్తలు జన్మించారని వారిలో చివరి ప్రవక్త మహమ్మద్ సొల్లె అలా సొల్లం అని వివరించారు. ఆయన కుటుంబీకులు ఇబ్రహీం ఖలీలుల్లా, ఇస్మాయిల్ జబీ ఉల్లాలు తండ్రి కొడుకులని వివ రించారు. ఇబ్రహీం ఖలీలుల్లాకు (80సంవత్సరాల వయస్సులో) వృద్ధాప్యంలో ఇస్మాయిల్ జబీఉల్లా జన్మించారన్నారు. ఇబ్రహీం ఖలీలుల్లా జీవితాంతం అల్లాహ్ ఎన్నో దైవభక్తి పరీక్షలు నిర్వహించి భావి తరాలకు మార్గదర్శకం చేశారన్నారు.ఆయన ఇస్లాం మత వ్యాప్తికి విగ్రహారాధనను వ్యతిరేకించినందుకు అగ్నిపరీక్షను ఎదుర్కొన్నారని తరువాత దైవాజ్ఞను ఆచరించటానికి తన భార్యా బిడ్డల్ని మంచినీరు సైతం లేని కారడవుల్లో వదలిపెట్టిన ఆయన మరో పరీక్షలో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి సిద్ధపడ్డారని వివరించారు. అంటే ఏదైనా దైవాజ్ఞతోనే జరుగుతుందన్నది వాస్తవమన్నారు. అలాంటి బలిదానాల సంతతి నేడు ఏం చేస్తుందో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవా లన్నారు. ఆర్థిక స్థోమత కల్గిన వారు 'హజ్' చేయాలని అలాగే ఖుర్బానీ ఇవ్వాలని దివ్యఖుర్ ఆన్ సూచిస్తుందని అయితే ఎందరు ఆచరిస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.



ధర్మాన్ని మనం కాపాడితే దైవం మనల్ని కాపాడుతాడని గ్రహించాలన్నారు. మతం మంచిని నేర్పుతుందని అయితే దాన్ని వక్రమార్గాన నడుపుటకు కొన్ని దుష్టశక్తులు పాటుపడుతున్నాయన్నారు. ఈ మాయా జాలాన్ని విడనాడి దైవ మార్గంలో పయనించాలన్నారు. ఏర్పాట్లను కమిటి అధ్యక్షులు హాజీ బియస్ అక్రమ్‌సాహెబ్, ఖలీలుల్లా హుసేని, అంజద్ బాషా,ఉమర్, హమీద్,త ాజుద్దీన్, శ్రీకాళహస్తి ఖాజీ మున్నాభాయ్, వారి సహచరులు పర్య వేక్షించారు. అలాగే హాఫిజే ఖుర్ ఆన్‌లు రేహాన్ సాహెబ్ మహమ్మద్ ఆలీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.మైనారిటి ముస్లింలకు అండగా తానున్నానని సామాజికాభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి సాధిస్తామని వివరించారు.

# వరల్డ్‌క్లాస్ రైల్వే స్టేషన్‌గా రాజమండ్రి

**- రూ.250 కోట్లతో పునరాభివృద్ధి పనులు**

**- ప్రాజెక్టు పనులను సమీక్షించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్**

**గుంతకల్లు రైల్వే, జూన్ 17 ప్రభాతవార్త** రాష్ట్రంలో జరుగుతున్న, కొనసాగుతున్న రైల్వే అభివృద్ధి, మౌలిక, భద్రత రైల్వే ప్రాజెక్టు పనులపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే రాజమండ్రిలో రాబోయే ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ రూ.250 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన రాజమండ్రి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికై ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. ప్రస్తుత రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో ప్రతి రోజు 92 రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయి. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూ.250 కోట్ల అంచనా వ్యయంతో పునరాభివృద్ధి పనులు చేపట్టారు. సువిశాలమైన కాన్కోర్ ్స, టెర్మినల్ భవనంతోపాటు, రూఫ్ ప్లాజా, ఫుడ్ కోర్ట్, రిటైల్స్, ఎటిఎం, వన్ స్టేషన్ ప్రోడక్ట్ ్స స్టాల్స్, క ిడ్స్ ప్లే జోన్, ఫార్మసీ, ఇంటర్నెట్, టాయిలెట్స్ వంటి ముఖ్యమైన సౌకర్యాలను ప్లాట్ ఫారంలపై ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే వర్గాలు త ెలిపాయి. నగరానికి ఇరువైపులా ఏకీకృత భవనం, సీనియర్ సిటిజన్స్, వికలాంగుల సౌకర్యార్థం దివ్యాంగాజన్ ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక సౌకర్యాలు, సువిశాలమైన సర్క్యులేటింగ్ ఏరియా, డ్రాప్, పికప్ కై వచ్చే వాహనాలకై ప్రత్యేక సదుపాయాలు, పర్యవరణ హిత భవనాలు, ఎనర్జీ సేవింగ్, సోలార్ ప్యానెల్స్ ఫైర్ ఫైటింగ్, ఇంకుడు గుంతలు, వృథా నీటి పునర్వినియోగం,
వ్యర్థ పదార్థాల సరిమయు వినియోగం, వాణిజ్యాభివృద్ధికి స్థలాల కేటాయింపు, ప్లాట్ ఫారమ్‌లు, రైలు మార్గాల, సిగ్నలింగ్ వ్యవస్థల పునరాభజవృద్ధి, ఎయిర్ కండిషన్డ్ వెయిటింగ్ లాంజ్‌లు, ఎస్కె లేటర్లు, ఎలివేటర్‌లతో సహా ప్రయాణికుల సౌకర్యాల పెంపుదల, హరిత భవనాలు, ఇందన పొదుపులో సమర్థనీయమైన వ్యవస్థ మెరుగైన ప్రయాణికుల రక్షణ, భద్రతా నిఘా వ్యవస్థలతో పునరాభివృద్ధి చేయబడిన అధునిక రాజమండ్రి రైల్వే స్టేషన్ 2071-72 నాటికి గంటకు 9,533, రోజుకు 95,328 మంది ప్రయాణి కులకు అత్యుత్తమ సేవలు అందించగలిగేలా చూస్తామన్నారు.


# సింహాద్రినాథుని దర్శించుకున్న హోంమంత్రి వంగలపూడి అనిత

**అప్పన్న భూములను పరిరక్షిస్తామని హామీ**



**సింహాచలం జూన్ 17 ప్రభాతవార్త** : సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి.అనిత దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసమూర్తి ,ప్రధానార్చకులు సంప్రదాయ ప్రకారం పూర్ణ కుంభంతో పూలమాలలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవ స్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ కొంతమంది పోలీసులు వైసిపి తొత్తులుగా పని చేశారు అని, వదిలితే వైఎస్సార్ కండువా వేసుకోవడానికి సిద్ధమైపోయారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. అలాంటి వారందరిని హెచ్చరిస్తున్నాని ప్రజలకు సేవ చేయ్యాలనుకుంటే ఉండండి. లేదు ఇంకా వైఎస్సార్ సిపి రక్తం మాలో ప్రవహిస్తుందని భావన ఉన్న మీకు మీరే తప్పుకోండి అని ,వేరే విదులకు వెళ్ళిపోండాని శాంతి భద్రతలో వద్దని, హోంమంత్రి తనదైన శైలిలో పోలీసులు ను హెచ్చరించారు. ఏ ప్రభుత్వ ఉద్యోగానికైనా జీతాలు ఇచ్చేది ప్రజలు సొమ్ము వారికి పని చేయ్యాలని అలా కాకుండా ఎవరికో తొత్తులుగా పనిచేస్తామంటే ఊరుకోనే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. శ్రీవరాహాలక్ష్మి నృసింహా స్వామి ఆలయ భూములను పరిరక్షిస్తామని మంత్రి అనిత అన్నారు. ఒక సెంటు భూమి కూడా అన్యక్రాంతం కాకుండ చూస్తామని పునరుద్ఘాటించారు.

## పశ్చిమ బెంగాల్ రైలు ప్రమాదం దురదృష్టకరం : డిప్యూటీ సిఎం పవన్



**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రం న్యూ జల్పాయిగురి ప్రాంతంలో చోటుచేసుకున్న రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి లోను చేసిందని రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. కాంచనగంగ రైలును గూడ్స్ ఢీకొట్టిన ఈ ప్రమాదంలో 15 మంది మరణించటం దురదృష్టకరమని అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని పవన్ తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని రైల్వే మంత్రిత్వ శాఖను కోరుతున్నానని తెలిపారు. ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన కవచ్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు. ఆదునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రమాదాలకు తావులేని ప్రయాణాన్ని ప్రజలకు అందించాలని పవన్ పేర్కొన్నారు.

# ఎపి మంత్రి సంధ్యారాణి బాధ్యతల స్వీకారం

**ఐటిడిఎ, ఐసిడిఎస్‌లను ప్రక్షాళన చేస్తామన్న మంత్రి**

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ప్రాంతాల్లో మంచినీరు.సాగునీరు,విద్యా,వైద్యం తమ ప్రథమ ప్రాధాన్యతాంశాలని స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేసారు.సీఎం చంద్రబాబు నాయకత్వం, మార్గదర్శనంలో స్త్రీ,శిశు సంక్షేమాన్ని అత్యంత ఆదర్శనీయంగా అమలు చేస్తామన్నారు.స్త్రీలు, పిల్లల్లో పౌష్టిక విలువలు పెంచే దిశలో ఆహారం,వారి మంచి ఆరోగ్యం ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గుమ్మడి సంధ్యారాణి సోమవారం వేదమంత్రో చ్ఛరణల నడుమ సచివాలయంలోని తన మంత్రిత్వశాఖ చాంబర్‌లో ప్రవేశించారు.తన చాంబర్‌లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోటోలు ఏర్పాటు చేసారు. పదవి బాధ్యతలను స్వీకరించిన తరువాత ఆమె మీడియాతో మాట్లాడుతూ ఐటీడీఏ.ఐసీడీఎస్ లను కచ్చితంగా ప్రక్షాళన చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ సమస్యలు ఒక్కొక్కటి పరిష్కారం చేస్తామన్నారు.ఇప్పుడు గిరిజ పాఠశాలల్లో డ్రాప్ అవుట్లు ఎక్కువ అయ్యాయన్నారు.మంచినీరు. సాగునీరు, విద్యార్థి గిరిజన ప్రాంతాల్లో మా ప్రథమ ప్రాధాన్యం అన్నారు.గిరిజన హస్టళ్ళలో వర్షాలు కురిసినప్పుడు జబ్బుల బారిన పడుతున్నారు. దీనితో ఏఎన్ఎంలను గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వేస్తున్నామన్నారు.544 పాఠశా లలో వారిని నియమి స్తున్నామన్నారు. ప్రస్తుతం దగ్గరల్లో ఉన్న ఏఎన్ఎంలను డిప్యూ టేషన్‌పై హస్టళ్ళకు పంపుతామన్నారు.తనకు ఇచ్చిన శాఖలు చాలా కీలకమై నవన్నారు. శాఖలో ఇబ్బందులుంటే తెలియచేస్తే పరిష్కరిస్తానన్నారు. మంత్రిగా తన ఎంతో నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన సీఎం చంద్రబాబుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఆయన మంచి విజన్ ఉన్న నేత అన్నారు.రాష్ట్రంలో గత అయిదేళ్ళ అభివృద్ధి కుంటుపడిందన్నారు.సీఎం చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు రాష్ట్రానికి కచ్చితంగా పూర్వవైభవం తీసుకుని వస్తారన్నారు.ఇప్పటికే దార్శనీకుడు చంద్రబాబు క్షణం తీరిక లేకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టారన్నారు.గిరిజన ప్రాంతాల్లో ఎవ్వరికైనా అనారోగ్యం వస్తే డోలీలపై మోసుకుని రావడం ఇప్పటికి ప్రచురణ,ప్రసార మాధ్యమాల్లో చూస్తున్నామన్నారు. గిరిజన మారుమూల ప్రాంతాలకు అత్యావసరసేవా వాహనాలు ఏర్పాటు చేస్తామన్నారు.అవసరతను బట్టి ద్విచక్ర అంబులెన్స్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, కమీషనర్ జెవి మురళి, గురుకుల సొసైటీ కార్యదర్శి సదా భార్గవి,ఇఎన్సీ శ్రీనివాస్, ఎండీ జీసీసీ సురేశ్ పలువురు ఉన్నతాధికారులు, అనాధికారులు పాల్గొన్నారు.



స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడిసంధ్యారాణి బాధ్యతలు స్వీకరించిన దృశ్యం

# తిరుమల సమాచారం

## చిన్న అసౌకర్యం కూడా కలిగించొద్దు

**నూతన ఇఒ శ్యామలరావు తనిఖీలు**



**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకూడదని, ఆ దిశగా టిటిడి అధికారులు సమన్వయంతో పనిచేయాలని టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఇఒగా బాద్యతలు చేపట్టిన తరువాత వరుస తనిఖీలు చేస్తున్నారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలలో లడ్డూకౌంటర్లు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు, క్యూలైన్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో లడ్డూల నాణ్యత బరువును పరిశీలించారు. వరుసగా లడ్డూల నాణ్యత లేదని భక్తుల నుండి ఫిర్యాదులు,ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో నూతన ఇఒ శ్యామలరావు తనదైన రీతిలో తనిఖీలు చేస్తున్నారు. వసతి గృహాల గదులను పరిశీలించారు. గదుల్లో సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ తనిఖీల్లో జెఇఒ గౌతమి, డిప్యూటీ ఇఒ లోకనాథం, భాస్కర్, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపటి నుండి గోవిందుని ఆలయంలో జ్యేష్టాభిషేకాలు



**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడు రోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్ మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవ మూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవ మూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవ మూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు 19వతేదీ బుధవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవ మూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు.ఆలయ మాఢ వీధుల్లో ఊరేగిస్తారు.

రెండవరోజు యధా విధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవ మూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 21వతేదీ శుక్ర వారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింప జేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించు కుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## భక్తులు సంతోషపడేలా సేవలందించండి



**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, తిరుమలలో సేవలపట్ల భక్తులు సంతోషపడేలా చూడాలని నూతన టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. దర్శనం, వసతి, నాణ్యమైన అన్నప్రసాదాలు, పారిశుధ్యం, తదితర సౌకర్యాలు అత్యున్నతతంగా అందించాలన్నారు. ఇదీ మనబాధ్యత అని అధికారులకు గుర్తుచేశారు. భక్తుల నుండి అందని అభిప్రాయాలను వారి అంచనాలను చేరుకోవడానికి మనమందనం ఇంకా కృషి చేయాలన్నారు. సోమవారం ఉదయం తిరుమలలోని గోకులం అతిధిగృహంలో జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆయన సమీక్షించారు.

## తెలంగాణలో ప్రజల ఆకాంక్ష నెరవేరింది

**- మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి**



**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాలో ప్రజాపాలన ప్రారంభమై జనరంజకంగా పథకాలు అమలుచేస్తున్నామని తెలంగాణ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు పాలన సాగుతోందన్నారు. తెలంగాణా మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి సోమవారం ఉదయం తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కోనసీమలో దారుణం.. తొమ్మిదేళ్ల బాలికపై అత్యాచారం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 17, ప్రభాతవార్త :** కోనసీమలో దారుణం చోటుచేసుకుంది. 9 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగింది. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం గూడపల్లి పల్లిపాలెంలో ఈ దారుణం జరిగింది. గ్రామానికి చెందిన 9 ఏళ్ల బాలికపై అదే గ్రామానికి 55 ఏళ్ల వ్యక్తి అత్యాచారానికి పాల్పడా ్డడు. ఈనెల 12వ తేదీన జరిగిన ఈ సంఘటనపై బాలిక తండ్రి 16వ తేదీ ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫోక్సా చట్టం క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు ్తన్నట్లు ఎస్పై తెలిపారు.

వార్త

సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపైనే వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.

-గ్లిబ్బర్

# పంచాయతీలను పాడుపెట్టొద్దు!

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలక పెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణకు వచ్చేసరికి హామీలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉంది. కనీసం రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానిక సంస్థల ప్రతినిధులకు అప్పగించేందుకు పాలకపెద్దలకు మనసు రావడం లేదు. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు ఇవే మాటలు పదే పదే చెప్తూనే ఉన్నారు. వాటికి కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థ ప్రతినిధులకు ప్రాధాన్యత తగ్గిస్తూనే వస్తున్నారు. దాదాపు సర్పంచులను అధికారంలేని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాధాన్యత నేడు కానరావడం లేదనేది వాస్తవం. ఇందుకు కారణం ఆ పార్టీ, ఈ పార్టీ అనేదానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు తమ ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలు పెట్టి సర్పంచులను పక్కనబెట్టారు. వారి ప్రమేయం లేకుండానే వారికి తెలియకుండా ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకువచ్చారు. ఒకరకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచులను, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఇలాంటి చర్యలతో గతంలో ఉన్న ప్రాధాన్యత కూడా స్థానిక ప్రతినిధులకు లేకుండా పోయింది. గత ఎన్నికల్లో కూడా నేతలు చేసిన వాగ్దానాలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదో చేయాలని ప్రధానంగా తాము పుట్టిన, పెరిగిన ఊరికి సేవలు అందించాలని నూతనోత్సాహంతో ఎందరో యువతీయువకులు ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో వ్యయప్రయాసలకులోనై సర్పంచులు మండలాధ్యక్షులు తదితర స్థానిక పదవులకు ఎన్నికై తాముచేసిన వాగ్దానాలను తీర్చేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలలో తాము ఏమీ చేయలేమనే విషయం చాలా కాలానికి కానీ వారికి అర్థంకాలేదు. అయినా తమ ప్రజలకు తాము చేసిన వాగ్దానాలను పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి కొన్ని ప్రాంతాల్లో సర్పంచులు పనులు పూర్తి చేశారు. అయితే ఎంతకీ ఆ బిల్లులు రాకపోవడం, ఆఫీసుల చుట్టూ తిరిగితిరిగి ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి, మరొకపక్క గ్రామప్రజల ముందు తలవంచుకోలేక తెలుగు రాష్ట్రాల్లో ఆత్మహత్యలకు పాల్పడిన సర్పంచులున్నారు. మరెందరో స్థానికప్రజాప్రతినిధులు పడుతున్న వేదన అంతాఇంతాకాదు. ఇలాంటి పరిస్థితుల్లో గతజనవరి 31తేదీతో వారి పదవీకాలం పూర్తయిపోయింది. ఫిబ్రవరి నుంచి మాజీలైపోయారు. మరో ఆరునెలలపాటు వారికే పొడిగించే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించారు. రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. అప్పటి నుంచి మాజీలుగా మారి బిల్లులకోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఎప్పుడు వస్తాయో తెలియదు. చెప్పేవారు లేరు. వారిపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులంటే ఎంతో గౌరవ మర్యాదలుండేవి. భారతదేశంలో స్థానిక సంస్థలకు ఎన్నో వేల సంవత్సరాల చరిత్రఉంది. చంద్రగుప్తుడికంటేముందు నుంచే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నాయి. అప్పుడు కూడా గ్రామ సభలుండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతో ప్రాధాన్యతనిచ్చేది. ఇలా ప్రాచీనకాలం నుండి మన దేశంలో ఏదో ఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తి కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒకముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని స్పష్టంగా సూచించారు. 1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు చేర్పులు చేశారు. కానీ సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇవ్వడానికి మాత్రం పాలకపెద్దలకు మనసు ఒప్పడంలేదు. రానురాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టే దురదృష్టపురోజులు దాపురించాయి. పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు, చేర్పులు చోటు చేసు కున్నా ప్రభుత్వాలు మారినా అధికార వికేంద్రీకరణలో మాత్రం ఆది నుంచి పాలకపెద్దలు జాగ్రత్త పడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థకు పంచాయతీ రాజ్ పునాది వంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రానికి మరిన్ని అధికారాలు కావాలని కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వడానికి ఇష్టపడకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వల్లించే నేతలు పంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించి రాజ్యాంగం కల్పించినఅధికారాలు ఆసంస్థలకు దఖలుచేయాలి. ప్రజాస్వామ్యానికి మూలమైన స్థానిక సంస్థలను నిర్వీర్యంచేయడం ఏమాత్రం సమంజసంకాదు.

విగ్రహాన్ని దేవునిగా తలచి పూజించడం శ్రేష్టం. దేవుణ్ణి విగ్రహంగా భావించడం దోషం.



డబ్ల్యు ఎమర్సన్

శత్రువుని జయించినవాడు విజేతకాదు. శత్రుత్వాన్ని జయించినవాడే నిజమైన విజేత.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



### టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

ప్రమోషన్స్ ద్వారా ఏర్పడే ఖాళీలు డిఎస్సీలో జతచేయాలి. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన టీచర్ల బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ ద్వారా ఏర్పడే తొమ్మిదివేల ఉపాధ్యాయ ఖాళీలు ప్రస్తుతం ఉన్నడిఎస్సీ నోటిఫికేషన్స్‌లో జతచేసి లక్షలాది మంది నిరుద్యోగులకు న్యాయం చేయాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెగా డిఎస్సీ ద్వారా 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ఎన్నికల్లో పెద్దఎత్తున డిఎస్సీ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. గత ప్రభుత్వం జారీ చేసిన 5089 టీచర్ పోస్టులకు కొత్త ప్రభుత్వం మరో ఆరువేల టీచర్ పోస్టులు మాత్రమే జత చేసి 11062 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. గతఎనిమిది సంవత్సరాలుగా టీచర్ పోస్టులు భర్తీ కాలేదు. హేతుబద్ధీకరణ అంటూ టీచర్ పోస్టులను కుదించకుండా మొత్తం ఖాళీలు ప్రస్తుత డిఎస్సీలోనే కలిపి అందరికి న్యాయం చేయాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### కూరగాయల ధరలు తగ్గించాలి

రాష్ట్రంలో కూరగాయాల ధరలకు రెక్కలొచ్చాయి. ఎండాకాలం ముగిసినా కూడా ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడంలేదు. దీనివల్ల పేదమధ్యతరగతి ప్రజలకు ఎంతో భారం అవుతుంది. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన జనంజేబులకు చిల్లిపడింది. ఇక కూరగాయల ధరలు కూడా పెరగడం వలన జనంతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏమికొనాలో ఏమితినాలో అనిజంకుతున్నారు. కావునా ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై తీవ్రంగా స్పందించాలి. ధరల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలి.

-శ్రిష్టిశేషగిరి, సికింద్రాబాద్

### స్మార్ట్‌ఫోన్లదే రాజ్యం

అన్ని పనులు సాధ్యమైనంతవరకు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. ఇందుకు స్మార్ట్‌ఫోన్ కారణమని చెప్పుకోవచ్చు. ప్రస్తుత పేద, ధనిక, అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల ప్రజలు స్మార్ట్‌ఫోన్‌ను విరివిగా వినియోగిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ వల్ల గడియారాలు, టార్చిలైట్లు, రేడియో, పోస్టుకార్డు వినియోగం, స్టూడియోలో ఫొటో తీయించుకోవడం వంటివితగ్గిపోయాయి. ఆర్థిక లావాదేవీలు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ మనిషి జీవితాన్నే శాసిస్తుంది.

-సి.ఎన్.మూర్తి, అంబాజీపేట

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

కూటమిగా ఏర్పడిన తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. పంచాయతీరాజ్ శాఖ తీసుకున్న పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఆ శాఖను ప్రక్షాళన చేయాలి. గ్రామాల్లో సామాజిక పెన్షన్ల పంపిణీ చేయడానికి వాలంటీర్ల అవసరం లేనేలేదు. వాటిని గ్రామాల్లోపనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల ద్వారా పంపిణీ చేయవచ్చు. ఇంకాకాదనుకుంటే పంచాయతీ ప్రెసిడెంట్లు పంచాయతీ వార్డుమెంబర్లు ద్వారా పంపిణీ చేయవచ్చు. పంచాయతీ ప్రెసిడెంట్‌లకు వార్డు మెంబర్లకు తగినట్టుగా పనిచేసే విధంగా విలేజ్ వార్డ్ వెల్ఫేర్ సెక్రెటరీల ద్వారా ఈ పనులను చేయించవచ్చు. సంపాదన సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వనరు అయినవ్యవసాయ రంగాన్నినిర్లక్ష్యం చేయకూడదు. రవాణా సౌకర్యాలకు వీలుగా రోడ్లపై దృష్టి సారించాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### నిజాలు తెలియాలి

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీదగతంలో కోడికత్తి, గులకరాయితో హత్యాప్రయత్నాలు జరిగినట్లుగా కేసులు నమోదు అయ్యాయి. అయితే ఆ కేసుల్లో ఎటువంటి పురోగతి లేకపోగా అమాయకులను ఇరికించి వేధింపులకు గురి చేస్తున్నారన్న విమర్శలు వచ్చాయి. మరోవైపు కేవలం ప్రజల నుంచి సానుభూతి, తద్వారా రాజకీయ లబ్ధిపొందాలన్న దుష్ట ఆలోచనల పర్యవసానమే ఈ కట్టుకథలుగా ప్రజలు భావిస్తున్నారు. అలాగే పోలీసులు కూడా రాజకీయ ఒత్తిళ్లతో వాస్తవాలను వెలికి తీయలేని పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి చేత న్యాయ విచారణ జరిపించి వాస్తవాలు రాబట్టాలి.

-ఆర్కే ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రభుత్వ బడుల్లో వసతులు కల్పించాలి

పాఠశాలలు పునర్ ప్రారంభం కావడంతో పిల్లలు బడి బాటపట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు వసతులు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా ఆడపిల్లలు గ్రామీణ పాఠశాలలో టాయిలెట్స్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణ ప్రాంతాలలో పరిమితంగాఉండటంతో క్యూలైన్లో నిల్చుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో లైట్స్, తాగునీరు, బెంచీలు, ఫ్యాన్లు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి, స్కూల్ ఆవరణపు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఫీజుల భారాన్ని తగ్గించేదెలా?

**దేశంలోని వివిధ రాష్ట్రాలలో అధి కారంలోకి ఏ ప్రభుత్వం వచ్చినా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల జోలికి మాత్రం ఎవరూ పోయినా దాఖలాలు లేదనే విషయం గుర్తుంచుకోవాలి. విద్యాసంస్థలకు ఎలాంటి సమస్యలు రాకుండా పాలకులను, అధికారులను తమకు అనుకూలంగా మలచుకోవడంలో కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సక్సెస్ అవుతున్నారు. శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా ఏదో ఒక విధంగా వాటి నుండి తప్పించుకుం టూ తమ వ్యాపారాన్ని ఏ అడ్డురాకుండా కొనసాగిస్తున్నా రు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల వేధింపులను భరించలేక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలు గణనీయంగా పెరుగుతున్నాయని చెప్పొచ్చు.**

**లకావత్ చిరంజీవి నాయక్**

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల జులం ప్రారంభమైందని చెప్పవచ్చు. పాఠశాలలు ప్రారంభం కాగానే ఫీజుల మోతతో విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. తమను అడిగేవారు లేరు, మేము అడిగినంత ఇవ్వాల్సిందే అంటూ లక్షల రూపాయల ఫీజులను విద్యాసంస్థల యాజమాన్యాలు పెంచుకుంటూపోతున్నాయి. ఈ యాజమాన్యాలను ఏ ప్రభుత్వాలు, అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. రకరకాల పేర్లతో రాష్ట్రంలో పుట్టుకొస్తున్న నూతన పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యాలు యజమానిగా, విద్యార్థి మాత్రం వినియోగదారుడు అయిపోయాడు. ఇటువంటి వాతావరణంలో నేడు విద్య అనేది అందరికీ కాకుండా కొందరికి అందిన ద్రాక్షలాగా మారుతున్నది. డబ్బున్న వారికి నట్టింటిలోకి నడిచి వచ్చే అమ్మకపు వస్తువుగా, పేదవాడు ఏ నాటికి కొనలేని ఖరీదైన వస్తువుగా విద్య మారిపోతున్నది. అ, ఆ, లు, ఎబిసిడిలు అనే అక్షరాలు నేర్చుకోవాలంటే మన తెలంగాణ రాష్ట్రంలోని అక్షరాల వేల రూపాయలు నుండి లక్షల రూపాయల వరకు చెల్లిస్తేనే పాఠశాలలో విద్య దొరుకుతుందని నమ్మకం కులుగుతుందని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా పట్టణం, మండలాల్లో విస్తరిస్తూ ఫీజుల విషయంలో ఏకఛత్రాధిపత్యంగా వ్యవహరిస్తున్నాయి. నర్సరీ నుండి మొదలుకొని పదవ తరగతి పూర్తి కావాలంటే తల్లిదండ్రులు తలలు పట్టుకొని ఏడవాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రతి సంవత్సరం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు 20 నుండి 40 శాతం వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండానే వాళ్లే ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచేస్తున్నారు. విద్యార్థుల నుండి వేల రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నా విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదు. ఇరుకు, చీకటి గదుల్లో విద్యాబోధన చేస్తున్నారు. యూకెజి స్థాయి పిల్లలు కూడా పుస్తకాల మూటను మోసుకొని మూడంతస్తుల బిల్డింగ్ ఎక్కుతున్నారు. ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విశాలమైన ఆట స్థలం ఉండాలనే నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలు ఎక్కడా కనబడడం లేదు. విద్యార్థులకు చదువులు తప్ప ఆటలు ఆడించిన దాఖలాలు అసలుకే ఉండదు. విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో పుస్తకాలు, డ్రెస్సులు, పాఠశాలలోనే అమ్మకాలు జరుగుతున్నాయి. దీనికితోడుగా విద్యాశాఖ అధికారుల అవినీతి అలసత్వం వల్ల ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆడింది ఆటపాడింది పాటగా కొనసాగుతున్నది. ఈ దోపిడీపై అన్ని వర్గాల్లోచర్చ జరుగుతున్నది. తెలంగాణ రాష్ట్రంలోని రోజురోజుకు అనుమతులు లేకుండా అనేక రకాల పేర్లతో విచ్చలవిడిగా పాఠశాలలు పెరుగుతున్నాయి. అనుమతిలేకుండా పాఠశాలలు నడిపిస్తూ తప్పుడు ర్యాంకులు, మార్కులు సృష్టించి, గత సంవత్సర కాలంలో సాధించిన మార్కులను ప్రచారం చేసుకుంటూ కరపత్రాలు, వివిధ పేపర్ ప్రకటనలు, బ్యానర్లు, గోడల మీద వాల్‌రైటింగ్ ఇతర రూపాలలో ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్లు అక్రమంగా చేసుకుంటున్నారు. ఇదంతా జరుగుతున్నప్పటికీ అసలు ఈ రాష్ట్రంలోని సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాలకులు ఉన్నారా? లేరా? అనే అనుమానంగా ఉన్నదని చర్చించుకుంటున్నారు. అనుమతిలేని పాఠశాలలను సంవత్సరాల కొద్దీ నడుపుతున్నా



ఎందుకు పట్టిపట్టనట్లు ఉండడం అర్థంకావడం లేదని అంటున్నారు. అలాగే వాటిని రాజకీయ నాయకులు విద్యాశాఖ అధికారులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభిస్తున్నారు. భవిష్యత్తులో ఇందులో చదివినపాఠశాల విద్యార్థులకు సమస్యలు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారు? వీళ్ల చేసే తప్పిదాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారనేది గమనించాలి. తక్షణమే గుర్తింపు లేని పాఠశాలలను విచారణ జరిపి యజమానులపై కేసు నమోదు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించినఅధికారులపై కేసునమోదు చేయాలి. ప్రతి సంవత్సరం విద్యాసంవత్సరం ప్రారంభంలోనే కార్పొరేట్ విద్యాసంస్థలు అనేక రకాలుగా విద్యావ్యాపారం చేస్తున్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పూర్తిగా పట్టించుకోకుండా యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే విద్యాసంస్థలలో కౌంటర్ పెట్టి బుక్స్ అమ్మకూడదని చెప్పినప్పటికీ పాఠశాల యాజమాన్యం ఇప్పటికే సగంపైగా పుస్తకాల అమ్మకాలు జరిపారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదుచేస్తే దాటేసే ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా విద్యారంగాన్ని మనదేశంలో, తెలుగు రాష్ట్రాల్లో ప్రైవేట్, కార్పొరేట్ శక్తులు శాసిస్తూ వస్తున్నాయి. గతంలో 100 రూపాయల నుండి ప్రారంభమైన ఫీజులు నేడు లక్షలకు చేరుకున్నదంటే మార్కెట్లో ఎంతగా విద్యావ్యాపారం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం దేశంలోని సుమారుగా 3.20 లక్షల ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు నడుస్తున్నాయి. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, పరీక్ష ఫీజులు, హాస్టల్ ఫీజులు, లైబ్రరీ ఫీజులు, లేట్ ఫీజులు, ప్రాక్టికల్ ఫీజులు, స్కూల్ డ్రెస్ ఫీజులు, స్కూల్ వ్యాన్ ఫీజులు, పుస్తకాల ఫీజులంటూ రకరకాలుగా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన తల్లిదండ్రుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టడానికి ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పరేంట్స్ సంఘాలు ఏర్పడి ఎన్నో ఉద్యమాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించినా ప్రైవేట్ పాఠశాలల బుద్ధి ఏ మాత్రం మారడంలేదని చెప్పొచ్చు. కొన్ని కార్పొరేట్ పాఠశాలలో కోటీశ్వరులు ఉన్నతవర్గాల పిల్లలకు మాత్రమే అడ్మిషన్ ఇస్తున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఈ పాఠశాలలో ఎక్కడా కూడా రిజర్వేషన్లు కనబడవు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఈ పాఠశాలలో చోటు అసలుకేదక్కదు. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అనేక రకాలుగా విద్యనువ్యాపారంగా మార్చుకొని, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను ఫీజులతో ముంచుతున్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు రాజకీయవ్యక్తులకు తలొగ్గకుండా యాజమాన్యాలకు అమ్ముడుపోయే పరిస్థితి రాష్ట్రంలోని విద్యాశాఖ అధికారులపై అనుమానం ఉన్నది. ఒకప్పుడు వివిధ రాజకీయ పార్టీలకు, పారిశ్రామికవేత్తలు ఆర్థిక బలాన్ని చేకూర్చి తద్వారా తమ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకునే వాళ్లు. ఇప్పుడు ఆ పాత్రను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పోషిస్తున్నాయి. ఎన్నికలలో రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఆర్థిక బలాన్ని చేకూరుస్తూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాల ద్వారా విద్యాసంస్థల అవసరాలను గడుపుకుంటూ వస్తున్నాయి. అందుకనే దేశంలోని వివిధ రాష్ట్రాలలో అధికారంలోకి ఏ ప్రభుత్వం వచ్చినా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల జోలికి మాత్రం ఎవరూ పోయినా దాఖలాలు లేదనే విషయం గుర్తుంచుకోవాలి. విద్యాసంస్థలకు ఎలాంటి సమస్యలు రాకుండా పాలకులను, అధికారులను తమకు అనుకూలంగా మలచుకోవడంలో కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సక్సెస్ అవుతున్నారు. శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా ఏదో ఒక విధంగా వాటి నుండి తప్పించుకుంటూ తమ వ్యాపారాన్ని ఏ అడ్డురాకుండా కొనసాగిస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల వేధింపులను భరించలేక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలు గణనీయంగా పెరుగుతున్నాయని చెప్పొచ్చు. •

# అపరిశుభ్రతకు నిలయాలుగా ప్రభుత్వాస్పత్రులు

**బుగ్గన మధుసూదన రెడ్డి**

ఈ రాష్ట్ర ప్రభుత్వాల వారు ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధి పట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రిలోని కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరి మూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు, విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్న రోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం. 'వైద్యో నారాయణో హరి' అంటారు కదా. ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్సశక్తికి మించిన పని కావడంతో బీద, బిక్కి, నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు నిత్యం ఎంతో దూరప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ ఉంటారు. మరీ వారికి లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న డాక్టర్లు, వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న దిగువ స్థాయి ఆరోగ్య సిబ్బంది వంటివారు తమ వృత్తికి తగిన న్యాయం చేస్తూ రోగుల వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకునే గురుతర బాధ్యత ముమ్మాటికీ వారి భుజస్కంధాలపై ఉంది. ఇందులో భాగంగా అక్కడి బాత్రూంలలో గాని, వార్డులలో గాని ఎక్కడైనా పెద్దపెద్ద రంధ్రాలు ఉంటే తక్షణమే వాటిని పూడ్చివేయడంతో పాటు అక్కడి బండసట్టం మరీ పాతపడిపోయి చీలికలు వచ్చివుంటే తక్షణమే వాటి మరమ్మతులపై దృష్టి పెట్టాలి. అప్పుడే అక్కడి వార్డులలో పాములు,



ఎలుకలు, దోమలు వంటివి చొరబడకుండా రోగులు తగిన రక్షణలో ఉండగలుగుతారు. ఎందుకంటే అక్కడికి వచ్చే రోగులు ఎంతో అపాయకరమైన పరిస్థితుల్లో, ఆందోళనతో ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తూ ఉంటారు. అలాంటి రోగులు వారి తరపున సహాయకారిగా ఉండేందుకు వచ్చే వారి కుటుంబసభ్యులకు తగిన సౌకర్యాలు కనీసం ఒక మోస్తారులోనైనా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఆస్పత్రులలోని సిబ్బందిపై ఎంతైనా ఉంది. ఏదిఏమైనా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలు అనేవి సామాన్యులకు, నిరుపేదలకు ఒక దేవాలయాల వంటివి. కాబట్టి అక్కడికి విచ్చేసే రోగుల పట్ల భగవంతుడు భక్తులకు అనుగ్రహమిచ్చినట్లు, అక్కడి డాక్టర్లు, మిగతా ఆరోగ్య సిబ్బంది వారి పట్ల ఎంతో ప్రేమానురాగాలతో, అప్యాయతతో నడుచుకొని, వారు చేరిన వార్డులలో ఎలాంటి అపరిశుభ్రత వాతావరణం లేకుండా యుద్ధ ప్రాతిపదికన తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమైనా 'ఆరోగ్యమే మహాభాగ్యం' అంటారే అలా అనారోగ్యం పాలైన తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలకు వచ్చే నిరుపేద రోగులపట్ల కాస్త కనికరం చూసి అక్కడి పరిసరాలలో దుమ్ము, ధూళి పేరుకుపోకుండా, విష పురుగులు, తేళ్ల వంటివి సంచరించకుండా అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాల్సిన తక్షణ కర్తవ్యం, బాధ్యత ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందిపై ఎంతైనా ఉంది. నిరుపేద రోగులకు ప్రభుత్వ ఆస్పత్రులు అనేవి తమ ప్రాణాలు నిలబెట్టే ఒక రక్షణ కవచంలా ఉండాలి. కానీ భయభ్రాంతులు కలిగించేలా చెత్తాచెదారంతో అపరిశుభ్రతకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా ఎలాంటి పరిస్థితుల్లో మారకూడదు. •

# అభివృద్ధిసరే.. మరి పేదరికం, నిరుద్యోగం మాటేమిటి?



మేకిరి దామోదర్

మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్నివర్గాల ప్రజలు సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాల్లో సమాన స్థాయిలో అభివృద్ధి సాధించబడాలి. అలా కాకపోతే అది ప్రజాస్వామ్యం అనబడదు. అలా వ్యక్తి సంక్షేమమే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మని భావిస్తారు. పాలకుల పాలనా విధానాలు, ప్రణాళికలు క్షేత్రస్థాయిలో వాటి అమలుపై ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే అభివృద్ధి, స్వేచ్ఛ, సమానతలు కాపాడబడతాయి. రాజకీయ నాయకుల తప్పుడు విధానాల ఫలితంగా అభంశుభం తెలియని లక్షల, కోట్లమంది ఆ ఫలితాన్ని అనుభవించాల్సి వస్తుంది. మొన్నటి ఎన్నికల ఫలితాల్లో పాఠాలు, గుణపాఠాలు పాలక, ప్రతిపక్షాలకు కోకొల్లలు ఉన్నాయి. అభివృద్ధి అంటే? ప్రజల ఖాతాల్లో డబ్బులు వేయడంకాదు. పాలన అంటే అప్పులు చేసి ప్రజలకు అంటగట్టడం, పంచిపెట్టడం పేరుతో పాలకులు వెనకేసుకోవడం అంతకన్నా కాదు. పవర్ అంటే అహంకారం కానేకాదు. బాధ్యతతో కూడిన సేవ అనేది విస్మరించరాదు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిపూజ, నిరంకుశత్వ అవకాశవాద ఓటు బ్యాంకు రాజకీయాలకు కాలం చెల్లిందనే రీతిలో ఓటు కర్రతో కాల్చివాతపెట్టారు. ప్రజల ముందు ఈవిద్వేష రాజకీయ వేషాలు నడవవు. నేడు ప్రతిపక్షాల బాధ్యత పెరిగింది. ఇకనైనా నూతనప్రభుత్వానికి కనువిప్పు కావాలి. నేడు కొలువుదీరిన ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికలప్రచారంలో ఇచ్చిన హామీలను తు.చ తప్పకుండా అభివృద్ధి అజెండాకు ప్రాధాన్యమిస్తేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. భారతప్రజాస్వామ్యం ఇంకెంత మాత్రం ఏకపక్షం కాకూడదని బలంగా కోరుకున్న ఓటర్ల విజ్ఞతకు తాజా ఫలితాలు అద్దంపడుతున్నాయి. నేడు ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం సంకీర్ణధర్మాన్ని పాటిస్తూ ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాలి. ప్రజల ఆకాంక్షలకి పట్టంకడుతూ, నెరవేర్చే దిశగా ముందుకు సాగాలి. అంతేకాదు సమాఖ్యస్ఫూర్తికి పెద్దపీట వేస్తూ రాష్ట్రాలను కలుపుకొని వెళితేనే మనుగడ సాగిస్తామనేది కాదనలేని వాస్తవం. సంకీర్ణ రాజనీతి ప్రదర్శిస్తేనే దేశానికి క్షేమదాయకం అవుతుంది. మన భారతదేశం వేగంగా అభివృద్ధిచెందుతున్న అతిపెద్ద ఆర్థికవ్యవస్థల్లో ఉంది అంటున్నాం. అభివృద్ధి రేటు ఏడు శాతం అంటున్నాం. వృద్ధి అంతవేగంగా ఉంటే? నిరుద్యోగం ఎందుకు ఉందన్నది ఓ చిక్కుముడి. కారణం పాలకుల్లో చిత్తశుద్ధి లేకపోవడం. ముఖ్యంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే అభివృద్ధి తక్షణం అవసరం. దానిపై ప్రభుత్వాలు నేడు దృష్టిసారించాల్సి ఉంది. రాజకీయంగా నిలదొక్కుకోవడానికో, భవిష్యత్తులో మళ్లీ అధికారం చేపట్టడానికోఓటు బ్యాంకు రాజకీయాలకో నగదు బదలీ పథకాలు అమలు చేస్తున్నారు. దీనిమూలంగా అతి ప్రధానమైన ప్రజల ఆరోగ్యం, విద్య, వైద్యం మీద దృష్టి పెట్టాల్సినంత శ్రద్ధ,



నిధులు ఖర్చు చేయడం లేదు. వాటిపైన దృష్టి కూడా పాలకులకు లేనేలేదు. పేద ప్రజల పేదరిక స్వభావాన్ని దృష్టిలో పెట్టుకొని స్వల్పకాలిక, దీర్ఘకాలిక విధానాలతో ప్రాధాన్యాన్ని గుర్తించి వ్యవహరించాల్సి ఉంది. కానీ ఈరోజు గడిచిపోతే చాలు అనుకునేవిధంగా వ్యవహరిస్తే ఎలా? మరి విద్య, వైద్యం, ఆరోగ్యం ఎప్పటికీ ఆ వర్గాల వారికి తగినంతగా అందలేవు. స్వాతంత్య్రం వచ్చి 75ఏళ్లు అమృతోత్సవాలు జరుపుకున్నప్పటికీ టెక్నాలజీ బాగా పెరిగినా, దేశ సంపద మాత్రం కొద్దిమంది వద్ద కేంద్రీకృతం అవ్వడంతో అభివృద్ధిలో అసమానతలు, నిరుద్యోగం, పేదరికం మాత్రం ఇప్పటికీ అలానే ఉన్నాయి. దీనికితోడు రాజకీయ పార్టీల్లో, అధికారుల్లో అంకితభావం నిజాయితీతగ్గి స్వార్థం పెరిగిపోయి ప్రజాప్రయోజనాలు విస్మరిస్తున్నారు. ప్రపంచంలోనే యువ జనాభా ఎక్కువ గల మనదేశంలో ముఖ్యంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే అభివృద్ధే మనకు అవసరం. దానిపై దృష్టిని సారించాలి. అప్పుడే అభివృద్ధి జరుగుతుంది. జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. పెరుగుతున్న అసమానతలు తగ్గించాలి. క్షేత్రస్థాయిలో ఆదాయ వనరులను ఎలా పెంచాలి? లబ్ధిదారులకు ఎలా అందించాలనేది నేటి పాలకులు గమనించి పాటించాల్సి ఉంది. ఈ సమస్య మూలాలను గుర్తించి పరిష్కరించాల్సిఉంది. అమెరికా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశం అని చెప్పుకునే ముందు ఆ పాలకుల, సమాజం వినూత్న విధానాలను, ఫలితాలను అధ్యయనం చేసి, విద్య, వైద్యంలో పరిశోధనలు, ఉన్నత చదువులపై ప్రత్యేక దృష్టితో ఉద్యోగ అవకాశాలు పెంపొందించాలి. మనదేశ రాజ్యాంగంలో పొందుపరుచుకున్న విధంగా మనది రాష్ట్రాల సమాహారం. ఆ సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలి. మనదేశంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య భిన్న అభిప్రాయాలు ద్వంద్వ విధానాలు కనిపిస్తున్నాయి. పన్నుల వాటా బదిలీ అయినా, పెట్టుబడులపైనా నిష్పాక్షికంగా వ్యవహరిస్తే దేశానికి మంచిది. దేశమంతా ముందుకు వెళ్తుంటే ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తాము అభివృద్ధి చెందాలని ఆదుర్ద కూడా అర్థం చేసుకోవడం లేదు. రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీపడితే దేశానికి కూడా మంచిదే కదా! కేంద్రం గుత్తాధిపత్యంతో, ఏకఛత్రాధిపత్యంతో వ్యవహరించరాదు. అలా వ్యవహరిస్తూ స్వయం ప్రతిపత్తి గలవ్యవస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తుందనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. రాష్ట్రానికోతీరు, ప్రాంతానికో తీరు, కేంద్రప్రభుత్వం పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ ప్రాధాన్యత ఎక్కువ నిధులు, ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తున్నారు. పెట్టుబడులు, మౌలిక వసతులు అక్కడికే వెళుతున్నాయి. ప్రైవేట్ పెట్టుబడులు కూడా అక్కడికే పంపిస్తున్నారనే అభిప్రాయం నుంచి నేటి సంకీర్ణ ప్రభుత్వం బయట పడాలి. రాష్ట్రాల అభివృద్ధి దేశానికి మంచిదనే భావనకు రావాలి. సంకీర్ణ ధర్మాన్ని విస్మరించరాదు. రాజకీయ పార్టీలైనా అధికార, ప్రతిపక్షాలైనా వాటి అంతిమ లక్ష్యం ప్రజాప్రయోజనాలే అనే అంశాన్ని విస్మరించరాదు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన, విద్య, వైద్యరంగాల పరిపుష్టికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలి. విద్వేషం, కుల, మత, ప్రాంత, లింగ వివక్ష, విభేదాలు లేని విధంగా సమ్మిళిత అభివృద్ధికి పాటుపడుతూ పౌర స్వేచ్ఛను పరిరక్షించాలి. ఈ తీర్పునుండి పాలక ప్రతిపక్షాలను అధికారానికి బెత్తెడు దూరంలో ఉంచిన ప్రజల చైతన్యం గుణపాఠం నేర్పుతుంది. పాలకులంటే ప్రభువులు కాదు. పాలితులు ఐదేళ్ల ప్రజల ఆకాంక్ష మేరకు పాలన సాగించాలి. •

june18MN 5 PG -GNT.qxd:june18MN 5 PG -GNT.qxd 01/01/01 8:04 AM Page 1



గుంటూరు వార్త

## ఈద్గాలో లోకేష్ బక్రీద్ ప్రార్థనలు

మంగళగిరి,జూన్ 17,ప్రభాతవార్త : బక్రీద్ పర్వదినాన్ని దినాన్ని పురస్కరించుకొని విద్యా,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ మంగళగిరి అంజుమన్-ఏ-హిమాయతుల్ ఇస్లాం ఈద్గాను సందర్శించారు.ముస్లింసోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన యువనేత వారితో కలసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈద్గా వద్ద యువనేతకు ఘనస్వాగతం లభించింది.ఇస్లాంలో



త్యాగం,దానగుణాలకు ప్రత్యేకమైన స్థానముందని,ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ ఈద్ ఆల్ అదా (బక్రీద్) సమాన భావన పెంపొందిస్తుందని లోకేష్ అన్నారు.ప్రార్థన అనంతరం లోకేష్ముస్లీం సోదరులను ఆప్యాకంగా పలకరించి అందరితో ఫోటోలు దిగారు.వారు లోకేష్ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు.త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

## పిడుగురాళ్ల.. పసుపుమయం

### గురజాల ఎమ్మెల్యే 'యరపతినేని'కి అపూర్వ స్వాగతం

పిడుగురాళ్ల, జూన్ 17 ప్రభాతవార్తః పిడుగురాళ్ల పట్టణం పసుపుమయమైంది.. తమ అభిమాన నేత యరపతినేని శ్రీనివాసరావు భారీ మెజార్టీతో నియోజకవర్గంలో అడుగిడడంతో ఆయనకు స్వాగతం పలికేందుకు చిన్నా పెద్ద తేడా లేకుండా పసుపు సైన్యం రోడ్లపైకి చేరింది.. అడుగడుగునా పూలవర్షం కురిపించింది. కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు మూకుమ్మడిగా చేరి జై చంద్రబాబు, జైజై



యరపతినేని అంటూ నినాదాలతో హోరెత్తించారు. యువత కేరింతలు, బాణాసంచా మోతలు, డీజే చప్పుళ్లతో పిడుగురాళ్ల పట్టణం మారుమోగింది. వేలాది మంది ప్రజల ఒక్కో అడుగుకు మరో అడుగు



తోడై జన సందోహం సముద్రంలా మారింది. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన తమ నాయకుడికి అడుగడుగునా హారతులు పట్టారు. ప్రతి అడుగులోనూ కూటమి నేతలు, కార్యకర్తలు నీరాజనం పట్టారు. యరపతినేని వెంట మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి నిలిచారు. వీరు పట్టణంలోని దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో పూజలు, ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉన్నం నాగమల్లేశ్వరరావు, సయ్యద్ అమీర్ అలీ, కనిగిరి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, వడ్డపల్లి సర్వేశ్వరరావు, సాంబశివరావు, దియ్య రామకృష్ణ, వెంకటప్పయ్య, జనసేన నేతలు నూతి నారాయణ, అంకారావు, రమేష్, ఖాసీం సైదా, ఉన్న వెంకట్రావు, జుజ్జూరు మురళి, చంద్రమోహన్, నూతి సూరి, బీజేపీ నేత డాక్టర్ వడ్లమూడి వెంకయ్య, పాండురంగా శ్రీనివాసరావు, సూతారు మల్లేశ్వరరావు, మల్లం నాసరయ్య, లెక్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి లారీ దహనం

రాజుపాలెం, జూన్ 17 ప్రభాతవార్త : మండలంలోని అనుపాలెం గ్రామ శివారులో సోమవారం సాయంత్రం మిర్చి లారీ దగ్ధమైంది. లారీ ఇంజన్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటల కారణంగా లారీలో ఉన్న 300 బస్తాల మిర్చి దగ్ధమైంది. ఈ ఘటనలో లారీ పూర్తిగా దగ్ధమైనట్లు తెలుస్తుంది. ఈ లారీ గుంటూరు నుండి మిర్చి లోడుతో వేరొక ప్రాంతానికి వెళ్తుండగా ఈ దురదృష్టకర సంఘటన చోటు చేసుకుంది. అగ్ని ప్రమాద సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.



# రేపల్లెలో మంత్రి 'అనగాని'కి ఘన స్వాగతం

రేపల్లె, జూన్ 17,ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన అనగాని సత్యప్రసాద్‌కు రేపల్లె నియోజకవర్గం ప్రజలు ఘన స్వాగతం పలికారు. పెనుమూడి కృష్ణానది వారధి నుండి రేపల్లె నియోజకవర్గం టిడిపి కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీగా వెళ్ళి స్వాగతం పలికారు. దారిపొడవునా ప్రజలు బారులు తీరి స్వాగతం పలికారు, దీవెనలందించారు. తొలిసారిగా మంత్రి పదవి పొందడంతో కార్యకర్తల్లో, నాయకుల్లో ఉత్సాహం రెట్టింపైంది. దీంతో పెద్ద ఎత్తున బాణా సంచా కాలుస్తూ పుష్పాలు చల్లుకుంటూ భారీగా స్వాగతం పలికారు. దీంతో ట్రాఫిక్ స్థబించింది. రేపల్లె ఏ వీధిలో చూసిన అనగాని ప్లెక్సీలు, భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. మురళీ ధర్, గోడపాటి శ్రీనివాసరావు, పంతాని సాయికుమార్, తాతా ఏడుకొండలు, ఎన్.సుబ్బయ్య, పరిటాల యువసేన అధ్యక్షుడు దండమూడి ధరణీకుమార్, దామెర్ల రాజారావు తదితరులున్నారు.



## 5 సంతకాలతో రాష్ట్ర భవిష్యత్తుపై భరోసా కల్పించిన సీఎం చంద్రబాబు

### --పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు కల్చరల్,జూన్ 17,ప్రభాతవార్త : సీఎంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన అనంతరం చేసిన ఐదు సంతకాలతో రాష్ట్రముఖచిత్రం పూర్తిగా మారిపోయిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి పేర్కొన్నారు.సోమవారం స్థానిక బ్రాడీపేటలోని జనసేన పార్టీ గుంటూరు నగర సంయుక్త కార్యదర్శి కొత్తకోట ప్రసాద్,32వ డివిజన్ అధ్యక్షుడు చందు శ్రీనివాసరావు సంయుక్తాధ్వర్యంలో ఎన్డీఏ విజయోత్సవ సభ పెద్దఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా చంద్రబాబు 16000టీచర్ పోస్టులను విడుదల చేస్తూ మెగా డిఎస్సీపై తొలి సంతకం చేయడం చారిత్రాత్మక ఘట్టమన్నారు.అన్న క్యాంటీన్లు పున:



ప్రారంభించడం ద్వారా పేదలకు రూ.5లకే పట్టెడన్నం దొరికే భాగ్యం లభించిందని కొనియాడారు.వయోభారంలోఉన్న నిరుపేద వృద్ధులకు పెన్షన్లు రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో ఆంధ్రరాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోయి దేశంలోనే తొలి స్థానంలో నిలువనుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.ఎన్డీఏ అభ్యర్థుల గెలుపులో జనసేన,బిజెపి కార్యకర్తలు విశేష కృషి చేశారని స్పష్టంచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దాసరి లక్ష్మీదుర్గ,యర్రంశెట్టి పద్మావతి,జనసేన నేతలు ఉప్పు వెంకట రత్తయ్య,చింతా రేణుకా రాజు,నారదాసు రామచంద్ర ప్రసాద్,కొండూరు కిషోర్,సంకూరి శ్రీను,కొలసాని బాలకృష్ణ,సానం రమేష్,మామిడి రామారావు,పాసం మధు,టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య,మేళం సైదయ్య,హుస్సేన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్భగవద్గీతపై ప్రవచనం



గుంటూరు కల్చరల్,జూన్ 17,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై బండ్లమూడి విజయలక్ష్మీ సౌజన్యంతో సోమవారం భగవద్గీతలోని జ్ఞానవిజ్ఞానయోగపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.చిన్మయ మిషన్ బ్రహ్మచారి సువీరానందస్వామి ప్రవచిస్తూ శ్రీకృష్ణ పరమాత్మ అర్జునితో నేను నీకు విజ్ఞాన సహితంగా తత్వజ్ఞానమును సంపూర్ణంగా తెలిపారన్నారు.వేలకొలది జీవరాశిలో ఎవరో ఒకరు మాత్రము నన్ను గురించి తెలుసుకొనటానికి ప్రయత్నిస్తారన్నారు.అట్లా ప్రయత్నించిన వారిలో ఒకానొకరు మాత్రమే నా యధార్థస్వరూపము తెలుస్తుందన్నారని భగవత్ భక్తులకు సువీరానందస్వామి తెలిపారు.

## మంత్రి లోకేష్‌కు అభినందన



గుంటూరు కల్చరల్,జూన్ 17,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకురాలు కూనంలేని వెంకటరమణ సోమవారం మంగళగిరిలో రాష్ట్ర మానవ వనరులు,ఐటి శాఖా మంత్రి నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకురాలు వెంకటరమణ మాట్లాడుతూ 5సంవత్సరాల అంధకార,మూర్ఖ,అవినీతికర పాలన నుండి రాష్ట్రం వెలుగులోనికి వచ్చిందన్నారు .వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ తన అనాలోచిత నిర్ణయాలతో రాజధాని లేని రాష్ట్రంగా మార్చివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నవ్యాంధ్రప్రదేశ్ రథసారథి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి జాతీయ చిత్రపటంలో మొదటి స్థానంలో నిలిచేలా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## 'రేషన్ బియ్యంతో పాటు కందిపప్పు, చక్కెర అందించడం అభినందనీయం'

గుంటూరు విద్య,జూన్ 17,ప్రభాతవార్త : ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు సోమవారం జనసేన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి నిత్యావసర వస్తువుల పంపిణీ విషయాన్ని పరిశీలించిన మంత్రి నాదెండ్ల ఎంతైనా అభినందనీయులని



ప్రశంసించారు.ప్రజలతో అత్యుత్తమ ప్రజా సంబంధాలు కలిగిన ప్రజానాయకుడు నాదెండ్ల మనోహర్‌కి మంత్రి పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి,జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి ఈ సందర్భంగా కొర్రపాటి నాగేశ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.జూలై నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతిఒక్క పేద కుటుంబానికి ఈ శాఖ ద్వారా బియ్యంతో పాటు కందిపప్పు,పంచదార,సరుకులు అందేవిధంగా మంత్రి నాదెండ్ల మనోహర్ తీసుకున్న నిర్ణయం ఆయా కుటుంబాలకు నిత్యవసర వస్తువుల పరంగా ఎంతో చేయూతను ఇచ్చినట్లు ఉంటుందని నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# చినుకు జాడ ఏదీ..?!

## ఎండిపోతున్న పత్తి పంట సాగు ప్రశ్నార్థకమేనా?



కారంపూడి, జూన్ 17 ప్రభాతవార్త: వర్షాలు సానుకూలంగా ఉంటాయని వాతావరణ శాఖ తెలపడంతో రైతులు ముందస్తు పంటలకు శ్రీకారం చుట్టారు. రుతుపవనాలు కూడా జూన్ మొదటివారంలోనే ప్రవేశించి ఒకటి, రెండు రోజులు తాత్కాలికంగా వర్షాలు పడ్డాయి కానీ పూర్తిస్థాయిలో వర్షాలు లేకపోవడంతో పత్తి పంటసాగు చేసిన రైతులు పంటలు ఎండిపోతున్నాయని ఆకాశం





వైపు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. కారు మబ్బులు కమ్మడం, వర్షం వచ్చేవిధంగా ఉండటం, బలమైన గాలులు వీస్తుండటంతో కురిసే వర్షం కాస్త వెనక్కిపోతుంది. చినుకు కోసం రైతన్నలు ఆకాశం వైపు దీనంగా చూస్తున్నారు. జూన్ చివరి వారం వస్తున్నా ఎండలు మండిపోతున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన

చేయడానికి రైతులు ఇప్పటికే పొలాలను దున్నుకొని సిద్ధం చేసుకున్నారు. ఈ ఏడాది వరిపంట సాగు ప్రశ్నార్థకంగా మారింది. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో 1120 లక్షల ఎకరాల సాగుభూమి ఉంది. గతేడాది వర్షాలు సానుకూలంగా లేకపోవడంతో సాగర్ జలాశయానికి ఎగువ నుండి నీరు రాకపోవడంతో సాగర్ కుడి కాలువకు సాగునీరుని జలవనరుల శాఖ అధికారులు విడుదల చేయకపోవడం జరిగింది. కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వేసవిలో నీటిని విడుదల చేశారు. సాగర్ జలాశయం నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 504.70 అడుగులు మాత్రమే ఉండటంతో ఖరీఫ్‌లో సాగునీరు విడుదలకు జలవనరుల శాఖ

నేపథ్యంలో వర్షాలు కురవక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 32 వేల ఎకరాల సాగుభూమి ఉండగా ఇప్పటికే 4 వేల ఎకరాలలో పత్తి పంట సాగు చేశారు. సరైన వర్షాలు లేక వేసిన పత్తి పంట ఎండిపోతుందని రైతులు లబోదిబో మంటున్నారు. వర్షాలు కురిస్తే 9 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు

అధికారులు ససేమిరా అంటున్నారు. ఎగువన వర్షాలు కురిస్తే కానీ సాగర్ జలాశయానికి నీరు వస్తే కుడి కాలువకు నీరు అందిస్తారు. ఏది ఏమైనా జులై, ఆగస్టు మాసాలలో వర్షాలు కురిస్తే కానీ ఖరీఫ్‌లో వరి పంట సాగు చేసే అవకాశం ఉంది.

## ఏసిటిఏ ఏపి కార్యవర్గ సమావేశం

### -కీలక అంశాలపై పలు తీర్మానాలు ఆమోదం

గుంటూరు విద్య,జూన్ 17,ప్రభాతవార్త : అఫిలియేటెడ్ కాలేజస్ టీచర్స్ అసోసియేషన్ ఎయిడెడ్ కార్యవర్గ సమావేశం సోమవారం స్థానిక జేకెసి కళాశాల్లో జరిగింది.ఈ సమావేశంలో నూతన ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు శుభాకాంక్షలతో ప్రారంభించారు.ఉపాధ్యాయ ఉద్యమనేత మాజీ ఎమ్మెల్సీ ఎం.జె.మాణిక్యరావుకు నివాళులర్పించారు.ఈ సమావేశంలో విద్యా సంవత్సరంలో మొదటి డిగ్రీ ప్రవేశాలకు ఆన్‌లైన్ అడ్మిషన్ల విధానాన్ని తీసి,పూర్వ పద్ధతిలోనే ఆయా కళాశాల్లోని వారికి కావలసిన కోర్సుల్లో ప్రవేశానికి అవకాశాన్ని కల్పించాలి.గత విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టిన సంస్కరణలో భాగముగా డిగ్రీ నందు మేజర్,మైనర్ సిస్టంను రద్దు పరచి పాత పద్ధతిలో




మూడు ఆప్షన్లు పునరుద్ధరించివలసిందిగా కోరడం జరిగింది.పీజీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ కు సంబంధించి జీవో నెంబర్ 77ను రద్దుపరచి ఫీజు రియింబర్స్‌మెంట్ ను పునరుద్ధరించవలసిందిగా కోరారు. కళాశాలల్లో పూర్వపు క్యాడర్ సంత్ పునరుద్ధరించవలసిందిగా కోరడమైంది.సమావేశ అనంతరం మాజీ టీచర్ ఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ ని కలసి వినతిపత్రం సమర్పించారు.ఈ సమావేశంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కె.సాంబిరెడ్డి,ప్రెసిడెంట్ కె.మోహనరావు,జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి,అడిషనల్ జనరల్ సెక్రటరీ రాయపాటి శ్రీనివాస్,డాక్టర్ శ్రీనివాస సాయి ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ కే.మోజేస్,పబ్లికేషన్ సెక్రటరీ డాక్టర్ సదాశివారెడ్డి,యం రమేష్,జెకెసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ నాగేశ్వరరావు,పిఎఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్,డాక్టర్ కె.ఆర్.ఆర్.ఎం.డిగ్రీ కళాశాల దుగ్గిరాల ప్రిన్సిపాల్ డాక్టర్ గిరి,బోడేపూడి వెంకటేశ్వర్లు,గవర్నమెంట్ కళాశాల అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ రాజగోపాల్ బాబు,డాక్టర్ శ్యాంబాబు,డాక్టర్ శ్రీనివాసరెడ్డి,డాక్టర్ రాజీవ్‌రెడ్డి,డాక్టర్ గంటా శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో మొక్కుతీర్చుకున్న టిడిపి నేతలు

పెదకాకాని,జూన్17,ప్రభాతవార్త: పోన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలుపు పొందాలని శ్రీ భ్రమరాంబసమేత శ్రీమల్లేశ్వరస్వామివారి దేవస్థానంలో పెదకాకాని గ్రామం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కుక్కల మల్లిఖార్జునరావు 101కొబ్బరికాయలు,తలనిలాలు ఇస్తానని మొక్కుకున్నారు. ఎన్నికల ఫలితాలు రావడంతో పొన్నూరు నియోజకవర్గ శాసన సభ్యులుగా ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్ ఆఖండ మెజారిటీతో గెలుపొందారు.ఈ సందర్భంగా సోమవారం ఉదయం సుమారు 10.00గంటలకు కాకాని శివాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడిని తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు,కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సమావేశం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్ 17,ప్రభాతవార్త : ఈనెల 21వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 19నుండి 23వరకు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో సదరన్ రీజియన్‌స్థాయి యోగ,మరియు ఆహార నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికా సంఘం సమావేశం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో ఆర్కిటెక్ భవనంలో జరిగింది.కార్యక్రమానికి గుంటూరు ఆర్‌జేడి బి.లింగేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా లింగేశ్వరరెడ్డి మాటాడుతూ అంతర్ జాతీయస్థాయి యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎలాంటి లోపాలు లేకుండా కమిటీలు విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు,కేరళ,తెలంగాణా,గోవా,ఆంధ్రప్రదేశ్,అండమాన్,కర్నాటక,సదరన్ రైల్వే విభాగం నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమంలో గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి వేంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కార్యక్రమం మన జిల్లాలో జరపటం మనకు గొప్ప అవకాశమని దీన్ని జయప్రదం చేయాలని సూచించారు.కార్యక్రమంలో తెనాలి ఉప విద్యాశాఖ అధికారి శాంతకుమారి, స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ఎస్ఓసి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

june18MN 6 PG -GNTfffffffffff.qxd:june18MN 6 PG -GNTfffffffffff.qxd 01/01/01 7:20 AM Page 1



## త్యాగనిరతికి..ధర్మనిబద్ధతకు ప్రతీక బక్రీద్

యడ్లపాడు, జూన్ 17, ప్రభాతవార్త : త్యాగనిరతికి..ధర్మనిబద్ధతకీ ప్రతీక అయిన బక్రీద్ పండుగను మండలంలోని ముస్లీం సోదరులు సోమవారం భకి_ శ్రద్దలతో నిర్వహించుకున్నారు. ఉదయం ఎనిమిది గంటలకే పండు నమాజ్‌కు ముస్లీంలు ఈద్గాలు, మసీదుల వద్దకు హాజరైనారు.



యడ్లపాడు, బోయపాలెం, కారుచోల ఈద్గామైదానంలో నమాజ్ చదివారు. మిగిలిన గ్రామాలలోని మసీదులలో పండుగ ప్రార్థనలు చేశారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యని వదిలి కన్న కొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడు త్యాగానికి గుర్తుగా ముస్లీంలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని, మతపెద్దలు బోధించారు. పేదల పట్ల జాలి, దయ, కలిగి యుండటమే ఈ పండుగ ఇచ్చే సందేశం అని అన్నారు. దైవం ప్రసన్నం కోసం తమకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని ఖుర్బాని ప్రత్యేకతను తెలిపారు. సామూహిక నమాజ్ అనంతరం ఒకరి కొకరు అలింగనం చేసు కుంటూ సంతోషంగా ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ఇళ్లవద్ద ఖుర్జాని పోటేళ్ళ మాంసాన్ని పేదలకు పంపిణీ చేశారు. యువకులు తలనీలాలను ఖుర్బాని కింద తీయించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ముస్లీం వాడలలో సందడి నెలకొంది. సాయంత్రం ముస్లీం యోతరులను విందుకు పిలిచి విందుభోజనాలు ఏర్పాటుచేసి అనందంగా గడిపారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం: జీవీ

వినుకొండ, జూన్17, ప్రభాతవార్త: శాంతి, సంతోషానికి, త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని స్థానిక తిమ్మాయిపాలెం రోడ్డులోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా ప్రతి ఒక్కరు మంచి జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అల్లా నిర్దేశించిన శాంతి మార్గంలో పయమనించాలన్నారు. ముస్లిం సోదరుల కోరిక మేరకు ఈద్గా అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తామని జీ.వీ చెప్పారు. తెదేపా ముస్లిం నాయకులు షమీమ్, ఆయూబ్‌ఖాన్, సౌదాగర్‌జానీ, గోల్డ్ కరిముల్లా, రియల్‌ఎస్టేట్ జానీ, కొండ్రముట్ల సుభాని, చికెన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను దేవుడు కూడా క్షమించడు: జీవీ

వినుకొండ, జూన్17, ప్రభాతవార్త: ఐదేళ్ళ పాలనలో నిత్యం పేదలు, సామాన్య ప్రజల ఉసురు పోసుకున్న జగన్‌రెడ్డిని దేవుడు కూడా క్షమించడని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. సోమవారం పట్టణంలో శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన జీ.వీ స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలను ఎన్ని విధాలుగా మోసం చేయాలో అన్ని విధాలుగా మోసం చేసిన జగన్ ఎందుకు ఓడిపోయామో అర్థం కావట్లేదని దేవుడికే తెలియాలంటూ చెప్పడం సిగ్గుచేటన్నారు. ఐదేళ్ళు అక్రమాలు, భూ కబ్జాలు, దోపిడిలు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజార్చిన ఘనుడు జగన్‌కు ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. నియంత పాలన చేస్తే ప్రజలు ఎలాంటి బుద్ధి చెబుతారో అనే దానికి జగన్ ఒక ఉదాహరణ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు శివశక్తి ఫౌండేషన్ చేయూత

వినుకొండ, జూన్17, ప్రభాతవార్త: బొల్లాపల్లి మండలం రావులాపురం గ్రామం చెంచుకాలనీకి చెందిన మేకల రాజు, మేకల దుర్గా ప్రసాద్‌లకు చెందిన నివాస గృహాలు విద్యుత్ షార్ట్ సరూ క్యుట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగి దగ్ధమయ్యాయి. తెదేపా నాయకులు ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు దృష్టికి తీసుకురాగా శివశక్తి ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబాలకు బట్టలు, నిత్యవసర సరుకులు, బియ్యం, వంటసామాగ్రి, నగదు ఆర్థిక సాయం అందజేశారు.



కార్యక్రమంలో బొల్లాపల్లి మండల పార్టీ అధ్యక్షులు జరపాల గోవిందనాయక్, సీనియర్ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, ఆళ్ళ మన్నయ్య, వెంకట కోటయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శిగా వెంకట్‌గిరి

నూజెండ్ల, జూన్17, ప్రభాతవార్త: మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శిగా రవ్వారం గ్రామానికి చెందిన చందారపు వెంకట్‌గిరి నియమితులయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా రాయపూడి కొండ గురవయ్యను నియమించడం జరిగింది. ఈ మేరకు ఆ సంఘం స్టేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముతోటి పౌలు చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు.



కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అణగారిన వర్గాల తరుపున కమిటీ పోరాడుతుందని నాయకులు పేర్కొన్నారు.


## మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు

సత్తెనపల్లి, జూన్ 17 ప్రభాతవార్త : పట్టణంలోని మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలను సోమవారం ముస్లిం సోదరులు నిర్వహించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చారు.



ముస్లిం మత పెద్దలు బక్రీద్ పర్వదిన విశిష్టతను తెలియజేశారు. త్యాగం, సహాయ గుణాలను బక్రీద్ పర్వదినం తెలియజేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పండుగ సందేశాలను ఆచరించాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరిని సోదరభావంతో చూడాలన్నారు. సమానంగా అందరికీ హక్కులు కల్పించినప్పుడే, ప్రేమను పంచినప్పుడే నిజమైన బక్రీద్ అని ఈ సందర్భంగా మత పెద్దలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్




సత్తెనపల్లి, జూన్ 17 ప్రభాతవార్త : సత్తెనపల్లిలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు అధికారులు అన్న క్యాంటీన్‌ను సోమవారం పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ, డిఈ, ఏఈ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్న క్యాంటీన్‌ను తిరిగి ప్రారంభించేందుకు పూర్తి మరమ్మత్తులు చేపట్టాలని కమిషనర్ షమ్మీ ఈ సందర్భంగా అధికారులకు ఆదేశాలిచ్చారు. నూతన ప్రభుత్వం వచ్చిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్న క్యాంటీన్ ప్రారంభం త్వరలో జరుగుతుందని కమిషనర్ తెలియజేశారు.

## తాళ్ళ వెంకటేష్ యాదవ్‌కు సత్కారం



సత్తెనపల్లి, జూన్ 17 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం తాళ్ళ వెంకటేష్ యాదవ్ ను సత్కరించారు. ఆయనను హైకోర్టు న్యాయవాది ఉల్లం శేషగిరిరావు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జి.సాంబశివరావు, జి.మల్లికార్జునరావు, ఆరుద్ర వీరయ్య, ఎం.వెంకటలక్ష్మణ్, ఉసిరికాయల సాంబశివరావులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

రాజుపాలెం, జూన్ 17 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాజుపాలెంతో పాటు పరిసర గ్రామాల్లో బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే తలంటుస్నానాలు ఆచరించి మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు ఖురాన్‌ను చదివి వినిపించారు. మానవాళికి త్యాగనిరతిని బక్రీద్ పర్వదినం నేర్పించిందన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఘనంగా బక్రీద్ పర్వదినం



నరసరావుపేట టౌన్, జూన్ 17 ప్రభాతవార్త : పట్టణ, పరిసర ప్రాంతాల్లో సోమవారం బక్రీద్ పర్వదినం ఘనంగా జరిగింది. నాయబ్‌బజార్‌లోని పెద్ద మసీదు నందు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకుంటారన్నారు. దైవప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని వారు తెలియజేశారు. కాగా మసీదుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు ముస్లిం జేఏసి రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె.జిలానీమాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు



నరసరావుపేట, జూన్ 17 ప్రభాతవార్త : పట్టణంలో సోమవారం నిర్వహించిన బక్రీద్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సోమవారం పాల్గొన్నారు. పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రకాష్‌నగర్‌లోని షాదీఖానాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. బక్రీద్ సందర్భంగా పట్టణంలోని ఈద్గాలో సాంప్రదాయంగా ప్రతి ఏడాది జరిగే ప్రార్థనలకు వేల సంఖ్యలో ముస్లింలు హాజరౌతుంటారని పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినం రోజుల్లో పేదల పట్ల కరుణ చూపాలని, వారికి దయతో దానాలు చేయాలని, వారిని సోదరులుగా దగ్గరకు తీసుకొని ప్రేమను పంచడం బక్రీద్ ముఖ్య ఉద్దేశమన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం మైనార్టీ సోదరుల కోసం చిత్తశుద్ధితో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అల్లా దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్థిల్లాలన్నారు. మైనార్టీ సోదరులకు ఎల్లప్పుడు తాను అండగా నిలుస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. తొలుత ఆయనకు మైనార్టీ పెద్దలు స్వాగతం పలికారు. అదే విధంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. వారి వెంట పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, మీరావలి, మన్నాన్‌షరీఫ్, బడేబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు : కొమ్మాలపాటి



నరసరావుపేట, జూన్ 17 ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేశారని, మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సైతం ప్రభుత్వానికి లెక్కలు చెప్పాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత ఇంట్లో ప్రజల ధనంతో సౌకర్యాలను అమర్చుకున్నారని ఆరోపించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు గతంలో చేసిన విజ్ఞప్తిని పట్టించుకోకుండా ప్రజావేదికను కూల్చివేశారన్నారు. అదే విధంగా మాజీ సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు బలవన్మరణానికి వైకాపా ఆరోపణలే కారణమన్నారు. ఇప్పటికైనా వారికి ఆత్మగౌరవం ఉంటే తక్షణమే ప్రభుత్వ ఆస్తులను, ఫర్నీచర్‌ను వెంటనే తిరిగి అప్పగించాలన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, జూన్ 17 ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి త్యాగనిరతిని బక్రీద్ పర్వదినం నేర్పించిందన్నారు. స్వార్థం, రాగద్వేషాలను వదిలిపెట్టాలని పండుగ చెప్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో పేదలకు సహాయపడాలని, వారికి దానాలు చేయాలని సూత్రాన్ని బక్రీద్ తెలియజేస్తుందన్నారు. అదే విధంగా సహనం, ఐకమత్యాన్ని స్పష్టంగా చెప్తుందన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, ధర్మం అలవర్చుకోవాలని కోరారు. అల్లా దయతో నియోజకవర్గ ప్రజలందరూ పూర్తి ఆరోగ్యంతో, సుఖశాంతులతో వర్థిల్లాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు.

## శస్త్రచికిత్స విజయవంతం



నరసరావుపేట, జూన్ 17 ప్రభాతవార్త : పట్టణంలోని శకుంతల నర్సింగ్ హోమ్‌లో క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా వైద్యులు డాక్టర్ ఐలా శ్రీనివాస్ విజయవంతంగా నిర్వహించారు. వివరాలను సోమవారం వైద్యశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు తెలియజేశారు. 46 సంవత్సరాల వయస్సు కలిగిన మాలకొండ అనే వ్యక్తి మటన్ తింటుండగా ఎముక గొంతులో ఇరుక్కుపోయింది. ఆయన ఎటువంటి ఆహారం తీసుకోలేక ఇబ్బంది పడుతున్నారు. చికిత్స కొరకు ఆయన శకుంతల నర్సింగ్‌హోమ్‌లో చేరారు. డాక్టర్ ఐలా శ్రీనివాస్ రోగికి పరీక్షలు నిర్వహించారు. గొంతులో మటన్ ముక్క ఇరుక్కుపోయిందని గుర్తించారు. ఆ కారణంగానే ఆహారం లోపలికి వెళ్లడం లేదని తెలిపారు. ఎండోస్కోపి ద్వారా ఎటువంటి కుట్లు, కోత లేకుండా ఆహార వాహికలో అడ్డుపడినటువంటి మటన్ ముక్కను తొలగించారు. రోగితో పాటు వారి కుటుంబసభ్యులు తమను ప్రమాదం నుండి కాపాడినందుకు, కోత, కుట్లు లేకుండా చికిత్స చేసి నేందుకు డాక్టర్ ఐలా శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్‌వాడీలకు అండగా నిలుస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూన్ 17 ప్రభాతవార్త : అంగన్‌వాడీలకు ఖచ్చితంగా అండగా నిలుస్తామని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.



సోమవారం పట్టణంలోని టౌన్‌హాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు డాక్టర్ చదలవాడ అమూల్య లు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. కరోనా సమయంలోనూ అంగన్‌వాడీలు అందించిన సేవలు విశేషమన్నారు. కనీస జీతాల కోసం వారు చేసే పోరాటాలకు గతంలోనూ తాను అండగా నిలిచానన్నారు. నిరుద్యోగుల పట్ల సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎల్లప్పుడు సానుకూలంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో సమస్యలపై పోరాటం చేసేందుకు సైతం వీల్లేకుండా అణచివేసేవారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామన్నారు. వేతనాల పెంపుతో సహా అన్ని డిమాండ్లు పరిష్కరిస్తామన్నారు. విద్య, వైద్య రంగాలను ప్రక్షాళన చేస్తామన్నారు. పారదర్శకమైన పాలన అందించే బాధ్యత తీసుకుంటామన్నారు. రెండు దశాబ్దాల తర్వాత టిడిపి విజయం సాధించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి వారి రుణం తీర్చుకుంటామన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తమ వద్దకు నేరుగా వచ్చి తెలియజేసి పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రజల కొరకే పాలన సాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు డాక్టర్ చదలవాడ అమూల్య అంగన్‌వాడీలకు హామీ ఇచ్చారు.

## ఆక్టా కార్యవర్గ సమావేశం



నరసరావుపేట, జూన్ 17 ప్రభాతవార్త : ఆక్టా ఏపి కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. జెకెసి కళాశాల నందు నిర్వహించిన సమావేశంలో నూతన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వారు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఎం.జె.మాణిక్యరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.మోహన్‌రావు, జనరల్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, అడిషనల్ సెక్రటరీ రాయపాటి శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాససాయి, డాక్టర్ కె.మోజెస్, డాక్టర్ సదాశివారెడ్డి, ఎం.రమేష్, డాక్టర్ ఐ.నాగేశ్వరరావు, రాజగోపాల్‌బాబు, శ్యామ్‌బాబు, శ్రీనివాసరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మొదటి డిగ్రీ ప్రవేశాలకు ఆన్‌లైన్ విధానాన్ని తొలగించాలన్నారు. డిగ్రీ నందు మేజర్, మైనర్ సిస్టాన్ని రద్దు చేయాలన్నారు. పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు.

## పేట ప్రజల ప్రేమాభిమానాలకు నిదర్శనం 4వసారి గెలుపు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త: స్థానిక ప్రజలు తమ కుటుంబంపై పెంచుకున్న ప్రేమాభిమానాల నిదర్శనమే చిలకలూరిపేట నుంచి 4వసారి గెలుపు అని మాజీమంత్రి, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి అన్నారు. కీలకమైన సమయంలో ఎన్నో ఆశలు, ఆకాంక్షలు, ఎంతో నమ్మకంతో ప్రజలు అందించిన ఈ విజయం తన భాద్యతల్ని మరింత పెంచిందని అన్నారు. ఈ అనుభవం, అధికారంతో ప్రజలకు ఏం చేయగలమన్నదే ఇప్పుడు తన ముందున్న కర్తవ్యం అని ప్రత్తిపాటి తెలిపారు. భారతీయ వైద్య సంఘం చిలకలూరిపేట ప్రతినిధులు సోమవారం ప్రత్తిపాటిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చిలకలూరిపేటనుంచి 4వసారి గెలుపొందిన ఆయనను వారు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియచేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో ప్రైవేటు వైద్యుల పాత్ర కూడా మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా వైద్య సేవలకు కూటమి ప్రభుత్వంలో అత్యంత పెద్దపీట వేస్తున్న తరుణంలో వచ్చే అవకాశాలను అంతా అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి ఉన్న సమస్యలను అతిత్వరలో ప్రభుత్వ పూర్తిస్థాయిలో పరిష్కరిస్తుందని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఆరోగ్యశ్రీ సేవలను మరింత సులభతరం చేయడం, బిల్లులు వేగవంతంగా మంజూరు విషయంలో ఆసుపత్రుల వైద్యుల సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ప్రత్తిపాటి వారికి తెలిపారు.

## రుషికొండ రాజకోటపై జగన్ సమాధానం చెప్పాలి : ప్రత్తిపాటి



నాదెండ్ల, జూన్17, ప్రభాతవార్త: ఇంతకాలం దాచిపెట్టిన రుషికొండ రాజకోట రహస్యాలపై జగన్ ఇప్పుడేం సమాధానం చెబుతారని మాజీమంత్రి, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఐదేండ్ల పాటు జగన్‌రెడ్డి జనం సొమ్ముతో ఏ స్థాయిలో జల్సా చేశారో పేదల పక్షపాతిని అంటూ వందలకోట్లు విలాసాలకు ఎలా తగలేశారో ప్రజలందరికి అందుబాటులోకి వచ్చిన రుషికొండ కట్టడాలే చెబుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. తాడేపల్లి ప్యాలెస్‌లో ఏకంగా రూ 45కోట్లతో సోకులు చేసుకున్నది చాలక రుషికొండలో రూ 450కోట్లకు పైగా ఖర్చుపెట్టి నిర్మాణాలు ఎందుకు చేపట్టారో చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంతో పాటు చిలకలూరిపేటలో తెలుగుదేశం కూటమి విజయాన్ని పురస్కరించుకొని ఆదివారం నాదెండ్ల మండలం కనపర్రులో విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. తొలుతఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగానే పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. అద్భుత విజయాన్ని అందించిన ప్రజలకు ప్రత్తిపాటి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్థులను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఐదేండ్ల పాలనలో దాచుకోవడం, దోచుకోవడం నచ్చినవాళ్లకు కాంట్రాక్టులు రూపంలో వందలు, వేలకోట్లరూపాయిలు సంతర్పణ తప్ప మరో పనే చేయలేదనటానికి తాడేపల్లి ప్యాలెస్, రుషికొండ నిర్మాణాలు ఒక ఉదాహరణ మాత్రమేనని అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలలో అయినా జగన్ వీటిపై నోరు విప్పకతప్పదని అన్నారు. తమ ప్రభుత్వానికి ఎవరిమీద కక్షసాధించాల్సి పనిలేదని, చేసిన తప్పులే వాళ్లను సంకెళ్లయి వెంటాడతాయని అన్నారు.

## నూతన వస్త్ర బహుకరణలో పాల్గొన్న ప్రత్తిపాటి





చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త: మండలంలోని దండమూడి గ్రామంలో జరిగిన నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. సోమవారం గ్రామానికి చెందిన బొర్రా వీరాస్వామి మనుమడికి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమం దండమూడి గ్రామంలోని సాయిబాబా దేవాలయంలో జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొని వీరాస్వామి మనుమడిని ఆశీర్వదించారు. అనంతరం నూతన వస్త్రాలను ప్రత్తిపాటి చేతులమీదుగా వీరాస్వామి మనుమడికి అందించారు. పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్‌లో జరిగిన నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో మాజీమంత్రి, సీనియర్ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ముద్దన వేంకటేశ్వరరావు మనుమరాలికి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమం గ్రాండ్ వెంకటేష్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో ఆయన సతీమణి వెంకటకుమారి పాల్గొని వేంకటేశ్వరరావు మనుమరాలిని ఆశీర్వదించారు.

## చెత్త పన్ను నుంచి ప్రజలకు విముక్తి



చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త: ప్రజలు అనుభవిస్తున్న అనేక కష్టాలనుంచి విముక్తి లభించనున్నదని, నిరంకుశపాలన పోయి ప్రజా సంక్షేమ కూటమి పాలన వచ్చిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్తపన్ను భారం నుంచి శాశ్వతంగా ప్రజలకు విముక్తి కలిగిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఈ మేరకు పురపాలన సంఘ కమీషనర్లకు చెత్తపన్ను నిలిపివేస్తూ ఉన్నతస్థాయి అధికారులనుంచి మౌఖిక ఆదేశాలు చేశారని పేర్కొన్నారు. రుషికొండలో జగన్ నిర్మించిన రాజమహల్‌కు అనుమతులు ఎలా వచ్చాయో చెప్పాలని బాలాజీ డిమాండ్‌చేశారు.

## నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబును సత్కరించిన బీసి సంఘ నాయకులు

చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త: నరసరావుపేట శాసనసభ్యునిగా గెలిచిన డాక్టర్ డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును సోమవారం పట్టణానికి చెందిన బీసి సంఘ నాయకులు నరసరావుపేటలో డాక్టర్ ఆరవింద్‌బాబును కలిసి ఘనంగా సత్కరించారు.



ఈ సందర్భంగా శ్రీ మహాత్మాజ్యోతిరావు పూలే చైతన్య సేవా సంఘం అధ్యక్షులు ఉప్పాల భాస్కరరావు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా పల్నాడు జిల్లా నరసరావుపేట నుంచి ఒక బీసి ఎమ్మెల్యే ఎన్నిక కావడం ఆనందకరం అని తెలిపారు. బీసి కులాల 75 సంవత్సరాల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కస్తూరి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరి వంకదారి పుల్లయ్య, సంచార జాతుల రాష్ట్ర మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు తెప్పలి కాసులు, చిలకలూరిపేట సూర్యబలిజ సంఘం, అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఉండవల్లి కోటేశ్వరరావుతదితరులు పాల్గొని డాక్టర్ అరవింద్‌బాబును సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## నియోజకవర్గంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త: నియోజకవర్గంలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు వేడుకగా జరుపుకున్నారు. సోమవారం పట్టణంలోని అడ్డరోడ్డు వద్ద ఉన్న మసీద్‌కు ముస్లిం సోదరులు, ముస్లిం మతపెద్దలు భారీ సంఖ్యలో చేరుకొని ప్రత్యేక నమాజ్ చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు మసీదులలో ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ కార్యక్రమాలు నిర్వహించి మత సామరస్యాన్ని చాటుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు.

## పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షునిగా కిలారు హనుమంతరావు

చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త: మండలంలోని మద్దిరాల గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులుగా కిలారు హనుమంతురావు నియమితులయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా చంద్ర



రాంబాబు నియమితులయ్యారు. సోమవారం వీరిని పాలఉత్పత్తిదారుల సంఘం సభ్యులు, పాలకేంద్రం సభ్యులు అభినందించారు.

june18MN 7 PG - GNT.qxd:june18MN 7 PG - GNT.qxd 01/01/01 7:38 AM Page 1



## భక్తి శ్రద్ధలతో గాయత్రిమాత జయంతి



పెదకూరపాడు, జూన్ 17 ప్రభాతవార్త : మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో గీతా మందిరంలో సోమవారం గాయత్రీ మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి మాత ఉపాసకులు ఆధ్యాత్మిక గురువులు అంకారావు మాస్టారు పాల్గొని గాయత్రి మాత చిత్రపటాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాయత్రి హోమం నిర్వహించి గాయత్రి మాత విశిష్టత సత్సంగం నిర్వహించి గాయత్రి మాత విశిష్టత సత్సంగం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని గురువుని గౌరవించాలని సేవాభావంతో కలిగి ఉండాలని ఎదుటివారి బాధను మన బాధగా తీసుకునే విధంగా గురువుని ఆజ్ఞతో సేవా కార్యక్రమాలు చేయాలని వారన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంగా పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో పలు ఆధ్యాత్మిక గురువులు, కాశిపాడు, జలాలపురం, తాళ్ళూరు, అబ్బరాజుపాలెం గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తా: ఎమ్మెల్యే 'జూలకంటి'

మాచర్ల, జూన్ 17 ప్రభాతవార్త: ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తానని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలిస్తే పరిష్కరిస్తానని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం పట్టణంలోని ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను పుట్టి పెరిగింది పట్టణంలోని ముస్లింల బజారులోనే అని గుర్తు చేశారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అన్నారు. మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. పట్టణంలోని రింగురోడ్డు సెంటర్, మండలంలోని జమ్మలమడకలో గల మసీద్ స్థలాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తా నన్నారు. ఏ ఆపద వచ్చినా మైనార్టీలకు అండగా నిలబడి పరిష్కరిస్తానన్నారు. అనంతరం ముస్లింలను ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



### ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి:

మాచర్ల, జూన్ 17 ప్రభాతవార్తఃప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికను అలవర్చుకోవాలని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పాతవడ్దెరపాలెంలో గల శ్రీలక్ష్మీ సమేత వేంకటేశ్వరస్వామి, గోదాదేవి అమ్మవారి ఆలయంలో తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వామి వారి శాంతి కల్యాణంలో ఆయన పాల్గొన్నారు. అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ కక్షలకు దూరంగా ఉండి శాంతియుత వాతావరణంలో జీవించా లన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మాజీ కౌన్సిలర్ మద్దిగపు చిన వెంకట్రామిరెడ్డి, కంభంపాటి అనిల్, బండ్ల శ్రీనివాసరావు, యెనుముల కేశవరెడ్డి, ఉప్పుతోళ్ల ఏడుకొండలు, కొమెర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## త్యాగానికి ప్రతీక బక్రీద్

కారంపూడి, జూన్ 17 ప్రభాతవార్త: త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని కారంపూడి, పేటసన్నెగండ్ల, చింతపల్లి, పెదకొదమగుండ్ల, ఒప్పిచర్ల, నరమాలపాడు తదితర గ్రామాల్లో బక్రీద్‌ను జరుపుకున్నారు.

## స్వర్ణపురి మహిళాక్లబ్ కమిటీ ఎన్నిక

పొన్నూరు, జూన్ 17,ప్రభాతవార్త: లయన్స్‌క్లబ్ ఆఫ్ పొన్నూరు స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలుగా మన్నవ అనసూయాదేవిని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. స్థానిక శేషుకుమారి ఇంటి వద్ద



జరిగిన ఈ ఎన్నికల్లో కార్యదర్శిగా పరాశరం శేషుకుమారి, కోశాధికారిగా బొద్దులూరి శబలాదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో క్లబ్ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అంటే తనపై బాధ్యతను పెంచినట్లుగా భావిస్తున్నాన్నారు. సభ్యులందరికీ కలిసి సేవా కార్యక్రమాలు విరివిగా చేసి పేదలకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. నూతన కమిటి సభ్యులను జి.కృష్ణకుమారి, పి.రంగవల్లి, పి.ఉమాకుమారి, బి.నాగమంజరి, ఎం.అమరేశ్వరి, ఎం.సునీత, పి.లక్ష్మీకుమారి, ఎం.లక్ష్మీసుభాషిణి, కె.విజయలక్ష్మి తదితరులు అభినందించారు.

## కొసరాజుకు ఎమ్మెల్యే నరేంద్ర ఘన నివాళి

పొన్నూరు, జూన్ 17,ప్రభాతవార్త: నిడుబ్రోలు 15వ వార్డుకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కొసరాజు సత్యనారాయణ మృతి చెందారు. విషయం తెలుసు కొన్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ సత్యనారాయణ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతిగల కారణాలను తెలుసుకొన్నారు. కుంటుంబ సభ్యులకు ప్రగఢ సానుభూతి తెలిపారు. టిడిపి ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర వెంట బండారుపల్లి శ్రీనివాసరావు, అయినంపూడి శ్రీనివాసరావు తదితరులున్నారు.



## కలసినడుద్దాం..సంఘాన్ని అభివృద్ధి చేసుకుందాం..

### --రాష్ట్ర అర్చక సేవా సంఘ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారాయణం వేణుగోపాల్

కొల్లిపర,జూన్ 17 ప్రభాతవార్త: అర్చక సేవా సంఘ సభ్యులు అందరూ కలసి కట్టుగా ఉండి సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నారాయణం వేణుగోపాల్ అన్నారు.మండల కేంద్రం కొల్లిపరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్చక సేవా సంఘం,అర్చక జెఏసీ ఆధ్వర్యంలో కొల్లిపర మండల అర్చక సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక మండల బ్రాహ్మణ ఐక్యవేదిక సంఘ భవనం నందు జరిగింది.రాష్ట్ర అర్చక సేవా సంఘం,అర్చక జెఏసీ తరపున రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నారాయణం వేణుగోపాల్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల వెంకట



రామలింగేశ్వరశర్మ,రాష్ట్ర కార్యదర్శి పరాశరం జగన్నాధాచార్యులు ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ మండలంలో అర్చకుల సమస్యలను నూతన కార్యవర్గం ద్వారా పరిష్కరిస్తూ మండల కార్యవర్గం ముందడుగు వేయాలన్నారు.రాష్ట్ర అర్చక సేవా సంఘం,అర్చక జెఏసీ మండల అర్చక సంఘానికి పరిపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం..దేవాదాయ శాఖ ద్వారా వచ్చేటటువంటి ఫలాలను సక్రమంగా వినియోగించాలన్నారు.అనంతరం రాష్ట్ర అర్చక సేవా సంఘం అర్చక నూతన అధ్యక్షుడుగా మాల్యవంతం వెంకటరమణాచార్యులు,ఉపాధ్యక్షుడుగా పావులూరి లీలా నాగచలపతిరావు,ప్రధాన కార్యదర్శులుగా కొల్లిపర అవినాష్,ఉప కార్యదర్శిగా కొల్లిపర నిరంజన్‌కుమార్,సహాయ కార్యదర్శిగా డి.అశ్వనీకుమార్,కోశాధికారిగా చిలుమూరు సుబ్బారావు (చంటి),కార్యదర్శులు,సంయుక్త కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులుగా పోగుల రామలింగేశ్వరశర్మతో పాటు 16 మందిని ఏకగ్రీంగా ఎన్నుకోవటం జరిగింది.

## త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్

పొన్నూరు, జూన్ 17,ప్రభాతవార్త: త్యాగానికి, సహనానికి, దానగుణానికి ప్రతీక బక్రీదు పండుగ అని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులో ఎంపిటిసి సభ్యుడు పఠాన్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక దువా కార్యక్రమంలో నరేంద్రకుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ శాంతి సామరస్యాలకు, సోదరభావాన్ని పెంపొందించే పండుగను అందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో జరుపుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వెల్లలూరులో రైస్‌మిల్లులో సోదాలు

పొన్నూరు, జూన్ 17,ప్రభాతవార్త: మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలోని రైస్ మిల్లులో రేషన్ బియ్యం పెద్ద మొత్తంలో నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారం మేరకు సివిల్ సప్లయీస్, పోలీసు అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్‌కు వచ్చిన సమాచారం మేరకు సదరు మిల్లులో సోదాలు నిర్వహిస్తున్నారు. అయితే మిల్లులో మాత్రం బియ్యం రాసులు ఉన్నాయి. అయితే అవి రేషన్ బియ్యమా..?కాదా..?అనేది తేలాల్సి ఉంది. అయితే ఇదే మిల్లులో పలు కేసుల్లో పట్టుబడిన బియ్యాన్ని కూడా ఇక్కడ నిల్వ ఉంచినట్లు మిల్లు నిర్వాహకులు చెప్తున్నట్లు సివిల్ సప్లయీస్ డిప్యూటీ తహశీల్దార్ కంటే భువనేశ్వరి చెప్పారు. మిల్లులు బియ్యం రాసులను గోతాలలోకి ఎత్తిస్తున్నామని, గోతాలలోకి ఎత్తిన బియ్యాన్ని తూకం వేశాక మాత్రమే వివరాలను వెల్లడించగలమని చెప్పారు. మిల్లులో ఉండాల్సి న స్టాకు, వేరే చోట నుంచి ఉంచిన స్టాకు తదితరాలు సరిచూశాక మాత్రమే వివరాలను వెల్లడించే అవకాశం ఉందన్నారు. ఈ పని ఎప్పటిదాక పట్టవచ్చో ఇతమిద్ధంగా చెప్పలేమని భువనేశ్వరి ప్రభాతవార్తకు చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్, విఆర్వో కిరణ్ తదితరులున్నారు.





## పోలీసు వ్యవస్థలో చలనం!

## అక్రమార్కులకు అరదండాలు

తెనాలి, జూన్ 17, ప్రభాతవార్త : బాధితులకు అండగా నిలవాల్సి న పోలీసు వ్యవస్థ గత ప్రభుత్వ పాకుల అరాచకాలకు కొమ్ముకాస్తూ ప్రేక్షక పాత్ర పోషించడంతో వార్డుస్థాయి ప్రజాప్రతినిదులు కొంత మంది తమ అరాచకానికి ఆకాశమే హద్దుగా వ్యహరించారు. ప్రభుత్వం మారడంతో పోలీసు వ్యవస్థలో చలనం మొదలైంది. బాధితులు సైతం ఇప్పటి వరకు భయం గుప్పెట్లో చిక్కుకుని ఇప్పుడిప్పుడే బయటకు వచ్చి తమకు జరిగిన నష్టాన్ని కష్టాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసుకునే క్రమంలో త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో 33వ వార్డు వైసిపి కౌన్సి లర్‌పై కేసు నమోదైంది. సదరు కౌన్సి లర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాలాజీరావుపేట ప్రాంతంలో నివాస గృహం కొనుగోలు చేసిన ఆర్ఎంపి వైద్యుడు మల్లవరపు జ్యోతికుమార్ తన కుటుంబంతో ఆ ఇంట్లో నివాసం ఉంటూ క్లీనిక్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలో గడచిన మే నెలలో ఆ వార్డుకు చెందిన కౌన్సి లర్ మొఘల్ అహ్మాద్ ఆర్ఎంపి కుమార్‌ను కార్పోరేట్ వైద్యశాల్లో వైద్య సేవల నిమిత్తం తోడుగా రావాలని తీసుకువెళ్ళాడు. అదే సమయంలో కుమార్ భార్య జయశ్రీ క్లీనిక్‌లో భర్తకు చేదోడుగా ఉంటూ వైద్య సేవల్లో సహకరించే క్రమంలో ఒక మహిళ నలుగురు వ్యక్తులు క్లీనిక్‌కు వచ్చి గ్యాస్ సమస్యకు ఇంజక్షన్ చేయాలని కోరడంతో, ఫోన్‌లో తన భర్తను సంప్రదించి ఆయన ఇచ్చిన సమాచారం మేరకు ఆ మహిళకు ఇంజక్షన్ చేసింది. కొంత సేపటికి ఆ మహిళ పడిపోవడం వెంట వచ్చిన వాళ్ళు జయశ్రీపై దాడి చేశారు. ఆ మహిళను కార్పోరేట్ హాస్పటల్‌కు తీసుకువెళుతున్నామని ఆటోలో తీసుకు వెళ్ళే క్రమంలో జయశ్రీ కూడా వారి వెంట వెళ్ళింది. వారు చెప్పిన దానికి తీసుకువెళ్ళే దానికి పొందిక లేకపోవడంతో ఆటోను అడ్డగించి ప్రశ్నించింది. ఆటోలు వ్యక్తులు మరలా జయశ్రీపై భౌతికంగా దాడి చేసి ప్రభుత్వ వైద్యశాలకు వెళుతున్నట్లు చెప్పారు. మహిళ మరణిస్తుందన్న భయంతో జయశ్రీ కూడా ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళింది. అక్కడకు వారు రాకపోవడంతో తన భర్తకు సమాచారం అందించింది. విషయం తెలుసుకున్న కుమార్ తన భార్యను సంప్రదించిన క్రమంలో కౌన్సి లర్ అహ్మాద్ ఫోన్ చేసి బాధితులు క్లీనిక్‌పై దాడి చేస్తున్నారు, మీరు రావద్దు వస్తే మీకు ప్రాణహాని అని భయపెట్టి తన నివాసానికి రంపించుకున్నాడు. అప్పటికే అక్కడ ఉన్న కొంత మంది ఆ దంపతులపై భౌతికంగా దాడి చేయంతో కౌన్సి లర్ అహ్మాద్ తన పెద్దరికాన్ని ప్రదర్శించి ఆ దంపతులను తన ఇంట్లోకి తీసుకువెళ్ళి, బాధితులతో సంప్రదింపులు జరిపానని, 40లక్షలు డిమాండ్ చేస్తున్నారని, 35లక్షలకు సరి చేస్తానని నమ్మబలికించాడు. తమ వద్ద డబ్బు లేదనడంతో వారి వద్ద బంగారు నగదులను తీయించి కౌన్సి లర్ అహ్మాద్ శివాలయం వద్ద ఉన్న జ్యాయలరీ షాపులో తాకట్టుపెట్టి 5లక్షలు తీసుకుని వారికి ఇచ్చినట్లుగా ఆ దంపతులకు చెప్పాడు. మిగిలిన 30లక్షలు రెండు వాయిదాల్లో ఇవ్వాలని వాళ్ళని భయపెట్టి ఇంటి పట్టా కాగితాలు, ఖాళీ స్టాంపుల మీద సంతకాలు తీసుకుని వారి ఆస్థిని స్వాధీనం చేసుకున్నాడు. ఈ కుట్ర కోణాన్ని గమనించిన దంపతులు మృతి చెందిన మహిళ వివరాలు చెప్పాలని అహ్మాద్‌ను డిమాండ్ చేశారు. అదే సమయంలో త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించారు. కౌన్సి లర్ అహ్మాద్ పోలీస్ స్టేషన్‌లోనే దంపతులను చంపుతానని బెదిరించినట్లు పోలీసులు సహకరించకపోవడంతో కొంత కాలం వేరే ప్రాంతానికి వెళ్ళిపోయారు. ప్రభుత్వం మారడంతో పోలీసు వ్యవస్థలో చలనం రావడం, బాధితులు తమ కష్టాన్ని, నష్టాన్ని బయటకు చెప్పుకునే క్రమంలో త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపద్యంలో తమకు న్యాయం పూర్తి స్థాయిలో జరగదన్న భయం ఆ దంపతులకు ఏర్పడి జిల్లా ఎస్పీని కలిసేందుకు వెళతామంటూ మూడు రోజుల క్రితం డిఎస్పీ ్ని కలిశారు. ఆయన ఇచ్చిన హామీ మేరకు తమకు న్యాయం జరుగుతుందన్న భరోసా ఆ దంపతులకు ఏర్పడినట్లు మీడియా ముఖంగా తెలిపారు.



## కొల్లిపరలో ఘనంగా బక్రీద్ వేడుకలు

కొల్లిపర,జూన్ 17 ప్రభాతవార్త: బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను కొల్లిపర మండలంలోని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి,పిడపర్రు, తూములూరు,దావులూరులోని 6 మసీదుల్లో ముస్లింలు,ముతవల్లీలు ఉదయాన్నే నూతన వస్త్రములు దరించి,తలపైటోపీలు పెట్టుకుని అల్లాహు అక్బర్,అల్లాహు అక్బర్ లాఇలాహా ఇల్లల్లాహు అల్లాహు అక్బర్,అల్లాహు అక్బర్ వలిల్లాహిల్‌హంద్ అనే స్తోత్రాన్ని పఠిస్తూ సంప్రదాయం ప్రకారం ఏమీ భుజించకుండా పరగడుపులతోనే మసీదులో ప్రార్థన చేసారు.కొల్లిపరలోని ముస్లింలు ఈద్గా మైదానానికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.ఈ సందర్భంగా కొల్లిపర ఈద్గాలో ప్రార్థనల అనంతరం పలువురు ముస్లిం పెద్దలు ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ ప్రేమతత్వం, క్షమాగుణాన్ని అలవరుచుకోవాలని,ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు.అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం ప్రక్కనే ఉన్న ముస్లిం వాటికకు వెళ్ళి చనిపోయిన పెద్దల సమాధులపై పూలుచల్లి నివాళులు అర్పించారు.ఈద్గా నుండి ఇంటికి చేరిన పిదప ఆర్థికస్థోమత కలవారు ఖుర్బానీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా పొట్టేలు ఖుర్బానీ ఇచ్చిన వారు ఆ మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని ఖుర్బానీ ఇచ్చిన వారు తీసుకుని,రెండవ భాగాన్ని బంధువులకు,మూడవ భాగాన్ని పేదలకు పంచిపెట్టారు.అందువల్లనే ఈ పర్వదినాన్ని ఈదె ఖుర్బాన్ అని కూడా వ్యవహరిస్తుంటారు.బక్రీద్ సందర్భంగా మసీదులు అన్నింటికీ విద్యుత్ ధీపాలతో తీర్చిదిద్దారు.



## నారా లోకేష్ 'ప్రజాదర్బార్'లో వినతుల వెల్లువ



మంగళగిరి,జూన్ 17,ప్రభాతవార్త : మంగళగిరి ప్రజలకోసం యువనేత నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" కు అనూహ్య స్పందన లభిస్తుంది.నియోజకవర్గం నలుమూలల ఉంచి వివిధ వర్గాల ప్రజలు ఉండవల్లిలోరని నివాసానికి చేరుకొని యువనేతకు తమ సమస్యలు విన్నవించు కుంటున్నారు.ఉదయం 7గంటల ప్రాంతానికి వందలాది మంది ప్రజలు వినతిపత్రాలతో ఇంటివద్ద బారులు తీరుతున్నారు.మంగళగిరి ప్రజలను తమ కుటుంబసభ్యులుగా భావించే లోకేష్ ప్రతిఒక్కరి సమస్యను వింటూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు.సోమవారం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యలపై యువనేతను కలసి తాము ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చాలని విజ్ఞప్తి చేశారు.అంగన్‌వాడీలు,ఉపాధ్యాయులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత దృష్టికి తీసుకొచ్చారు.జీతాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు,బదిలీల కోసం ఉపాధ్యాయులు,ఉపాధి,ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగుల నుంచి వినతులు అందాయి.విద్యవైద్య ఖర్చులకుసాయం అందించాలని పలువురు కోరారు.వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని తమ భూములను బలవంతంగా లాక్కున్నారని,తమకున్యాయం చేయాలని యువనేతకు పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి.

## అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు : నాదెండ్ల మనోహర్



మంగళగిరి,జూన్ 17,ప్రభాతవార్త : జనసేన పార్టీ విజయం కోసం అంకితభావంతో కష్టపడి పనిచేసిన నాయకులకు తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్,రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తనను కలిసిన నాయకులకు హామీ ఇచ్చారు.తెనాలిలో ఘనవిజయం సాధించి రాష్ట్ర పౌరసరఫరాల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాదెండ్ల మనోహర్‌ను జనసేన నాయకులు కంకణాల శంకర్ సోమవారం కలసి దుశ్శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.జనసేన,తెలుగుదేశం,బిజేపి కూటమి అభ్యర్థుల విజయం కోసం తాము కష్టపడి పనిచేశామని కంకణాల శంకర్ నాదెండ్ల మనోహర్‌తో అన్నారు.దీనిపై నాదెండ్ల స్పందిస్తూ పార్టీకోసం పనిచేసిన అందర్ని గుర్తించి,జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళామన్నారు.కూటమి ప్రభుత్వంలో ఇచ్చే నామినేటెడ్ పదవుల్లో వీరికి ప్రాధాన్యత ఇవ్వాలని అధ్యక్షులను కోరుతానన్నారు.మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలసి సత్కరించిన వారిలో జనసేన నాయకులు నవబోతు తేజ,కంకణాల హనుమంతరావు,చెన్నం వీరాంజనేయులు,బూనం రామారావు తదితరులు ఉన్నారు.

## 'కూటమి' ప్రభుత్వంలో ఎస్సీలకు పెద్ద పీట: వెంకట పూర్ణచంద్

తెనాలి, జూన్ 17, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్సీలకు సముచిత స్థానం కల్పించి పెద్దపీత వేయటం జరిగిందని టిడిపి నాయకులు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ పేర్కొన్నారు. పట్టణంలోని రెండో వార్డు హయ్యర్‌పేటలో ఉన్న



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సుమంత్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కన్నెగంటి మురళి, ఈదర వెంకట పూర్ణచంద్‌లు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలు జరిగిన వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, ఏ ఒక్క వర్గం వారు సంతోషంగా లేరనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో అరాచక పాలన పోయి మంచి పరిపాలన అందించేందుకు ప్రజలు మరలా చంద్రబాబునాయుడు ఆధ్యంలో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కన్నెగంటి మురళి, సాపాటి కిరణ్, రైతు నాయకులు ఈదర పూర్ణచంద్, వి.మహేష్, రమేష్, హర్ష, శ్రీనివాసరావు, రాంబాబు, ఎన్‌డిఏ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## 21న తెనాలిలో బ్రహ్మశ్రీ 'చాగంటి' ప్రచవనం



తెనాలి, జూన్ 17, ప్రభాతవార్త :ఆధ్యాత్మిక చింతనలో లోతైన అంచులు చూడాలనకునే సాధకులకు చాగంటి వారి ప్రవచనాలు ఓ దిశను నిర్ధేశిస్తాయని, అటువంటి కార్యక్రమాన్ని తెనాలిలో ఏర్పాటు చేసుకోవడానికి నిర్వాహకులు చేస్తున్న కృషి అబినందనీయమని హనుమత్ భక్తులు ఉప్పల వరదరాజులు అన్నారు. సోమవారం స్థానిక పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి సేవా సమితి శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి సంక్తీనా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21వ తేది సాయంత్రం 5గంటలకు చెంచుపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో, శ్రీరామ నామం శ్రీహనుమాన్ చాలీసా విశిష్టత అనే అంశాలపై చాగంటి వారి ప్రవచనం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రవచన కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమానుద్దేశించి ఉప్పల వరదాజులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనలో ముందుకు సాగే సాధకులకు చాగంటి వారి ప్రవచనాలు స్పూర్తిగా నిలుస్తాయని, అటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులు అభినందనీయులన్నారు. మరో అతిధి కల్లూరి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ తెనాలిలో చాగంటి వారి ప్రవచనం ఏర్పాటు చేసుకోవడం ఈ ప్రాంత ఆధ్యాత్మిక చింతనకు శుభపరిణామం అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు ఆర్.వి.కిరణ్ మాట్లాడుతూ ఆ రోజున సాయంత్రం 5గంటల నుండి నిర్వహించే కార్యక్రమాల్లో హనుమాన్‌చాలీసా అంశంపై నృత్య ్య ప్రదర్శన, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం చాగంటి వారి ప్రవచనం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, మూర్తి వెంకటేశ్వరరావు, రావూరి సుబ్బారావు, మదుపల్లి చంద్రశేఖర్, గుడివాడ బాలకృష్ణ, పల్లమోతు మురళీ, మాజేటి వెంకటేష్, గోలి సోమశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'మెగా డిఎస్సీ వయో పరిమితి 49సంవత్సరాలకు పెంచాలి'

తెనాలి, జూన్ 17, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన తక్షణమే మెగా డిఎస్సీ నిర్వహణకు ప్రాధాన్యత కల్పించడం హర్షణీయమని అయితే గత ఐదు సంవత్సరాలుగా నిరుద్యోగ యువతకు ఎలాంటి అవకాశాలు లేనందున డిఎస్సీ కాలపరిమితిని 49 సవత్సరాలకు పెంచడం ద్వారా లక్ష మందికిపైగా నిరుద్యోగులు ప్రైవేటు విద్యా సంస్థల్లో టీచర్లుగా పని చేస్తున్న వారు తమ అదృష్టాన్ని పరిశీలించుకుంటారని ఎపి ప్రైవేటు ఉపాధ్యాయుల అసోసియేషన్ అద్యక్షులు కంచర్ల వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం కూటమి ప్రభుత్వ మంత్రి మండలిలో పౌరసరఫరాల మంత్రిగా చేపట్టిన నాదెండ్ల మనోహర్‌ను ఉపాధ్యాయ సంఘాల వారు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని,ఎస్టీయు టీచర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. విద్యా వ్యవస్థలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వ విధానాల పట్ల హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్‌ను దుశ్శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి తమ అభిమానాని ్న చాటుకున్నారు.



## తెనాలి రోటరీ క్లబ్‌కు అవార్డులు

తెనాలి, జూన్ 17, ప్రభాతవార్త :: రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ద్వారా విభిన ్న అంశాల్లో చేపట్టిన సామాజిక సేవలకు గాను పలు అవార్డులతో పాటు జిల్లాలో ద్వితీయ స్థానానికి తమ క్లబ్ ఎదగడం పట్ల తెనాలిశాఖ రోటరీ అధ్యక్షులు పావులూరి రాంబాబు ఆనందం వ్యక్తం చేస్తూ ఇందుకు సహరించిన క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెనాలి రోటరీ క్లబ్‌కు లభించిన అవార్డుల వివరాలను వెల్లడించారు. ఇటీవల తెలంగాణాలో భద్రాచలంలో నిర్వహించిన రోటరీ పురస్కారాల సమావేశంలో తెనాలి రోటరీ క్లబ్‌కు ద్వితీయ స్థానం లబించిందన్నారు. రోటరీ క్లబ్‌లు సామాజిక బాధ్యతగా సేవలు చేయడంతో పాటు కొత్తగా సభ్యుల సంఖ్యను పెంచడం వల్ల తగు గుర్తింపు లబించిందన్నారు. లభించిన అవార్డుల ప్రశంసల క్రమంలో మరింత బాధ్యతగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. సమావేశంలో జిల్లా అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణ, 2024-25సంవత్సరానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు, కార్యదర్శి మురళీకృష్ణ, డాక్టర్ డి.రవీంద్రనాథ్, జి.వి.నారాయణ, గుమ్మడి ప్రసాద్, ఈదర వెంకట పూర్ణచంద్, బత్తుల వెంకటేశ్వరరావు, వెంపటి హరిప్రసాద్, చేతన్‌రాజు కొఠారి, ఆలపాటి కిరణ్, నలూరి వెంకటేశ్వరరావు, ఉపేంద్ర, అరుణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# 'చౌకీదార్'గా దియా ఫేమ్ పృథ్వీ అంబర్

దియా ఫేమ్ పృథ్వీ అంబర్, రథావర దర్శకుడు చంద్రశేఖర్ బండియప్ప కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న న్యూ మూవీకి 'చౌకీదార్' అనే టైటిల్ పెట్టారు. పృథ్వీ ఇప్పుడు చౌకీదార్‌గా నటిస్తున్నారు. చౌకీదార్ అనే టైటిల్‌ను ఎర్ర అక్షరాలతో యూనిట్ రిలీజ్ చేసింది. రోరింగ్ స్టార్ శ్రీమురళి, చంద్రశేఖర్ బండియప్ప 6వ అటెంప్ట్‌కి సపోర్ట్ చేస్తూ, టీమ్ మొత్తానికి అభినందనలు తెలుపుతూ 'చౌకీదార్' టైటిల్‌ను అనౌన్స్ చేశారు. 'చౌకీదార్' మల్టీ లింగ్వల్ మూవీ. కన్నడతోపాటు పలు ఇతర భాషల్లో రూపొందుతోంది. 'చౌకీదార్' అనే టైటిల్‌ను బట్టి ఇది మాస్ మూవీ అని



అనుకోకండి. నిజానికి ఇది ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. చంద్రశేఖర్ బండియప్ప తన ప్రతి సినిమాలోనూ సరికొత్త కథతో అలరిస్తారు. 'అనే పాటకి'లో కామెడీ, 'రథావర'లో కల్ట్ థీమ్స్, 'తారకాసుర'లో యూనిక్ కథాంశం, 'రెడ్ కాలర్'లో క్రైమ్ థ్రిల్లర్, 'కౌస్తి'లో కోస్టల్ డ్రామా. పృథ్వీ, చంద్రశేఖర్ బండియప్ప సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని విద్యాశేఖర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కల్లహల్లి చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సచిన్‌బ్రసూర్ సంగీతం అందిస్తుండగా, వి.నాగేంద్రప్రసాద్, ప్రమోద్ మరవంటే లిరిక్స్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మిగిలిన నటీనటులు, సాంకేతిక సిబ్బందిని మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు. 'అనే పాటకి'తో శాండిల్‌వుడ్‌లోకి అడుగుపెట్టిన చంద్రశేఖర్ బండియప్ప ఆ తర్వాత 'రథావర' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ విజయాల తరువాత, బాలీవుడ్‌లోకి అడుగుపెట్టాడు. కన్నడ కిషోర్ నటించిన యాక్షన్ ఫిల్మ్ 'రెడ్ కాలర్'కి దర్శకత్వం వహించాడు. ఈ ప్రాజెక్ట్ పూర్తి చేసిన తర్వాత, గురుదత్ దర్శకత్వం వహించిన 'కరావళి'కి కథ రాశారు.

# 'బహిష్కరణ' మోషన్ పోస్టర్ రిలీజ్

యాభైకి పైగా చిత్రాల్లో హీరోయిన్‌గా ప్రధానపాత్రల్లో మెప్పించిన నటి అంజలి. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో జీ5, ఫిక్సల్ పిక్చర్స్ ఇండియా బ్యానర్స్‌పై రూపొందుతోన్న వెబ్ సిరీస్ 'బహిష్కరణ'. ముఖేష్ ప్రజాపతి ఈ సిరీస్ తెరకెక్కిస్తున్నారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్‌లో రూపొందుతోన్న ఈ సిరీస్‌లో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. అంజలి పుట్టినరోజు సందర్భంగా 'బహిష్కరణ' మోషన్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. మోషన్ పోస్టర్‌ను గమనిస్తే అంజలి చేతిలో వేట కొడవలి పట్టుకుని కోపంగా కూర్చుంది. ఆమె పక్కన ఓ చెక్క కుర్చీ మంటల్లో కాలిపోతుంది. మరోసారి అంజలి మరో విలక్షణమైనపాత్రలో ఇన్‌టెన్స్ క్యారెక్టర్‌తో 'బహిష్కరణ' వెబ్ సిరీస్‌లో మెప్పించనుందని తెలుస్తోంది. అంజలి ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సిరీస్‌లో రవీంద్రవిజయ్, శ్రీతేజ్, అనన్యనాగళ్ల, షణ్ముక్, చైతన్యసాగిరాజు, మహ్మద్‌బాషా, బేబీచైత్ర ఇతరపాత్రల్లో మెప్పించనున్నారు. ఫిక్సల్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రశాంతి మలిశెట్టి నిర్మిస్తోన్న 'బహిష్కరణ' సిరీస్ త్వరలోనే జీ5 ద్వారా ప్రేక్షకులను మెప్పించనుంది. ఈ సిరీస్‌కు ప్రసన్నకుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా సిద్ధార్థ్ సదాశివుని సంగీతాన్ని సమకూర్చుస్తున్నారు. రవితేజ గిరిజాల ఎడిటర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. భారతదేశంలో అతి పెద్ద ఓటీటీ మాధ్యమం జీ5. పలు భాషల్లో వైవిధ్యమైన సినిమాలు, సిరీస్‌లతో ప్రేక్షకులకు అపరిమితమైన వినోదాన్ని ఇది అందిస్తోంది. ఇదే క్రమంలో 'బహిష్కరణ' వంటి డిఫరెంట్‌కాన్సెప్ట్ ఆడియెన్స్‌ను త్వరలోనేఅలరించనుంది. జీ5 గురించి..జీ5 భారతదేశపు యంగస్ట్ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్. మల్టీ లింగ్వల్ స్టోరీటెల్లర్‌గా ప్రసిద్ధి పొందింది. మిలియన్ల కొద్దీ అభిమానులను సంపాదించుకుంది. గ్లోబల్ కంటెంట్ పవర్ హౌస్ జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (జీఎల్) నుంచి మొదలైంది. జీ5 అత్యద్భుతమైన వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫార్మ్‌గా పేరు తెచ్చుకుంది. 3,500 సినిమాల లైబ్రరీ ఉన్న ప్లాట్‌ఫార్మ్ ఇది.1,750 టీవీషోలు,



700 ఒరిజినల్స్, 5 లక్షలకు పైగా ఆన్ డిమాండ్ కంటెంట్ ఈ సంస్థ సొంతం. 12 భాషల్లో (హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ, మలయాళం, తెలుగు, తమిళ్, మరాఠీ, ఒరియా, భోజ్‌పురి, గుజరాతీ, పంజాబీ)లో అందుబాటులో ఉంది. బెస్ట్ ఒరిజినల్స్, ఇంటర్నేషనల్ మూవీస్, టీవీషోస్, మ్యూజిక్, కిడ్స్ షోస్, ఎడిటెక్, సినీ ప్లేస్, న్యూస్, లైఫ్ టీవీ, హెల్త్, లైఫ్‌స్టైల్ విభాగాల్లో ప్రేక్షకులను రంజింపజేస్తోంది.




# ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ పోస్టర్

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్. నందమూరి తారకరామారావు పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రఖ్యాతి గాంచిన కళాకారులకు 'కళావేదిక ఎన్టీర్ ఫిల్మ్ అవార్డ్స్' 29 జూన్ 2024, హైదరాబాద్ లోని హోటల్ 'దసపల్లా'లో నందు అవార్డుల ప్రధానోత్సవం అతిరథ మహారథుల సమక్షంలో జరుగును . 'కళావేదిక' (ఆర్.వి. రమణ మూర్తి), 'రాఘవి మీడియా' ఆధ్వర్యలో వైభవంగా నిర్వహింపబడును. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పోస్టర్ లాంచ్ చేస్తారు. కావున ఈ నెల 29న సినీ ప్రముఖులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విన్నపం.

# ఓఎమ్‌జీ (ఓ మంచి ఘోస్ట్) ట్రైలర్

వెన్నెలకిషోర్, నందితాశ్వేత ప్రధాన పాత్రల్లో నటించిన హారర్, కామెడీ ఎంటర్‌టైనర్ ఓఎమ్‌జీ (ఓ మంచి ఘోస్ట్). మార్క్ సెట్ నెట్‌వర్క్స్ బ్యానర్ మీద డా. అబినికా ఇనాబతుని నిర్మించిన ఈ చిత్రానికి శంకర్‌మార్తాండ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం జూన్ 21న రాబోతోంది. ఈ క్రమంలోనే, కొద్దిసేపటి క్రితం థియేట్రికల్ ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది.

'ఈ బంగ్లాలో ఒక అమ్మాయిని చంపేశారు.. ఆ అమ్మాయే దెయ్యంగా మారి అందరినీ చంపేస్తోందని కథలు కథలుగా చెప్పుకుంటున్నారు' అనే డైలాగ్‌తో ట్రైలర్ ఆరంభమైంది. 'అందరి సమస్యలు వేరే అయినా వాటికి పరిష్కారం మాత్రం డబ్బు'.. అని ఓ గ్యాంగ్ పిశాచీపురంలోకి ఎంటర్ అవ్వడంతో ట్రైలర్ ఫన్ ఎలిమెంట్స్ స్టార్ట్ అయ్యాయి. ఇప్పటి వరకూ ఆటాడితే ఎలా ఉంటుందో చూశారు.. ఇప్పుడు వేటాడితే ఎలా ఉంటుందో చూపిద్దాం' అంటూ అసలైన హారర్ బొమ్మని చూపించారు. ఈ ట్రైలర్ చూస్తుంటే ఎంత నవ్విస్తారో.. అంతలా భయపెట్టించేలా ఉన్నారు. ట్రైలర్ చూసిన తరువాత అందరికీ ఓ విషయం అర్థం అవుతుంది. ఈ సినిమాలో కామెడీ, సూపర్ నేచురల్, హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇలా అన్నీ ఉన్నాయని తెలుస్తుంది. ట్రైలర్ నవ్వించడమే కాదు. భయపెట్టేసేలా ఉంది. నందితా శ్వేత దెయ్యం పాత్రలో భయపెడుతుంటే.. వెన్నెలకిషోర్, షకలకశంకర్, నవమిగాయక్, నవీన్‌నేని, రజత్‌రాఘవ్, రఘుబాబు వంటి వారు నవ్వించేశారు.

అనూప్ రూబెన్స్ సంగీతం ఈ చిత్రానికి మేజర్ అస్సెట్ కానుంది. ఈ సినిమా జూన్ 21న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.



తారాగణం : వెన్నెలకిషోర్, నందితాశ్వేత, నవమిగాయక్, షకలకశంకర్, రజత్‌రాఘవ్, నవీన్‌నేని, రఘుబాబు, నాగినీడు, బాహుబలి ప్రభాకర్, షేకింగ్‌శేషు తదితరులు.

సాంకేతిక సిబ్బంది:
దర్శకుడు: శంకర్ మార్తాండ్
నిర్మాత: డా. అబినికా ఇనాబతుని
సంగీత దర్శకుడు: అనూప్‌రూబెన్స్
బ్యానర్: మార్క్ సెట్ నెట్‌వర్క్‌లు,
సినిమాటోగ్రాఫర్: ఐ అంద్రూ
ఆర్ట్ డైరెక్టర్: సుప్రియ, ఎడిటర్: ఎం.ఆర్. వర్మ, కొరియోగ్రాఫర్: బాబా భాస్కర్,
విజువల్ ఎఫెక్ట్స్: విక్టర్, కళ్యాణ్, విజయ్
పిఆర్‌వో: ఎఆర్ ప్రమోషన్స్ (సాయి సతీష్) తదితరులు.

# జాహ్నవి కపూర్ నయా లుక్



# 'డియర్ కామ్రేడ్' హిందీ వెర్షన్

విజయ్ దేవరకొండ హీరోగా నటించిన డియర్ కామ్రేడ్ సినిమా హిందీ వెర్షన్ యూట్యూబ్‌లో రికార్డ్‌లు క్రియేట్ చేస్తోంది. ఈ సినిమా 400 మిలియన్స్‌కు పైగా వ్యూస్‌తో దూసుకెళ్తోంది. గోల్డ్ మెన్స్ యూట్యూబ్ ఛానెల్ 2020, జనవరి 19 డియర్ కామ్రేడ్



మూవీ హిందీవెర్షన్‌ను అప్‌లోడ్ చేసింది. ఈ సినిమా 150 భాషల్లో సబ్ టైటిల్స్ అందుబాటులో ఉండటం విశేషం. ఈ సినిమాకు యూట్యూబ్‌లో వస్తున్న వ్యూస్ పాన్ ఇండియా స్థాయిలో విజయ్ దేవరకొండ సినిమాలకు దక్కుతున్న ఆదరణను, హీరోగా విజయ్ క్రేజ్‌ను చూపిస్తున్నాయి. బిగ్ బెన్ సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా డియర్ కామ్రేడ్ సినిమాను రూపొందించాయి. భరత్ కమ్మ దర్శకత్వం వహించారు. రశ్మికమందన్న హీరోయిన్‌గా నటించింది.

# 'నింద' ప్రీ రిలీజ్ ఈవెంట్

వరుణ్ సందేశ్ హీరోగా 'నింద' అనే చిత్రాన్ని ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ జగన్నాథం నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్‌తో యదార్థ సంఘటనల ఆధారంగా ఈ మూవీని నిర్మించారు. ఈ చిత్రం జూన్ 21న రాబోతోంది. మైత్రీ మూవీస్ ఈ సినిమాను నైజాంలో రిలీజ్ చేస్తోంది. నిఖిల్ సిద్దార్థ్ మాట్లాడుతూ, 'నింద'ని ఆడియెన్స్ ముందుకు తీసుకెళ్లాలి. జూన్ 21న ఈ చిత్రం రాబోతోంది. మీడియా, ఆడియెన్స్ సపోర్ట్ చేయాలి. నా కెరీర్‌లో స్వామిరారా, కార్తికేయ ఎలా పడిందో.. నింద అనేది వరుణ్ కెరీర్‌కు ఓమైల్‌స్టోన్‌లా మారాలి. అందరూ సినిమాను చూసి పెద్ద సక్సెస్ చేయాలి అని అన్నారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, నిఖిల్ ఎదుగుదలను చూస్తే నాకు ఎంతో గర్వంగా ఉంటుంది. నిఖిల్, నేను కలిసి 2007లో హ్యాపీడేస్ చేశాం. అప్పుడు నా వయసు 17. మళ్లీ ఇన్నేళ్ల తరువాత ఇలా ఒకే స్టేజ్ మీదకు వచ్చాం. దాదాపు నా సగం లైఫ్ సినిమా ఇండస్ట్రీలోనే గడిచింది. గత ఏడేళ్లుగా నా భార్య నితిక నాకు అండగా ఉంటూ వచ్చింది. అన్ని వర్గాల ఆడియెన్స్‌కు ఈ మూవీ నచ్చుతుంది. 21న మా చిత్రం రాబో తోంది. అందరూ చూసి ఆదరించండి అని అన్నారు. వితిక షెరు మాట్లాడుతూ.. 'మా ఆయన ప్రతీసారి ఈవెంట్‌కు రమ్మంటారు. కానీ మొదటి సారి నాకు నింద కోసం రావాలనిపించింది. వరుణ్ ఫెయిల్యూర్ యాక్టర్ కాదు. ఏ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి గత 17 ఏళ్లుగా సినిమాలు చేస్తునే ఉన్నారు. ఆయనెలా ఫెయిల్యూర్ యాక్టర్ అవుతారు. ఆయన ఏ చిత్రం చేసినా వందశాతం కష్టపడతారు. ఏదోక రోజు గట్టిగా కొడతారు. దర్శక నిర్మాత రాజేష్ తీసిన నింద పెద్ద హిట్ అవ్వాలి. ఈ మూవీని అందరూ చూడండి' అని అన్నారు.




దర్శక, నిర్మాత రాజేష్ జగన్నాథం మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చిన నిఖిల్‌కి థ్యాంక్స్. నా తల్లిదండ్రులు, భార్య వల్లే ఈరోజు ఇక్కడి వరకు వచ్చాను. ఈ మూవీ అవుట్ చూశాక చాలా సంతృప్తి కలిగింది. ఈ చిత్రానికి మెయిన్‌పిల్లర్స్. అసిస్టెంట్, అసోసియేట్ డైరెక్టర్లకు థ్యాంక్స్ అన్నారు. శ్రేయా రాణి మాట్లాడుతూ, నాకు ఇదిమొదటి సినిమా. నాకు ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన రాజేష్‌కి థ్యాంక్స్. నన్ను ఓ ఫ్యామిలీ మెంబర్ లా చూసుకున్నారు. జూన్ 21న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి అన్నారు. నటిఅన్నీ మాట్లాడుతూ, మాఈవెంట్‌కు వచ్చిన నిఖిల్‌కి థ్యాంక్స్. నాకు సుధ లాంటి మంచి పాత్రను ఇచ్చిన రాజేష్‌కి థ్యాంక్స్. జూన్ 21న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండిఅని అన్నారు. క్యూ మధు మాట్లాడుతూ, ఈ చిత్రంలో మంజు అనే పాత్రను పోషించాను. నాకు ఇంత మంచి పాత్ర ఇచ్చిన రాజేష్ గారికి థ్యాంక్స్‌అన్నారు. మైత్రీ మూవీస్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, రాజేష్ నాకుసినిమా చూపించారు. చాలా కొత్తగా తీశారు. ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సాంతు ఓంకార్ మాట్లాడుతూ, సినిమాటోగ్రఫీ రమీజ్ వల్ల నాకు ఈఛాన్స్ వచ్చింది. ఈ చిత్రం కోసం చాలా కొత్తగా ప్రయత్నించాం. నాకు అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకుథాంక్స్. మాచిత్రం మా ఆడి యెన్స్‌కు అందరికి నచ్చుతుంద న్నారు.

# 'తెలుగు ఇండియన్ ఐడల్' సీజన్ 3

ఇండియన్ బిగ్గెస్ట్ మ్యూజికల్ రియాలిటీ షో 'తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్3 గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూసిన సీజన్3 మోస్ట్ పాపుల్ ఓటీటీ 'ఆహా'లో స్ట్రీమ్ అవుతోంది. సెన్సేషనల్ కంపోజర్ ఎస్ ఎస్‌తమన్, స్టార్ సింగర్స్, కార్తిక్, గీతామాధురి జడ్జస్‌గా వ్యవహరించే ఈ మేగా మ్యూజిక్ షో లాంచింగ్ ఎపిసోడ్స్ ప్రస్తుతం టాప్ ట్రెండ్‌లో కొనసాగుతున్నాయి. ఇండియన్ ఐడల్ శ్రీరామచంద్ర హోస్ట్ చేస్తున్న ఈ మ్యాసివ్ మ్యూజికల్ కాంపిటేషన్ షోలో దేశ, విదేశాల నుంచి పాల్గొన్న ట్యాలెంటెడ్ కంటెస్టెంట్స్ తమ మెస్మరైజింగ్ వోకల్స్‌తో ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేశారు. తొలి రెండు ఆడిషనల్ ఎపిసోడ్స్ ఈ షోపై వున్న అంచనాలు మరింతగా పెంచాయి. తొలి ఎపిసోడ్ మెలోడీ బ్రహ్మమణి శర్మ ఎవర్‌గ్రీన్ మెలోడీ ఈ శతమానం అన్నదిలే పాటతో మ్యూజికల్ ట్రీట్‌గా ప్రారంభమైంది. ఈ పాటకు గోల్డెన్ మైక్‌తో పాటు తమన్ నుంచి స్టంప్ అందుకుంటుంది కంటెస్టెంట్ కీర్తి. తర్వాత వచ్చిన కంటిస్టెంట్స్ కూడా అద్భుతమైన గానంతో అలరించారు. సెకండ్ ఎపిసోడ్‌లో తన వైబ్రెంట్ వోకల్స్‌తో జడ్జస్‌ని మైమరిపించిన అనిరుద్ సుస్వరం గోల్డెన్ మైక్‌నితో పాటు పెర్ఫార్మర్స్ ఆఫ్ అనిరుద్‌వీక్‌గా నిలిచాడు. అనిరుధ్ సుస్వరన్ ఇప్పటికే చావుకబురు చల్లగా సినిమాలో పాట పాడారు. తనను తాను నిరూపించుకోవడానికి తెలుగు ఐడల్‌కి వచ్చాడు. శ్రీధుతి.. గత సీజన్‌కు వచ్చింది కానీ ఎంపిక కాలేదు. ఆమె తండ్రి మరణం తనని కలిచివేసింది. తెలుగు ఇండియన్ ఐడల్‌షోలోకి రావాలనేది తన తండ్రి కల. ఇప్పుడా కలని నెరవేర్చడానికి షోలోకి వచ్చింది. ఆమె పాడిన తలచి తలచి పాట జడ్జస్‌ని మెప్పించింది. ఒక చిన్ని బాబు, తనసోదరితో కలిసి ఆడిషన్స్‌కివచ్చాడు. ఆ బాబుతో తమన్ సరదాగా మాట్లాడడంనవ్వులు పంచింది. అద్భుతమైన సింగిల్ ట్యాలెంట్‌తో పాటు కంటెస్టెంట్స్ జర్నీ ఆడియన్స్‌ని ఎమోషనల్‌గా కదిలించింది. జడ్జ్‌గా వున్న కార్తిక్, కంటెస్టెంట్స్‌తో వచ్చిన గెస్ట్‌లతో కలిసి పాడటం మరో హైలెట్‌గా నిలించింది. గోల్డెన్ మైక్‌లు గోల్డెన్ టిక్కెట్లు గెలుచుకోవడం అంత ఈజీ కాదని ఆడిషన్స్ చూస్తుంటే అర్థమౌతోంది.



# 'ఇట్లు..మీ సినిమా' ట్రైలర్ లాంచ్

లిటిల్ బేబీస్ క్రియేషన్స్ పతాకంపై నోరి నాగప్రసాద్ నిర్మాతగా, దర్శకుడు హరీష్ చావా రూపొందిస్తున్న చిత్రం 'ఇట్లు.. మీ సినిమా'. అభిరామ్, వెన్నెల, మనోహర్, పవన్, కృష్ణ, మంజుల హీరో హీరోయిన్లుగా, ప్రదీప్, అమ్మ రమేష్ ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. నలుగురు యువకులు తమకున్న ఫ్యాషన్‌తో, సినిమా రంగానికి వచ్చి వాళ్లు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటీ, వాళ్లు సినీ ఇండస్ట్రీలో సక్సెస్ అయ్యారా లేదా కథాంశంతో లవ్, రొమాన్స్, కామెడీ, సెంటిమెంట్ కలగలిసి ఈ చిత్రాన్ని రూపొందించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'ఇట్లు..మీ సినిమా' ఈ నెల 21న గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాత నాగబాల సురేష్ మాట్లాడుతూ, రెండు దశాబ్దాలుగా పైగా ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేసిన బాలరాజు 'ఇట్లు.. మీసినిమా' మూవీతో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా మారడం సంతోషంగా ఉంది. మంచి సినిమాకు చిన్నా పెద్దా తేడా లేదు. 'ఇట్లు.. మీ సినిమా' మూవీ విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, 'ఇట్లు..మీ సినిమా' కంటెంట్ చాలా బాగుంది. డైలాగ్స్, సాంగ్స్ ఆకట్టుకున్నాయి. ఈ సినిమా విజయం సాధిస్తుందని నమ్ముతున్నానని అన్నారు. దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ, 'ఇట్లు.. మీ సినిమా' దర్శకుడు హరీష్ చావా ప్రతిభావంతుడు. సినిమాను బాగా రూపొందించాడు. మేము ఏమాత్రం టైమ్ ఉన్నా చిన్న సినిమాకు సపోర్ట్ చేసేందుకు వస్తుంటాము. ఈ సినిమాను బ్లెస్ చేసేందుకు ఇంతమంది శ్రేయాభి లాషులు ఈవెంట్‌కు రావడం సంతోషంగా ఉంది. ఈ మధ్యకాలంలో ఇంత భారీ సంఖ్యలో వీక్షకులే హాజరైన ప్రెస్ మీట్ ఇదే అనుకుంటానని అన్నారు. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ, కొత్త ప్రొడ్యూసర్స్ ఇండస్ట్రీకి వచ్చి ఇక్కడ ఫిలింమేకింగ్ మీద అవగాహన లేకపోతుంటారు. అలా వచ్చేవారు ఎవరైనా అనుభవం ఉన్న సలహాలు తీసుకోండి. 'ఇట్లు.. మీ సినిమా' మూవీకి ఏ సపోర్ట్ కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నాం. సినిమా బాగుంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలు సాధిస్తాయి. ఈ సినిమా కూడా అలాగే సక్సెస్ కావాలని అన్నారు. దర్శకుడు సముద్ర మాట్లాడుతూ, మన తెలుగు సినిమాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న సమయం ఇది. హరీష్ చావా లాంటి దర్శకుడు రాజమౌళి అంత పేరు తెచ్చుకోవాలి అన్నారు. నిర్మాత టి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, 'ఇట్లు..మీ సినిమా' అనే పేరులోనే ఇది మన సినిమా అనే అర్థంఉంది. అంటే ఇండ్రస్ట్రీలోని వాళ్ల అందరి సినిమా అనుకోవాలి. దర్శకుడు హరీష్ చావా మొదటిచిత్రంతో సూపర్‌హిట్ అందుకోవాలని కోరుతున్నా అన్నారు. నిర్మాత సాయివెంకట్‌మాట్లాడుతూ, ట్రైలర్, టీజర్ బాగున్నాయి. తప్పకుండా ఈ చిత్రం విజయం సాధిస్తుంది అన్నారు. దర్శకుడు హరీష్ చావా మాట్లాడుతూ, 'ఇట్లు..మీ సినిమా' రూపొందించే క్రమంలో మొదటి నుంచి నాకు సపోర్ట్‌గా ఉన్నారు అన్నారు. నిర్మాత నోరి నాగప్రసాద్ మాట్లాడుతూ, మూవీ ట్రైలర్ లాంచ్‌కు అతిథులుగా వచ్చిన పెద్దలందరికీ కృతజ్ఞతలు. పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి వచ్చిన స్నేహితులు, సన్నిహితులకు థ్యాంక్స్ అన్నారు.



# అమెరికాను మించిన అణువేగం చైనా సొంతం



**వాషింగ్టన్, జూన్ 17:** అణువిద్యుత్ అభివృద్ధిలో చైనా మెరుపు వేగంతో దూసుకుపోతోందని అమెరికాకు చెందిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సంస్థ సోమవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. చైనా వేగానికి అమెరికా కనీసం 15 యేళ్ళ వెనకబడిపోయిందని వెల్లడించింది. ప్రస్తుతం చైనా వద్ద 27 అణు విద్యుత్తు రియాక్టర్ల నిర్మాణం వివిధ దశల్లో ఉందని పేర్కొంది. ఒక్కో దానిని పూర్తి చేయడానికి బీజింగ్ సగటున ఏడేళ్ల సమయం పడుతోందని తెలిపింది. ఫలితంగా చైనా ఆర్థిక వ్యవస్థ, ఈ రంగంలో సృజనాత్మక శక్తి పెరుగుదలకు ఇవి చాలా ఉపయోగపడతాయి. చైనాలోని ప్రభుత్వరంగ ఫైనాన్సింగ్ సంస్థలు కూడా అణువిద్యుత్తు రంగానికి కేవలం 1.4 శాతం వడ్డీకే రుణాలు ఇస్తున్నాయి. పశ్చిమదేశాలు ఇచ్చే అప్పులతో పోలిస్తే ఇవి చాలా చౌక. దీనికితోడు వివిధ ప్రభుత్వ సంస్థలు కూడా వీటికి అండగా నిలుస్తున్నాయి. దీంతో స్థానికంగా అణువిద్యుత్తు రంగంలో ఇప్పుడు డ్రాగన్ ప్రబల శక్తిగా ఎదిగింది. ఇప్పటికే బీజింగ్ పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ కార్ల విషయంలో అగ్రగామిగా నిలిచినట్లే. అణు విద్యుత్ లో కూడా వేగంగా దూసుకెళుతోంది. షిడో బేలో నిర్మించిన నాలుగో తరానికి చెందిన హైటెంపరేచర్ గ్యాస్ కూల్డ్ రియాక్టర్ గతేడాది ఆన్‌లైన్‌లోకి వచ్చింది. దీనిపై ది చైనా న్యూక్లియర్ ఎనర్జీ అసోసియేషన్ స్పందిస్తూ.. వీటిల్లో వినియోగించే 2,200 పరికరాలను పూర్తిగా దేశీయంగానే అభివృద్ధి చేసినట్లు పేర్కొంది. ప్రస్తుతం అమెరికా వద్దే అత్యధికంగా అణు రియాక్టర్లు ఉన్నాయి. కానీ, జోబైడెన్ సర్కారు పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు వీలుగా ఉద్గారాలు, శుద్ధ ఇంధనంపై దృష్టి పెట్టింది. అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో 2023-24 సంవత్సరాల్లో రెండు భారీ న్యూక్లియర్ ప్లాంట్లు ఆన్‌లైన్ అయ్యాయి. కానీ, వీటి నిర్మాణ సమయం, ఖర్చు అనుకున్న దానికంటే ఎక్కువగా ఉన్నాయి. దీంతోపాటు అమెరికా ఇంకా కొత్తగా అభివృద్ధి చేసిన అణు రియాక్టర్ల నిర్మాణాలు చేపట్టలేదు. ఓ యూనివర్సిటీలో నిర్మించాలనుకొన్న ల్యాబ్ ప్రాజెక్టును మూసేసింది. కాకపోతే అమెరికా ఈ రంగంపై పూర్తిస్థాయిలో దృష్టిపెడితే మాత్రం వేగంగానే చైనా కంటే ఎక్కువ అభివృద్ధి సాధించగలదని ఈ నివేదిక రాసిన స్టీఫెన్ ఎజెల్ వెల్లడించారు. మరోవైపు ఈ నివేదికపై అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీ ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు.

# సిఐడి ముందు హాజరైన యెడియూరప్ప

## బాలికలపై లైంగిక వేధింపుల ఆరోపణలు

**బెంగళూరు, జూన్ 17:** ఫోక్సో కేసు విచారణ నిమిత్తం కర్ణాటక మాజీ సీఎం యడియూరప్ప సోమవారం సీఐడీ అధికారుల ఎదుట హాజరయ్యారు.మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత బీఎస్ యడియూరప్ప ఓ బాలిక లైంగిక వేదింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర కలకం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణకు హాజరయ్యే సమయంలో ముందుస్తు నోటీసు లేకుండా ఆయనను అదుపులోకి తీసుకోవద్దని స్పష్టం చేసింది.అదే సమయంలో విచారణకు గైర్హాజరు కాకూడదని యడియూరప్పకు నోటీసులిచ్చింది. ఈ క్రమంలోనే నేడు



ఆయన సీఐడీ ఎదుట హాజరయ్యారు.

17 ఏళ్ల బాలికపై యడియూర్ప లైంగిక దాడికి పాల్పడినట్లు లోక్‌సభ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆరోపణ వచ్చిన సంగతి తెలిసిందే. మోసం కేసులో సాయం చేయాలంటూ బాధితురాలు,ఆమె తల్లి ఫిబ్రవరి 2న యడియూరప్పను కలిశారు. ఈ సమయంలో తన కుమార్తెను బీజేపీ నేత బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి బలవంతగా లైంగికదాడికి పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పోక్సో కేసు నమోదైంది. ఈ కేసుపై సీఐడీ దర్యాప్తు చేపట్టింది. ఆరోపణలు చేసిన బాధితురాలి తల్లి ఇటీవల ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోయారు. అయితే అంతకంటే ముందే బాధితురాలి తల్లివాంగ్మూలాలను సీఐడీ రికార్డు చేసినట్లు అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసిన తర్వాత యడియూర్ప వాయస్ శాంపిళ్లనుకూడా అధికారులు సేకరించగా..కాగా ఈ ఆరోపణలను మాజీ సీఓఎం ఖండించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తానని తెలిపారు.



## కన్హాన్ వంతెనపై ఆటో, బస్సు ఢీ

## ఇద్దరు జవాన్ల మృతి

**ముంబై, జూన్ 17:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆటో, బస్సు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు జవానులు మృతి చెందారు. ఆర్మీకి చెందిన ఆరుగురితోపాటు మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఆటోనుజ్జునుజ్జయింది. నాగ్‌పూర్‌లోని కన్హాన్ వంతెనపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో గాయపడిన ఆరుగురు సైనికులతో పాటు ఆటో డ్రైవర్‌కు చికిత్స కొనసాగుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదం సమయంలో ఆటోలో డ్రైవర్ సహా తొమ్మిది మంది ఉన్నారు. ఈ సైనిక సిబ్బంది కమతిలోని గార్డ్ రెజిమెంట్ సెంటర్‌కు చెందిన వారు. ఈ ప్రమాదంపై న్యూ కమతి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్..

## నలుగురు మావోయిస్టుల మృతి

**రాంచి, జూన్17:** జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సోమవారం ఉదయం సింగ్‌భూమ్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు



మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. టోంటో, గోయిల్‌కేరా ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలను టార్గెట్ చేస్తూ పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసు ఉన్నతాధికారి అమోల్ వి హోమ్‌కర్ తెలిపారు. అందులో ఒక మహిళా మావోయిస్టు ఉంది. మరో ఇద్దరు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. ఘటనా స్థలం నుంచి రైఫిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు చెప్పారు.ఇక రెండు రోజుల క్రితం చత్తీస్‌గఢ్‌లోని నారాయ ణపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోయిస్టులు ఒక స్పెషల్ టాస్క్‌ఫోర్స్ జవాల్ మృతి చెందారు.

## అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం..ఇద్దరు మృతి


**వాషింగ్టన్, జూన్ 17:**అమెరికాలో బానిసత్వం ముగింపును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వేడుకలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఓ ఆగంతుకుడు జరిపిన కాల్పుల్లో ఇద్దరు మరణించగా మరో 14 మంది గాయాల పాలయ్యారు. టెక్సాక్‌లో ఓల్డ్ సెట్లర్స్ పార్ట్ లో ఏర్పాటు చేసిన వేడుకలో ఈ ఘటన వెలుగు చూసింది. రెండు గ్రూపుల మధ్య గొడవలో ఓ అగంతుకుడు తుపాకీతో కాల్పులకు తెగబడ్డాడని పోలీసులు తెలిపారు. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలిస్తుండగా ఇద్దరు మరణించారని పేర్కొన్నారు. గాయపడ్డ వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మృతులు ఇదనదరు గొడవపడ్డ విషయాన్ని పేర్కొన్నానరు. కాల్పులకు తెగబడ్డ వ్యక్తి నల్లజాతీయుడని పేర్కొన్నారు. నిందితుడి వివరాలు తెలిపిన వారికి 5వేల రివార్డును కూడా ప్రకటించారు. బానిసత్వం ముగింపును ప్రతిఏటా జూన్ టీన్త్ పేరిట అమెరికాలో వేడుక నిర్వహిస్తారు.

# డ్రగ్స్ సేవించిన ఇద్దరి అరెస్టు

## పునరావాసంతో కోలుకున్న డ్రగ్స్ బానిసగా మారిన మహిళ

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్న తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టిఎస్ నాబ్) జంట నగరాలతో పాటు శివార్లలో వరుసగా పబ్‌లకు వెళుతున్న వారిపై నిఘా వుంచి అందులో 16 మంది అనుమానితులకు అదుపులోకి తీసుకుని వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి పాజిటివ్ రిపోర్టు వచ్చింది. వీరిలో ఒక యువకుడు పలు పబ్‌లలో డిజెగా వ్యవహరిస్తున్న సిద్దార్థ్ కాగా మరో యువకుడు అతని స్నేహితుడుగా తేలింది. జంట నగరాలలో పబ్‌లలో మాదకద్రవ్యాల వినియోగంపై కఠిన నిఘా వుండడం తెలిసిందే. ఈ విషయంలో ఆయా ప్రాంతాల పోలీసులతో పాటు టి.నాబ్ అధికారులు, సిటీ పోలీసు విభాగం పరిధిలోని నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విభాగం సిబ్బంది తరచూ దాడులు నిర్వహిస్తుండడం విదితమే. ఈ క్రమంలో టిఎస్.నాబ్ అధికారులు తరచూ పబ్‌లకు వెళుతున్న 16 మంది యువతీ యువకులను అదుపులోకి తీసుకుని వారికి డ్రగ్స్ పరీక్ష నిర్వహించారు. ఇందులో ఇద్దరు రెగ్యులర్‌గా డ్రగ్స్ సేవిస్తున్నట్లు తేలింది. వీరిలో డిజెగా వుంటున్న సిద్దార్థ్ ఎండిఎంఎ డ్రగ్స్‌ను చాలా కాలంగా తీసుకున్నట్లు తేలింది. ఇతని స్నేహితుడు కూడా ఎండిఎంఎ డ్రగ్స్ వాడుతున్నట్లు తేలింది. వీరిని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. కాగా మరో ఘటనలో ఇంతకు ముందు డ్రగ్స్‌కు బానిసగా మారిన ఓ మహిళ పోలీసుల కౌన్సిలింగ్ పునరావాసం కారణంగా పూర్తిగా కోలుకుంది. ఇదివరకు ఆమెకు పలు మార్లు పరీక్ష చేయగా పాజిటివ్‌గా వచ్చింది. వైద్యుల సమక్షంలో జరిగిన పునరావాసంతో ఆమె డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా వుండడంతో తాజాగా నిర్వహించిన పరీక్షలో నెగెటివ్‌గా వచ్చింది. దీనిపై స్పందించిన టిఎస్ నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా యువత మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలని కోరారు. మాదకద్రవ్యాలకు బానిసగా మారిన మహిళవైద్యుల పునరావాసంతో పూర్తిగా కోలుకుని సాధారణ జీవితం గడుపుతుండడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థుల బ్యాగులు తప్పనిసరిగా తనిఖీ చేయాలి...యాంటి డ్రగ్స్ కమిటీలు చురుకుగా వ్యవహరించాలి: టిఎస్ నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా ఆదేశం**



రాష్ట్రంలో వేసవి సెలవుల తరువాత విద్యా సంస్థలు తిరిగి ప్రారంభం అయినందున పాఠశాలలు, కాలేజిలకు వెళుతున్న విద్యార్థుల బ్యాగులను నిర్వాహకులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని టిఎస్ నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి మొహమాటం వుండకూడదని ఆయన తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడు ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ పాఠశాలలు, కాలేజిలలో కొంతకాలంగా డ్రగ్స్ మహమ్మారి వెర్రితలలు వేస్తుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తురీత్యా ఇది ఎంతమాత్రం మంచిది కాదని ఆయన వెల్లడించారు. పాఠశాలలు, కాలేజిలను డ్రగ్స్ స్మగ్లర్లు టార్గెట్ చేయడంపై కఠినంగా వుండాలని ఆయన కోరారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ సరఫరాదారులను ఏరిపారేయాలని, ఇదే సమయంలో విద్యార్థులు వీటికి బానిసలుగా మారకుండా చూడాలని ఆయన కోరారు. చాలా మంది విద్యార్థులు డ్రగ్స్‌తో పాటు ఈ సిగరెట్లు, మద్యానికి బానిసలుగా మారారని, వారి బ్యాగులను తరచూ తనిఖీ చేయడం ద్వారా విద్యార్థులను వాటికి దూరం చేయవచ్చని, అవసరం అయితే పునరావాసం ఇవ్వాలని ఆయన కోరారు. ఇక విద్యా సంస్థల్లో యాంటి డ్రగ్స్ కమిటీలు మరింత చురుకుగా వ్యవహరించాలని సందీప్ శాండిల్యా కోరారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాలకట్టడి మరింత పక్కాగా వుండేందుకు నిర్వాహకులు విశ్రాంత పోలీసు అధికారులను ఇందుకోసం నియమించుకుని, వారి సేవలను వాడుకోవాలని ఆయన కోరారు. ఈ విషయంలో టిఎస్ నాబ్ ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు సిద్ధంగా వుందని ఆయన తెలిపారు.

# జమ్ముకాశ్మీర్ ఎన్నికల బిజెపి ఇన్‌చార్జ్‌గా కిషన్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్17:** త్వరలో ఎన్నికలు జరగనున్న జమ్ముకశ్మీర్, హరియాణా,మహారాష్ట్ర,జార్కండ్‌లకు బిజెపి ఇన్‌చార్జ్‌లను నియమించింది. ఇన్‌చార్జీలతో పాటు కో ఇన్‌చార్జీలను బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ నియమిచింది. దీనిలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి జమ్ముకశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించింది. అలాగే హరియాణకు ఇన్‌చార్జ్‌గా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,కో ఇన్‌చార్జ్‌గా బిప్లవ్ కుమార్ దేవ (ఎంపీ,మాజీ ముఖ్యమంత్రి)ను నియమించింది. మహారాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జీగా కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్, కో ఇన్‌చార్జీగా అశ్విని వైష్ణవ్(కేంద్రమంత్రి)లను నియమించారు. జర్కాండ్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కో ఇన్‌చార్జీగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వాశర్మలను నియమిస్తూ బిజెపి అధిష్ఠానం ప్రకటించింది.

# ఫిలిప్పీన్స్ నౌకను ఢీకొన్న చైనా కోస్ట్‌గార్డ్ ఓడ




**మనీలా, జూన్ 17:** చైనా కోస్టు గార్డ్ చట్టంలోని ఓ వివాదాస్పద నిబంధన అమల్లోకి వచ్చిన రెండ్రోజుల్లోనే దక్షిణ చైనా సముద్రంలో ఉద్రిక్తలు భగ్గుమన్నాయి. దక్షిణ చైనా సముద్రంలో మరో సారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. చైనాకు చెందిన కోస్ట్‌గార్డ్ నౌక ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ సరకు రవాణా ఓడను ఢీకొంది. సోమవారం ఉదయం స్ప్రాట్లీ దీవుల వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. దీనికి బాధ్యత ఫిలిప్పీన్స్ నౌకదే అంటూ బీజింగ్ ఆరోపించింది. 'ఫిలిప్పీన్స్ సరకు రవాణా నౌకను ఎన్నిసార్లు హెచ్చరించినా వినలేదు. అది మా ఓడ వైపు దూసుకొచ్చి ఢీకొంది. దీంతో చట్టప్రకారం మా నౌక దానిపై నియంత్రణ సాధించింది. ఫిలిప్పీన్స్ ఓడ మా రెన్ రీఫ్ వైపు అక్రమంగా వెళుతోంద్ది అని ఆరోపించింది. మరోవైపు ఫిలిప్పీన్స్ మాత్రం ఈ వ్యవహారంలో చైనా నావికుల అమానవీయంగా ప్రవర్తించారని ఆరోపించింది. ఇక దేశాధ్యక్షుడు ఎఫ్. మార్కోస్ మాట్లాడుతూ చైనా అమల్లోకి తెచ్చిన సరికొత్త కోస్ట్‌గార్డ్ చట్టం భయం కరమైందని అభివర్ణించారు. ఇవి పొరుగుదేశాలకు ఆందోళన కలిగిస్తున్నారు. సెకండ్ థామస్ షోల్ వద్ద ఉన్న తమ గస్తీ బృందానికి ఫిలిప్పీన్స్ నౌక నిత్యావసరాలు సరఫరా చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకొంది.ఓ వైపు దక్షిణ చైనా సముద్రంపై పొరుగుదేశాలతో వివాదాలు నడుస్తున్న సమయంలో చైనా కోస్టుగార్డు చట్టంలో సరికొత్త నిబంధనను అమల్లోకి తెచ్చింది. దీనిప్రకారం తన జల సరిహద్దులను అతిక్రమించిన విదేశీయుల బీజింగ్ బలగాలు 30నుంచి 60రోజుల పాటు నిర్బంధించే అవకాశాన్ని కల్పించింది. ఈ నేపథ్యంలో దక్షిణ, తూర్పు చైనా సముద్రాలు తనవేనని బీజింగ్ వాదిస్తోంది. ఇప్పుడు వాటిల్లోకి వచ్చే సమీప దేశాల సిబ్బందిని బంధించేందుకుచైనా కోస్టుగార్డ్‌కు స్వేచ్ఛనిచ్చినట్లైయింది. తాజాగా ఈ చట్టం అమల్లోకి రాగానే ఫిలిప్పీన్స్ నౌకను ఢీ కొట్టడం గమనార్హం. ఇప్పటికే ఈ సముద్రంలో గస్తీ కాస్తున్న చైనా నౌలు తరచూ ఇతర ఓడలపై జలఫిరంగులను ప్రయోగించడం వంటి ఘటనలకు పాల్పడుతున్నాయి. పలుమార్లు ఫిలిప్పీన్స్ షిప్‌లు వీటికి బాధితులుగా మిగిలాయి.

# స్టేజిపై స్తంభించిన బైడెన్..

## సాయం చేసి పక్కకు తీసుకు వెళ్లిన ఒబామా.. ఎన్నికల వేళ ఆసక్తికరంగా అధ్యక్షుడి ప్రవర్తన



**వాషింగ్టన్, జూన్ 17:**అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రవర్తన ఆసక్తికరంగా మారింది. గత కొంత కాలంగా మతిమరుపు, తడబాట్లతో హెడ్ లైన్స్‌లోకెక్కిన యూఎస్ అధ్యక్షుడు, ఇప్పుడు తన విచిత్ర ప్రవర్తనతో మరోసారి వార్తల్లో నిలిచారు. తాజాగా ఓ స్టేజ్‌పై విగ్రహంలా నిల్చుండిపోయారు. ఇది గమనించిన మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా బైడెన్ చెయ్యి పట్టుకుని అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. లాస్‌ఏంజెల్స్‌లో జరిగిన ఫండ్ రైజింగ్ క్యాంపెయిన్‌లో ఈ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పీకాక్ థియేటర్‌లో అర్ధరాత్రి జిమ్మి కిమ్మెల్‌తో 45 నిమిషాల పాటు సరదాగా ఇంటర్వ్యూ జరిగింది. అనంతరం స్టేజ్‌పై ఉన్న బైడెన్, ఒబామా అక్కడున్న వారికి అభివాదం చేస్తూ కనిపించారు. ఆ సమయంలో బైడెన్ దాదాపు 10 సెకన్లపాటు నిశ్చలంగా నిల్చుండిపోయారు. ఆయనలో ఎలాంటి చలనం లేకపోవడాన్ని గమనించిన బరాక్ ఒబామా బైడెన్ చెయ్యి పట్టుకుని అక్కడి నుంచి నడిపించుకుని తీసుకెళ్లిపోయారు. ఈ దృశ్యాలు అక్కడున్న కెమెరాకు చిక్కాయి. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ బైడెన్ ప్రవర్తన ఆసక్తికరంగా మారింది. కాగా, ఇటీవలె బైడెన్ ప్రవర్తనకు సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలి సిందే. గత వారం ఇటలీలో జరిగిన జీ7 సమావేశాల్లో పాల్గొనేందుకు వెళ్లిన బైడెన్ అక్కడ గమ్మత్తుగా ప్రవర్తించారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఓ స్టేజ్‌పై కలిసేందుకు వెళ్లిన ఆయన ఆ నేతను హగ్ చేసుకున్న తర్వాత చేతిని ఎత్తి సెల్యూట్ చేశారు. ఆ తర్వాత నెమ్మదిగా స్టేజ్ మీద నుంచి వెళ్లిపోయారు. కన్ఫ్యూజన్‌లో ఉన్న బైడెన్ ఇటలీ ప్రధానికి సెల్యూట్ ఎందుకు చేశారో అర్థం కాకుండా ఉంది. ఇక మరోవీడియోలో బైడెన్ ఎంత గందరగోళానికి గురవుతున్నారో స్పష్టమైంది. జీ7 సమావేశాలకు హాజరైన నేతలు అంతా ఒక దగ్గర ఉండగా, ఆ గుంపు నుంచి బైడెన్ ఒక్కడే మరో వైపు వెళ్లిపోయారు. కొన్ని ఫీట్ల దూరం వెళ్లిన తర్వాత ఆయన ఎవరూ లేని దిశకు థమ్స్ అప్ చూపించారు. మనుషులు లేని దిక్కుకు వెళ్లి బైడెన్ ఎందుకు అలా చేశారో ఎవరికీ తెలియడం లేదు. కానీ ఆ సమయంలో ఇటలీ ప్రధాని మెలానీ త్వరగా తేరుకుని బైడెన్ వద్దకు వెళ్లి ఆయన్ను గ్రూప్ నేతలకు దగ్గరకు తీసుకువచ్చారు. ఆ తర్వాత ఆ గ్రూప్ ఫొటోలకు ఫోజు ఇచ్చారు. జో బైడెన్ ఆరోగ్యంపై రకరకాల విమర్శలు వస్తున్నాయి. ఇటీవల శ్వేతసౌధంలో మ్యూజికల్ పర్ఫార్మెన్స్ జరుగుతున్న సమయంలో బైడెన్ ఎటూ కదలకుండా చలనం లేని రీతిలో నిలుచుండిపోయారు. దీన్ని రిపబ్లికన్లు తప్పుపట్టారు. ఆ సమయంలో ఆయన పక్కనే ఉన్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, ఆమె భర్త డ్యాన్స్ చేస్తూ కనిపించారు. బైడెన్ మాత్రం తదేకంగా చూస్తూ ఉండిపోయారు. అధ్యక్షుడి నడక కూడా కాస్త మారినట్లుగా వీడియోల్లో స్పష్టమవుతోంది. దీంతో ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. వయసు సంబంధిత సమస్యలతో బైడెన్ బాధపడుతున్నట్లుగా కూడా తెలుస్తోంది. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్‌లో జ్ఞాపకశక్తి లోపాలను గుర్తించినట్లు గతంలో ఓ నివేదిక విడుదలైన విషయం తెలిసిందే. అధ్యక్షుడి జ్ఞాపకశక్తి చాలా మసకగా మబ్బుగా ఉందని నివేదిక పేర్కొంది. జీవితంలో కీలక సంఘటలను కూడా ఆయన గుర్తుకు తెచ్చుకోలేకపోయారని తెలిపింది. కుమారుడు బ్యూబైడెన్ ఎప్పుడు చనిపోయారనే విషయం కూడా అధ్యక్షుడికి గుర్తుకు రాలేదని పేర్కొంది. అయితే ఈ నివేదికను అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు.

# గాలిలో దీపంలా రైలు ప్రయాణాలు

## నిన్నటి వరకు మానవ తప్పిదాలు, నేడు సిగ్నలింగ్ వైఫల్యం

## గత జూన్‌లో ఒడిశాలో ఘోర ప్రమాదం

## తాజాగా డార్జిలింగ్‌లో అదే తరహా రైలు ప్రమాదం



**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో సోమవారం నాడు జరిగిన రైలు దుర్ఘటన రైల్వేలో భద్రతను మరోసారి ప్రశ్నార్థకం చే సింది. గత ఏడాది ఇదే జూన్ నెలలో ఒడిషాలోని బలాసోర్ జిల్లా బహనాగ్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 400 మందికి పైగా ప్రయాణీకులు మృత్యువాత పడిన ఘటన ఇంకా మరువక ముందే నేడు తూర్పు రైల్వే పరిధిలో కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి వచ్చిన గూడ్స్ రైలు ఢీకొన్న ఘటనలో 15 మంది మరణించగా వంద మంది వరకు గాయపడడం గమనార్హం. రెండు ఘటనలకు రైల్వేలో వున్న ఆటోమెటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ విఫలం కావడం కారణమని విచారణాధికారులు చెబుతున్నారు. బహనాగ దుర్ఘటనతో పోలిస్తే డార్జిలింగ్ ప్రమాదం తీవ్రత తక్కువే అయినా ఘటనా స్థలంలో రైలు బోగీలు గాలిలో వేలాడుతున్న తీరుమాత్రం భిన్నంగా వుంది.

రైలు ప్రయాణం గాలిలో దీపంలా మారిందని బహనాగ్ దుర్ఘటన మరోసారి తేల్చింది. ఇటీవల కాలంలో రైల్వే శాఖలో భద్రతకు పెద్దపీట వేయడంతో పాటు అనేక చర్యలు చేబట్టిన తరువాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని గణాంకాలు చెబుతున్నా అనేక సందర్భాలలో మానవ తప్పిదాల వల్ల దుర్ఘటనలు జరగడం తెలిసిందే. ఐదేళ్ల క్రితం కాచిగూడ స్టేషన్‌లో ఎంఎంటిఎస్ రైలు ఎదురుగా వస్తున్న ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును ఢీకొనడం, అంతకు ముందు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన పలు ప్రమాదాలు ఇదేరీతిన జరగడం గమనార్హం. రైల్వేలో ప్రమాదాలు తగ్గినట్లు అధికారులు అధికారులు చెబుతున్నా గత ఏడాది ఒడిషాలోని బహనాగలో జరిగిన దుర్ఘటన రైల్వేలో భద్రత అంతా డొల్లగా వుందని తేటతెల్లం చేసింది. బహనాగ్ దుర్ఘటనకు సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం వుందని తేలగా ఇదే సమయంలో ఇక్కడి సిబ్బంది నిర్లక్ష్యం కూ డా వుందని తేలడం గమనార్హం. అప్పటి ఘటనలో 400 మందికి పైగా ప్రయాణీకులు మరణించగా వెయ్యి మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అనేక మందిని ఇ ప్పటికీ గుర్తించలేక పోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. బహనాగ దుర్ఘటన తరువాత కూడా దేశ వ్యాప్తంగా అనేక రైలు ప్రమాదాలు జరిగాయి. తెలుగు రాష్ట్రాలోనూ కొ న్ని వెలుగు చూశాయి. ఈ ఘటనల్లో పదుల సంఖ్యలో ప్రయాణీకులు మరణించగా వందల సంఖ్యలో గాయపడ్డారు. వీటికి సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలు కారణంగా చెబుతున్నారు. రైల్వేలో ఇటీవల కాలంలో సిగ్నలింగ్ వ్యవస్థ అంతా ఆటోమేటిక్‌గా మారింది. గతంలో మాన్యువల్‌గా వున్నదానిని ఆటోమేటిక్‌గా మార్చి సమయ పాలనను పెంచారు. అంతవరకు బాగానే వున్నా ఆటోమేటిక్‌గా మారిన సిగ్నలింగ్ వ్యవస్థను నిపుణులైన వారు నిత్యం పర్యవేక్షించాల్సిన అవసరం వుండగా చాలాచోట్ల కాంట్రాక్ట్ పద్దతిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకుంటున్నారని విమర్శలు వున్నాయి. ఈ విషయమై ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. లక్ష ల సంఖ్యలో ప్రయాణీకుల ప్రాణాలతో కూడిన విషయంలో రైల్వే శాఖ నాణ్యమైన నిపుణులకు బదులు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించడం సరైంది కాదని వారంటున్నారు. రైల్వేలో పదవీ విరమణ చేసిన నిపుణుల స్థానంలో కొత్తవారిని నియమించుకునే బదులు కాంట్రాక్ట్ పద్దతిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమిం చడం కొంతకాలంగా కొనసాగుతుండడం కూడా ప్రమాదాలు పెరిగేందుకు ఆస్కారం కలిగిస్తోందని ఉద్యోగ సంఘాలు విమర్శించసాగాయి. రైల్వేలో సిగ్నలింగ్ వ్యవస్థ ఆటోమేటిక్‌గా మార్చడం మంచిదే అయినా ఇదే సమయంలో ఈ వ్యవస్థ నిపుణులైన అధికారుల పర్యవేక్షణలో నిరంతరం వుండాల్సిన అవసరం కూడా వుందని ఉద్యోగ సంఘాల నేతలంటున్నారు. సిగ్నలింగ్ వ్యవస్థ అంటే రైళ్ల ముందుకు వెళ్లేందుకు, ఆగేందుకు మాత్రమే కాదని, రైళ్లన్నీ సవ్యంగా రాకపోకలు సాగించేందుకు అనే విషయాన్ని అధికారులు మరచిపోకూడదని వారు చెబుతున్నారు. సిగ్నలింగ్ వ్యవస్థను నిపుణులైన వారు పర్యవేక్షించకుంటే ఏం జరుగుతుందో? బహనాగ్ దుర్ఘటన తేటతెల్లం చేసిందని, దీని తరువాత కూడా అధికారులు కళ్లు తెరవక పోవడంతో ఎపిలో ఒకటి, తాజాగా డార్జిలింగ్‌లో ఇంకో ప్రమాదం జరిగిందని వారంటున్నారు. సిగ్నలింగ్ వ్యవస్థ ఆటోమేటిక్‌గా మారిపోయిన తరువాత అనేకచోట్ల లోపాలు తలెత్తినా దీనిపై ఎవరూ నోరుమెదడం లేదని వారంటున్నారు.

**వానాకాలం ప్రమాదాలపై అప్రమత్తత అవసరం**

ఇదిలావుండగా రైల్వే శాఖకు వానా కాలం గడ్డు కాలంగా చెప్పాలి. ఈ సమయంలో వానల వల్ల కాలువలు, చెరువులుపొంగి రైలు పట్టాల మీదుగా వరదనీరు ప్రవహించి అనేకచోట్ల పట్టాల కింద మట్టి, కంకర కొట్టుకుపోవడం జరుగుతుంటుంది. ఇటువంటి సమయలో అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుంటుంది. 2003లో ఉమ్మడి నల్లగొండజిల్లా వలిగొండ వద్ద డెల్టా ప్యాసింజర్ రైలు వరదల కారణంగా పట్టాలు తప్పడంతో వంద మందికిపైగా ప్రయాణీకులు మరణించారు. ఈ నేపథ్యంలో డార్జిలింగ్ దుర్ఘటన తరువాత రాబోయే వానాకాలంలో ప్రమాదాల నివారణకు రైల్వేశాఖ ఎటువంటి చర్యలు తీసుకుంటుందో? చూడాల్సి ఉంది.

# అజిత్ ధోవల్‌తో అమెరికా ఎన్‌ఎస్‌ఎ భేటీ



**న్యూఢిల్లీ, జూన్ 17:** జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌తో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివన్ సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. పరస్పర ప్రయోజనాలతో ముడిపడిన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై భారత్, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం గురించి ఇరువురు చర్చించారు. ఇరు దేశాలకు చెందిన వివిధ విభాగాల ప్రతినిధి బృందాలతోనూ ఎన్‌ఎస్‌ఎలు చర్చించనున్నారు. ఇక సిఐఐ ఆధ్వర్యంలో మంగళవారం జరిగే ఇండియా, యూఎస్ ఐసిఇటీ రౌండ్ టేబుల్ భేటీలోనూ వీరు పాల్గొననున్నారు. ఈ సమావేశానికి పరిశ్రమ ప్రముఖులు, వ్యాపార దిగ్గజాలు, సిఇఒలు హాజరు కానున్నారు.

18-6p6exHMNWJQE.qxd:18-6p6exHMNWJQE.qxd 01/01/01 7:47 AM Page 1



# జగన్ క్యాంపు కార్యాలయం వద్ద ఆంక్షల తొలగింపు ఆ దారిలో సామాన్య ప్రజలకు అవకాశం

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి జగన్ క్యాంపు కార్యాలయం ముందు ఉన్న రోడ్డుపై ఇన్నాళ్ళు కొనసాగిన ఆంక్షలు తొలిగించారు. సాధారణ ప్రజలతో పాటు అన్ని రకాల వాహనాల రాకపోకలకు ఆ రోడ్లో అనుమతినిస్తున్నారు. గతంలో రోడ్లుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన బారికేడ్లను సిబ్బంది తొలిగించారు.దీంతో ఉండవల్లి నుంచి మంగళగిరి వెళ్ళేందుకు రహదార అందుబాటులోకి వచ్చింది. 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ ఈ ఇంటి నిర్మాణం చేపట్టారు.తాడేపల్లికి చెందిన వైకాంగ్రెస్ పార్టీకి చెందిన రైతు నుంచి భూమిని కొనుగోలు చేసి ఇల్లు కట్టారు. జగన్ ఇంటి పక్కనే భారీ విల్లాలను పలువురు నిర్మించుకున్నారు.2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి రాజధానిగా ఎంపిక చేసారు. తాడేపల్లి, ఉండవల్లి మా ర్గంలో నివాసాలకు భారీ డిమాండ్ పెరిగింది. 2019 ఎన్నికల్లో వైకాం గ్రెస్ అదికారం సాధించిన తరువాత వైఎస్ జగన్ తన ఇంటినే క్యాంపు కార్యాలయంగా మార్చుకున్నారు.దీంతో అప్పటి నుంచి సాధారణ ప్రజలకు ఆ రోడ్డులో ఆంక్షలు మొదల య్యాయి, ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రావడంతో ఈ



తాడేపల్లిలో జగన్ కార్యాలయం ఎదుటి రోడ్డు ఇన్‌సెట్ జగన్

దారిలో ఆంక్షలు తొలిం చారు. ఆంక్షలు అమలు లో ఉన్న దశలో ఈ రోడ్డులో వాక్‌బుల్ డిస్టెన్(కాలినడకన) గమ్యం చేరడానికి అవకాశం ఉన్న వారు పలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. మాజీ సీఎం జగన్ నివాసం నుంచి వెళ్ళకుండాను పోలీసులు కట్టడి చేసారు కృష్ణా పశ్చిమ డెల్టా కాలువ కట్టరోడ్డు, కట్ట దిగువనున్న మార్గాలపై రాకపోకలు నిలిపివేసారు. ఆయా మార్గాల్లో వెళ్ళేవారు 1.5 కిలో మీటర్లు అదనంగా తిరగాల్సి వచ్చేది. ఆయా ప్రాంతాల వాసులు పడుతున్న ఇబ్బందులపై స్పందించిన చంద్రబాబు ప్రభుత్వం ఈ మార్గంలో రహదారికి రెండు వూపవులా పోలీసు పోస్టులు ఉంచి మార్గంలోని బారికేడ్లు తొలిగింపజేసింది. రహదారికి రెండు వైపులా పోలీసు చెక్ పోస్టులు ఉంచి,కాపోకలకు అనుమతిని ఇచ్చింది.

# ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చిన ఘనత జగన్‌దే

## రుయా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**తిరుపతి హెల్త్, జూన్ 17, ప్రభాతవార్త** ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చిన ఘనత జగన్‌కే దక్కుతుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన తిరుపతి రుయా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొట్టమొదటి సారిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేవ్వర స్వామి వారిని అనుగ్రహం కోసం తిరుమలకు కుటుంబ సమేతంగా విచ్చేశారు. అనంతరం అత్యవసర విభాగ వార్డును ఆకస్మిక తనిఖీల్లో భాగంగా వైద్య చికిత్స కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులను అక్కడ అందుతున్న వైద్యం గురించి, వైద్యులు వైద్యం అందిస్తున్న తీరును, నర్సింగ్ సిబ్బంది నాలుగో తరగతి సిబ్బంది వలన ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా, మెరుగైన వైద్యం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపి విభాగమునకు వెళ్లి ఓపి చీటీలు పొందే దగ్గర ఏవైనా సాంకేతిక ఇబ్బందులు కలుగుతున్నాయా అక్కడ క్యూలైన్‌లో వున్న రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వైద్యం కోసం అక్కడికి వచ్చిన రోగులు రుయా ఆసుపత్రి నందు మెరుగైన వైద్యం అందుతున్నదని, వారికి కావాల్సిన మందులు కూడా విరివిగా, అందుబాటులో ఉన్నాయని రోగులు, ప్రజలు మంత్రికి సంతోషపూర్వకంగా తెలిపారు. ఈ ఎన్‌డిఏ ప్రభుత్వంలో ఇప్పుడు మాకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలకు చెందిన మందులు కూడా అందుబాటులో



రిపోర్టును పరిశీలిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ఉన్నాయని తెలిపారు. జనరల్ మెడిసిన్ విభాగమునకు వెళ్లి ఇన్‌పేషంట్ రోగి వారి సహాయకులను ఇక్కడ అందుతున్న వైద్యం గురించి, కొద్దిసేపు వార్డు లోపలికి వెళ్లి వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్లు ఉన్న సిబ్బంది, ఇక్కడ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, చిరునవ్వుతో మమ్మల్ని పలకరించి, మెరుగైన వైద్యం అందిస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రుయా సూపరింటెండెంట్ సమావేశ మందిరంలో మంత్రి కొద్ది సేపు వైద్యులతో ఎస్‌వి వైద్య కళాశాల ఆదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్, డిప్యూటీ సూపర్నెంట్ డాక్టర్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరితో కొద్దిసేపు రుయా ఆసుపత్రి అభివృద్ధి గురించి చేయాల్సిన పనుల గురించి తెలుసుకున్నారు.

# చంద్రబాబు 4వసారి ప్రమాణం చేసిన సందర్భంగా అభినందనల వెల్లువ

## -కాలిఫోర్నియా ఫ్రీమోంట్ నగరంలోని సెంట్రల్ పార్క్‌లో 'కూటమి' నేతల సంబరాలు



టిడిపి సెలబ్ ఇన్ యుఎస్, టిడిపి సెలబ్ ఇన్ యుఎస్

**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి కలిసి వైఎస్సార్సీపై అఖండ విజయం సాధించి.. నారా చంద్రబాబునాయుడు సిఎంగా నాలుగోసారి ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో అమెరికాలో టిఏరియాకు చెందిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ అభిమానులు, టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. తాజాగా ఆదివారం సాయంత్రం కాలిఫోర్నియా రాష్ట్రంలో ఫ్రీమోంట్ నగరంలోని సెంట్రల్ పార్క్ ఈసంబరాలకు వేదికైంది. ఎన్నారై టిడిపి అధ్యక్షుడు కోమటి జయరాం పర్యవేక్షణలో స్థానిక ఎన్నారై టిడిపి ప్రముఖులైన కోగంటి వెంకట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో వైభవంగా జరిగింది. 900కిపైగా ప్రవాసాంధ్రులు ఈ వేడుకల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్‌ను చంద్రబాబు తీర్చిదిద్దగలరన్న ఆకాంక్షను వెలిబుచ్చారు. మహిళలు, చిన్నారులు ఈసంబరాల్లో పెద్దఎత్తున పాల్గొన్నారు. తొలుత ఫ్రీమోంట్‌లోని హాప్కిన్స్ స్కూల్ నుంచి 250కిపైగా కార్లతో ర్యాలీగా సమావేశ మందిరానికి మూడు పార్టీల అభిమానులు చేరుకున్నారు. 4 గంటలకుపైగా వివిధ కార్యక్రమాలు నిర్వహించిన చంద్రబాబు అనుభవం, దక్షత, పవన్‌కళ్యాణ్ నిబద్ధత, ప్రధాని మోడీ నేతృత్వం ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్‌కు అత్యంత అవసరమని నినదించారు. ఎన్నారై తెలుగుదేశం అధ్యక్షుడు కోమటి జయరాం, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, బిజెపి ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి ఈవిజయోత్సాహాన్ని ఉద్దేశించి వీడియోల్‌కాల్ ద్వారా ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లో విధ్వంసకరమైన ప్రజావ్యతిరేక పాలనను అంతమొందించటంలో టిడిపి ఎన్నారై విభాగం కీలకపాత్ర పోషించటం హర్షణీయమని అన్నారు. ఈవిజయం అందరిదీ అని, రాష్ట్రాభివృద్ధి, యువత భవిష్యత్, ప్రజా సంక్షేమమే చంద్రబాబుకు ముఖ్యమని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న పోరాటంలో ఎన్నారైలు మరింత పాత్ర పోషించుదాం అన్నారు.

# మంత్రి సవితతో కురుబ సంఘం నేతలు భేటీ

**అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర కురుబ సంఘం కార్యవర్గం విజయవాడలో బిసి సంక్షేమము టెక్ట్స్ టైల్స్ శాఖ జోలి శాఖ మంత్రి సవితమ్మని విజయవాడలోని స్వగృహంలోరాష్ట్రం అధ్యక్షులు భోరంపల్లి ఆంజినేయులు ఎన్నికల కమిటీ అధ్యక్షులు ఈశ్వరయ్య గౌరవాధ్యక్షులు వీకోట నాగభూషణ వర్కింగ్‌ప్రెసిడెంట్ అడ్వకేట్ మురళీమోహన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మదనపల్లిరెడ్డి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి శేఖర్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మొదలైన వారితోపాటు ఇతర కార్యవర్గ సభ్యులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో కురుబలు దాదాపు 30 లక్షల జనాభా ఉ న్నామని మా జనాభాను గుర్తించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు 2024మేలో జరిగిన ఎన్నికల్లో హిందూపురంపార్లమెంట్ స్థానాన్ని బికె.పార్థసారధికి కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని పంచలింగాల నాగరాజుకి పెనుకొండ ఎమ్మెల్యే స్థానాన్ని సవితమ్మకి కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కురుబలంతా తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటామని తెలియజేశారు. అంతేకాక డిసెంబర్ 30వ తేదీ కుప్పం నియోజకవర్గంలో కురుబ సమ్మేళనానికి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో కురుబలకు ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని టిటిడి బోర్డు మెంబర్‌ను ఒక కార్పోరేషన్ చైర్మన్‌ను, కురువ కార్పోరేషన్ చైర్మన్‌ను అవకాశంకల్పిస్తామని, అంతేకాక తిరుమలలో శ్రీశ్రీశ్రీ భక్త కనకదాస పీఠాన్ని ఏర్పాటు చేయడానికి స్థలం ఇస్తామని హామీ ఇచ్చినారని ప్రస్తుతం ఈ హామీలు దయచేసి మాకు అవకాశం కల్పించాలని రాష్ట్ర కురుబ సంఘం కార్యవర్గం మనవి చేసుకుంటామని తెలియజేశారు. అంతేకాక భవిష్యత్తులో జరిగే నామినేటెడ్ పోస్టులను స్థానిక సంస్థల



మంత్రి సవితతో మాట్లాడుతున్న కురుబ సంఘం నేతలు

ఎన్నికల్లోను కురుబ వాటా కురువలకు కేటాయించాలని మనవి చేసుకుంటున్నామని రాష్ట్ర కమిటీ తెలిపింది. అంతేకాక జూన్ ఆఖరులో మంత్రి సవితకి ఎంపి బికె.పార్థసారధికి కర్నూలు ఎంపి పంచలింగాల నాగరాజుకి సన్మానం ఏర్పాటు చేస్తున్నామని ఈ సన్మాన కార్యక్రమానికి కురుబలంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ పునరుద్ధరించాలి

**విజయవాడ, జూన్ 17, పభాత'వార్త':** ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ జాతీయాధ్యక్షులు డా బీమారావు యశ్వంత్ అంబేద్కర్ అన్నారు. వెనుకబడ్డ, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన నిబంధనలు, రక్షణలు భారతరాజ్యాంగంలో కల్పించిన బిఆర్ అంబేద్కర్‌ను కొనియాడారు. ఏపిలో నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ రాజ్యాంగం ఆధారంగా ఈ వర్గాలకు చెందిన ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర పరిధిలోని శాస్త్ర, ఆర్థిక, రాజకీయ, విద్యా, సాంస్కృతిక, సేవల రంగంలో రక్షణగా నిలిచాయన్నారు. దేశవిదేశాల్లోని అన్ని రకాల ప్రభుత్వ స్కాలర్‌షిప్‌ల పునరుద్ధరణ, అమలు కోసం ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనార్టీల కోసం ఆదాయ స్లాబ్ తప్పనిసరిగా పెంచాలన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో బుద్దిస్ట్ కాన్సెప్ట్ స్కూళ్ళు, విహారాల కోసం ఐదెకరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బౌద్దులకు శ్మశాన వాటిక కేటాయించాలని, బౌద్ధం తీసుకున్నవారిని అధికారికంగా గుర్తించి వారికి కులధ్రువీకరణ పత్రాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్రాధ్యక్షులు డా చెన్నకేశవులు, బిఎస్ఐ, ఎస్ఎస్‌డి అధ్యక్షులు బేతాళ సుదర్శనం,

భారతీయ బౌద్ధ మహాసభ జాతీయ కార్యదర్శి మనోజ్‌చంద్రకాంత్, నూతలపాటి జగదీశ్, ఏవి స్వామి, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, సమతా సైనిక్‌దళ్, ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి, మైనార్టీస్ ఫెడరేషన్, బహుజన చాంబర్ ఆఫ్ కామర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# వైఎస్సార్సీ నేతలు మా భూములను లాక్కున్నారు

## 'ప్రజాదర్బార్'కు వినతుల వెల్లువ: న్యాయం చేయాలంటూ ఫిర్యాదు -నేనున్నానంటూ ప్రజలకు మంత్రి లోకేష్ హామీ

**అమరావతి, జూన్ 17, ప్రభాతవార్త ప్రనిద:** మంగళగిరి ప్రజల కోసం మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు ఉండవల్లిలోని నివాసానికి చేరుకుని లోకేష్‌కు తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఉదయం 7 గంటలకే వందలాది మంది ప్రజలు వినతి పత్రాలతో ఇంటివద్ద బారులు తీరారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యలపై లోకేష్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీలు, ఉపాధ్యాయలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. జీతాలు పెంచాలని అంగన్‌వాడీ టీచర్లు, బదలీల కోసం ఉపాధ్యాయులు, ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగుల నుంచి వినతులు అందాయి. విద్య, వైద్య ఖర్చులకు సాయం అందించాలని పలువురు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్సీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తమభూములను బలవంతంగా లాక్కున్నారని, తమకు న్యాయం చేయాలని మంత్రి లోకేష్‌కు పెద్దఎత్తున ఫిర్యాదుల అందాయి. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న మంత్రి లోకేష్ సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతానంటూ భరోసా నిచ్చారు.

# సునామీలా భక్తులు: సన్నిధివీధిలో ట్రాఫిక్‌తో కష్టాలు

**శ్రీకాళహస్తి, జూన్ 16 ప్రభాతవార్త** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.సోమవారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది.వరుస సెలవులతో సోమవారం భక్తులు ఆలయానికి సునామిలా కదలి వచ్చారు.సోమవారం ఉదయం నాలుగుమాడావీధుల్లో పరిస్థితి పరిశీలిస్తే మహాశివరాత్రి పర్వదినం వేకువ జామున కూడా అంతరద్దీకనబడలేదంటే భక్తుల తాకిటి అర్థమౌతుంది. ఆలయానికి వెళ్ళు నాల్గవ గేటు సన్నిధివీధిలో వాహనాల రద్దీతో గంటల తరబడి ట్రాపిక్ స్థంభించింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సెలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ ఎస్‌వి [illegible] వివరించారు.సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది.ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 8730 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు 6588 మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 295 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 87 జరిగాయి.అర్చనలు 145, గోపూజలకు 74 మంది దీపారాధన 9 హోమాలు 9 జరిగినట్లు అధికారులు వివరించారు. శ్రీకాళ హస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.



శివయ్య దర్శనం కోసం సర్వదర్శనం క్యూలైన్లలో భక్తుల నిరీక్షణ

# మోసాల ప్రభుత్వం పోయింది.. మాట నిలబెట్టుకునే నాయకుడొచ్చాడు

## - మీడియా సమావేశంలో మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో** ఐదేళ్లపాటు కుట్రలు, కుతంత్రాలతో సాగిన మోసాల ప్రభుత్వం పోయిందని, ఇప్పుడు మాట నిలబెట్టుకునే నాయకుడు వచ్చాడని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన నివాసంలో టిడిపి నాయకులతో కలసి మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు చెప్పినట్టుగానే ఐదు కీలక హామీలు నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదు ఫైల్స్‌పై సంతకాలు చేశారన్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన రోజు ఆయన హామీలు నెరవేర్చడం ప్రారంభించారన్నారు. ఇందులో నిరుద్యోగుల ఆశలను నెరవేరుస్తూ ఏకంగా 16,347 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసేలా మెగా డిఎస్సీపై సంతకం చేశారు. దీనిపై నిరుద్యోగులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అత్యధకంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కిందన్నారు. ఏటా డిఎస్సీ, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీనిచ్చిన జగన్‌రెడ్డి ఒక్క పోస్టు, ఒక్క క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగులు, యువతను మోసం చేశారన్నారు. అలాగే ప్రజలు భూములకు రక్షణ లేకుండా జగన్‌రెడ్డి తీసుకొచ్చిన నల్ల భూ హక్కు చట్టాన్ని రద్దు చేస్తూ చంద్రబాబు రెండవ సంతకాన్ని చేశారన్నారు. అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన విధంగానే హామీ నెరవేర్చారన్నారు. ఇక అవ్వాతాతలకు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచారన్నారు. 2019లో కూడా చంద్రబాబు పింఛను రూ.2వేలు చేశారన్నారు. ఇప్పుడు 66లక్షల మందికి నాలుగు వేల చొప్పున అలాగే ఏప్రిల్ నుంచే పెరిగిన పింఛన్ అమలు చేస్తామన్న విధంగా రూ.7వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఎంతో మంది విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేస్తున్నా, ఉద్యోగాలు రావడం లేదన్నారు. వారిలో నైపుణ్య మెలకువలు పెంచే విధంగా నాల్గవ సంతకం నైపుణ్య గుణన మీద చేశారన్నారు. వీరిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయి..? పరిశ్రమల అవసరాలకు అనుగుణంగాఎలాంటి నైపుణ్యాలు అవసరమా నైపుణ్య గణన ద్వారా గుర్తిస్తామన్నారు. గతంలో పేదలకు 5రూపాయలకు నాణ్యమన భోజనం అందించేందుకు అన్నా క్యాంటీనన్లు తీసుకొస్తే జగన్‌రెడ్డి కక్ష పూరితంగా మూసివేయించారన్నారు. కానీ పేదల ఆకలిని గుర్తించిన చంద్రబాబు అన్నా క్యాంటీన్లను తెరిచే విధంగా 5వ సంతకం చేశారన్నారు. ఇన్ని రోజులు విధ్వంసాలతో సాగిన పాలన ముగిసిందని, ఇక నుంచి ప్రజలు మెచ్చే విధంగా పాలన సాగుతుందన్నారు.



మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు అఖండ స్వాగతం

**అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు అనంతపురం జిల్లా సరిహద్దుల్లో అఖండ స్వాగతం లభజంచింది. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సోమవారం జిల్లా సరిహద్దులైన గుత్తి మండలంలోని సుంకులమ్మ గుడి వద్దకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేరుకున్నారు. సుంకులమ్మ గుడి వద్ద అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుంకులమ్మ గుడిలో అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుత్తి పట్టణానికి చేరుకోగా ప్రజా ప్రతినిధులు, నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. గుత్తి పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



మంత్రి కేశశ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు

# రాష్ట్రంలో భవిష్యత్తు కార్యాచరణను రూపొందించే దిశలో వైఎస్సార్సీ

## - 19న జగన్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**విజయవాడ, జూన్17, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రం లో భవిష్యత్తు కార్యచరణను రూపొందించే దిశలో వైకాంగ్రెస్ పార్టీ సన్నద్ధమవుతుంది.ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశాన్ని ఈ నెల 19న నిర్వహిస్తున్నారు.ఆ రోజు ఉదయం 10:30 గంటలకు తాడేపల్లిలోని జగన్ క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం జరుగుతుంది.ఈ సమావేశానికి పార్టీ తరపున గెలిచిన 11 మంది ఎంఎల్‌ఏలు,మాజీ ఎంఎల్‌ఏలు,ఇటీవల సార్వ్రతిక ఎన్నికల్లో అసెంబ్లీ,లోక్ సభ స్థానాలకు పోటీ చేసి పరాజితులైన అభ్యర్థులు హాజరవుతారు.గెలిచిన ఎంపీలకు పార్లమెంటు సమావేశాల దృష్ట్యా మినహాయింపు ఇచ్చారు.వైకాంగ్రెస్ పార్టీకి గతంలో అసెంబ్లీలో 151 స్థానాలున్నాయి.అయితే ఇప్పుడు 11 స్థానాలు మాత్రమే ఉన్నాయి.వాస్తవానికి ఈ సంఖ్యను అనుసరించి వైకాంగ్రెస్‌కు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లభించే అవకాశం లేదు.అయితే చట్టసభల్లోని కొన్ని ప్రత్యేక సూత్రాలను అనుసరించి వైకాంగ్రెస్‌కు స్పీకరు ప్రతిపక్షహోదా ఇచ్చే అవకాశం లేదు.ఇక ఈ నెల19ననే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభవుతున్నాయి,ఎంఎల్‌ఏల ప్రమాణ స్వీకారం,ప్రోటెర్మ స్పీకరు,స్పీకరు, డిప్యూటీ స్పీకరు ఎన్నిక జరుగుతుంది.ఈ క్రమంలో ఉదయం 10.30గంటలకు మాజీ సీఎం జగన్ తన పార్టీ ఎంఎల్‌ఏలు,ఇతరులతో విస్తృత సమావేశం పెడుతున్నారు.ఈ సమావేశంలో అసెంబ్లీలో వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలు అనుసరించాల్సిన వ్యూహాలపై దశ నిర్దేశం చేస్తారంటున్నారు.ఇదే సమావేశంలో వైకాంగ్రెస్ పక్షనేతగా జగన్ ఎన్నుకుంటారు.ఈ సమావేశంలో జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలా! వద్దా? అనే అంశంపైన కీలక చర్చ జరుగుతుంది.జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే అవకాశమే ఎక్కువ ఉంది.పార్టీ విస్తృత సమావేశంలో జగన్ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ మంత్రులు,ఎంఎల్‌ఏలు,.మాజీ ఎంఎల్‌ఏలపై జరుగుతున్న దాడులు,వాటి ప్రతిఘటన, దాడుల్లో గాయపడిన వారికి ఆత్మరక్ష కార్యచరణను ప్రకటించే అవకాశం ఉంది.

18-6P7exHMNWJQE.qxd:18-6P7exHMNWJQE.qxd 01/01/01 7:46 AM Page 1



# రాష్ట్రంలో పేట్రేగిపోతున్న నకిలీ వైద్యులు

**వచ్చీరాని వైద్యంతో ప్రజల ప్రాణాలు హరీ**

**తాజాగా, ఆర్‌ఎంపి వైద్యంతో సంగారెడ్డి జిల్లాలో ఒకరు మృతి**

**రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పుట్టగొడుగుల్లా ప్రైవేట్ క్లినిక్‌లు**

**నామమాత్రంగా డిఎంహెచ్‌ఓల తనిఖీలు**

**రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కౌన్సిల్ తనిఖీలు, క్లినిక్‌లపై చర్యలు**

**ఇప్పటి వరకు 110 కేసులు, దాడులు కొనసాగిస్తాం: డా.మహేశ్**

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త :** తెలంగాణలో నకిలీ వైద్యులు పేట్రేగి పోతున్నారు.. ఎలాంటి విద్యార్హత లేకున్నా ఎంబీబీఎస్ వైద్యుల స్థాయిలో క్లినిక్ లను ఏర్పాటు చేసి వచ్చీ రాని వైద్యంతో రోగుల ప్రాణాల మీదికి తెస్తున్నారు. పేద ప్రజల అవసరాలను అవకాశంగా తీసుకుని నిలువు దోపిడీ చేస్తూ అందినంత దోచుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స కేంద్రాల ముసుగులో ఇబ్బడి ముబ్బడిగా యాంటీబయోటిక్స్, షెడ్యూల్ హెచ్ డ్రగ్స్, నార్కోటిక్స్‌ను రాస్తూ ప్రజల ప్రాణాల మీదికి తెస్తున్నారు. కొందరు నకిలీ వైద్యులు నూతనంగా ఏర్పాటు చేస్తున్న హాస్పిటళ్లలోని వైద్యులతో ఒప్పందం చేసుకుని కమీషన్లు తీసుకుంటూ వారికి సదరు వైద్యుల వద్దకు పంపిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయితే, జిల్లా స్థాయిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ప్రైవేట్ వైద్యులపై చర్యలు తీసుకోవాల్సిన డీఎంహెచ్‌ఓలు నామమాత్రంగా తనిఖీలు చేస్తుండటంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ శివారు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో ప్రైవేట్ వైద్యులు పుట్టగొడుగుల్లా క్లినిక్‌లను ఏర్పాటు చేసినప్పటికీ ఎలాంటి నియంత్రణా లేకుండా పోవడంతో నకిలీ వైద్యులు షరా మామూలుగా వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ముఖ్యంగా మేడ్చల్ జిల్లాలో కనీస విద్యార్హతలు లేని పీఎంపీలు, ఆర్‌ఎంపీలు విచ్చలవిడిగా క్లినిక్‌లను ఏర్పాటు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడం గమనార్హం. ఈ జిల్లా వైద్యశాఖాధికారి కార్యాలయంలో పని చేస్తున్న ఓ ఉద్యోగి ప్రైవేట్ క్లినిక్‌ల అసోసియేషన్ ద్వారా నెలనెలా ఎవరికి అందాల్సిన మామూళ్లను వారికి అందజేస్తుండటంతో నకిలీ వైద్యుల వైద్య వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా సాగుతున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో నకిలీ వైద్యుల వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి నడుం బిగించింది. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వైద్యం పేరుతో మోసం చేస్తున్న నకిలీ వైద్యులపై కొరడా ఝుళిపించింది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎన్‌ఎంసి చట్ట ప్రకారం నకిలీ వైద్యులపై వందలాదిత కేసులు నమోదు చేసింది. నకిలీ వైద్యులతో పాటు నకిలీ వైద్యులను ప్రోత్సహిస్తున్న హాస్పిటల్స్, కంపెనీలకు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోంలు, మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్‌పై దాడులు చేసి ఎలాంటి అర్హతలు లేని నకిలీ వైద్యులపై కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకుంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన తనిఖీలలో దాదాపు 110 కేసులు నమోదు చేశామనీ, ఏ ప్రాంతంలోనైనా నకిలీ వైద్యులు ఉన్నా లేదా హాస్పిటల్స్‌లో నకిలీ వైద్యం జరగుతున్నట్లు గుర్తించినా తెలంగాణ రాష్ట్ర వైద్య మండలిలో ఫిర్యాదు చేయాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా.మహేశ్ కుమార్ వెల్లడించారు. ఎలాంటి అర్హతలు లేకుండా వైద్యం చేసినా లేదా వైద్య పరీక్షలు నిర్వహించిన ఎవరిపైనైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో పాటు నకిలీ వైద్యుల వివరాలను డీఆర్‌ఎకు పంపి క్లినిక్‌లను సీజ్ చేయిస్తామన్నారు. అలాగే, నకిలీ వైద్యులపై టీజీఎంసి చట్టం ప్రకారం 6 నెలల జైలు శిక్ష, కేంద్ర చట్టం ప్రకారం ఈ సందర్భంగా ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 5 లక్షల వరకు జరిమానా విధించబడుతుందని డా.మహేశ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రైతులకు నేడే పిఎం కిసాన్ పెట్టుబడి సాయం

**తెలంగాణలో 39 లక్షల మందికి వర్తింపు**

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కిద రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 18వ తేదీన కేంద్ర ప్రభుత్వం 17వ విడత పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనుంది. దేశ వ్యాప్తంగా 9.26 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో దాదాపు 20 వేల కోట్ల రూపాయలను జమ చేయనుంది. తెలంగాణలో దాదాపు 39 లక్షల మంది రైతులకు సుమారు 780 కోట్ల రూపాయలకు పైగా జమ కానున్నాయి. ఇందుకుగాను ఉత్తరప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఈ సొమ్మును విడుదల చేయనున్నారు. కాగా ఈ పథకం కింద ఏటా 6 వేల రూపాయలను మూడు విడతల్లో విడుదల చేస్తోంది. ఒక్కో విడతకు 2 వేల రూపాయల చొప్పున రైతుల ఖాతాలకు జమ చేస్తోంది.

# ఇద్దరు పిల్లలను సంపులో పడవేసి తల్లి ఉరేసుకుని ఆత్మహత్యాయత్నం

**పిల్లల పరిస్థితి విషమం.. గాంధీ ఆసుపత్రికి తరలింపు**



గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మానస, ఇన్‌సెట్- సహస్ర, అనన్య

**గజ్వేల్, జూన్ 17, ప్రభాతవార్త:** కుటుంబ కలహాల కారణంగా ఓ తల్లి తన ఇద్దరు పిల్లలను ఇంటి సమీపంలోని నీటిసంపులో పడవేసి ఇంట్లోకి వెళ్లి ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. గజ్వేల్ మండలం జాలిగామకు చెందిన పీర్లపల్లి రాజుకు వడ్డేపల్లికి చెందిన మానసతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు కూతుర్లు సహస్ర(3), అనన్య (11 నెలలు) ఉన్నారు. కుటుంబ కలహాల వల్ల విసిగిపోయిన మానస సోమవారం మధ్యాహ్నం ఇద్దరు పిల్లలను నీటి సంపులో పడవేసి ఇంట్లోకి వెళ్లి తాను ఉరివేసుకునేందుకు ప్రయత్నించింది. విషయం తెలుసుకున్న స్థానికులు చిన్నారులను నీటి సంపులో నుండి బయటకు తీసి గజ్వేల్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పిల్లల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సిపిఐ నేత చాడ వెంకట్‌రెడ్డి లేఖ**

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలుచోట్ల ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఆయన సోమవారం లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కుంట్లూరు రెవిన్యూపరిధిలోని సర్వే నంబర్ 215 నుంచి 224లో సుమారు 100 ఎకరాలు 40 సంవత్సరాల నుంచి ఖాళీగాఉన్న భూదాన భూమిలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సంవత్సరం 6 నెలల నుంచి సుమారు 20వేల మంది ఇండ్లులేని నిరుపేదలు 8వేల గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు. వర్షానికి, ఎండకు లెక్కచేయకుండా పిల్లా పాపలతో అక్కడే జీవిస్తున్నారని తెలిపారు. ప్రైవేటు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో రెవిన్యూ అధికారులు, పోలీసులు కుమ్మక్కై గుడిసెలను ఖాళీ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ప్రైవేటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ భూమిపై తప్పుడు రికార్డులు సృష్టించి ప్రైవేటు భూమిగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కానీ రికార్డుల్లో ఈ భూమి మొత్తం భూదాన భూమిగా ఉందని చాడ పేర్కొన్నారు. ఈ నెల 13న అర్ధరాత్రి పేదల గుడిసెలను తొలగించే ప్రయత్నాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు కొనసాగిస్తూనే ఉన్నారని .. కావున గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇప్పించి, వారికి మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చేవెళ్ల పట్టణంలోని సర్వే నంబర్ 75లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో దాదాపు 500 మంది ఏడాదిన్నర నుంచి గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని తెలిపారు. అట్టి గుడిసెలకి కూడా పట్టాలు ఇప్పించి, మౌలిక వసతులు కల్పించాలని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రాసిన లేఖలో చాడ వెంకట్ రెడ్డి కోరారు.

# భవిష్యత్తులో తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే!

**పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు**



సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా 88 సీట్లు గెలిచేలా కృషి చేస్తామన్నారు. కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం మూడవసారి కొలువుదీరిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి రెండు కేంద్ర మంత్రి పదవులు ఇవ్వడం సంతోషకరం అన్నారు. కేంద్రమంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు రాష్ట్రానికి ఈనెల 19న మొదటిసారి విచ్చేస్తున్నారు అన్నారు.

కేంద్రమంత్రులుగా బాధ్యతలు స్వీకరణ అనంతరం తొలిసారిగా రాష్ట్రానికి విచ్చేస్తునన కిషన్‌రెడ్డి, బండి సంజయ్ బిజెపి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికేందుకు సిద్ధమౌతున్నామన్నారు. బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి బిజెపి వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సెల్యుల్ తెలంగాణ పేరుతో నిర్వహించుకుంటున్న ఈ ర్యాలీలో రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది ఎంపిలు, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్‌లు ర్యాలీలో పాల్గొంటున్నారన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వేదిక ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలకు దన్యవాదాలు తెలిపారు. సభ అనంతరం భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకుంటారు. రాష్ట్రంలో ఏడు మోర్చా కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రులకు స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. మరోసారి రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞత సభ ద్వారా ధన్యవాదాలు తెలియజేసే కార్యక్రమం ఉంటుందన్నారు. భవిష్యత్తుల తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు.

# నీట్ అవకతవకలపై న్యాయవిచారణ జరిపించాలి

**20న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** నీట్ ప్రవేశపరీక్ష జరిగిన అవకతవకల మీద న్యాయ విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపోయిన విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ నాయ కత్వంలో బీజేపీ, ఎన్‌డీఏ పాలనలో ఉన్నత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షల్లో అవకతవకలు, లీకేజీలు సర్వసాధారణంగా మారిందన్నారు. విద్యార్థుల జీవితాలు గందరగోళం అవుతున్నాయని.. బీహార్, గుజరాత్‌లలో ప్రశ్నాపత్రాలు లీకు చేశారనీ పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని ఆందోళన వ్యక్తమవుతుందన్నారు. నీట్-2024 యూజీ పరీక్షలు రాసిన 24 లక్షల కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయని తమ్మినేని తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షలు రాశారని తెలిపిన తమ్మినేని.. న్యాయ విచారణకు ఆదేశించాలని, విద్యార్థుల కుటుంబాలకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు చేయాలని సీపీఎం నిర్ణయించినట్టు తెలిపారు. జనగామ జిల్లా బచ్చన్నపేట గుడిసెం కేంద్రాన్ని రెండురోజులుగా పోలీసులు చుట్టుముట్టారని, గుడిసెలు ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని.. ఈ చర్యలను సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, టీ సాగర్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలోని 19 జిల్లాల్లో 69 పోరాట కేంద్రాల నాయకుల సమావేశం సోమవారం హైదరాబాద్‌లో సాగర్ అధ్యక్షతన జరగగా.. ప్రభుత్వ భూముల్లో పేదలు నిర్మించుకున్న గుడిసెలు తొలగించడం తమ ప్రభుత్వ అభిమతం కాదని ఇటీవల సీఎంను కలిసిన సందర్భంగా చెప్పారని వీరయ్య గుర్తు చేశారు. అయినప్పటికీ స్థానిక అధికారులు రియల్ ఎస్టేట్ బ్రోకర్లతో కుమ్మక్కై గుడిసెవాసుల మీద దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. గుడిసె వాసుల మీద దాడులను తక్షణమే ఆపేయాలని, అక్రమ కేసులను ఎత్తేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో వెడ్డింగ్ డెస్టినేషన్స్‌గా పర్యాటక ప్రాంతాలు

**పెట్టుబడులను ఆకర్శించేందుకు కార్యాచరణ**

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ నలుమూలల ఉన్న పర్యాటక ప్రాంతాలు వెడ్డింగ్ డెస్టినేషన్స్‌గా మారనున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్శించేందుకు పర్యాటక శాఖ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నది. ఇందులో భాగంగా శ్రీశైలం వయా సోమశిల నాగార్జున సాగర్ వరకు ఉన్న 160 కి.మీ.ల మేర నల్లమల అడవుల గుండా ప్రవహిస్తున్న కృష్ణానదీ తీరాన ఉన్న దట్టమైన అడవులు, వన్యప్రాణులు, జలపాతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చెందనున్నాయి. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి లండన్ థేమ్స్ నదీ తరహాలో రూ.70 వేల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. దీంతో ఈ ప్రాంతమంతా పర్యాటక ప్రాంతంగా ముస్తాబు కానుంది. రాష్ట్రం నలుమూలలా చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాంతాలు, వాసరత్వ కట్టడాలు, సహజ జల వనరులు, నల్లమల అడవులు, కొండలు, కోనలు, కోటలు ఇలా ప్రకృతి రమణీయతను ఆస్వాదించే ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి.

ఈ ప్రాంతాలను పర్యాటక, ఆతిథ్య రంగాలుగా అభివృద్ధి చేసేందుకు పెట్టుబడులు పెట్టాలని ఇటీవల రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే టెంపుల్ టూరిజం అభివృద్ధికి రాష్ట్ర పర్యాటక శాఖ శ్రీకారం చుట్టింది. దీనికి తోడు ప్రకృతి రమణీయ ప్రాంతాలు, కొండలు పర్యాటకులను ఆకర్శించే విధంగా మరింత అందంగా తయారు కానున్నాయి. ఇందుకు అనుగుణంగా పర్యాటక, ఆతిథ్య రంగాల అభివృద్ధికి పర్యాటక శాఖ విధివిధానాలను రూపొందించనుంది. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను సమ్మిళిత, సుస్థిరమైన, స్థితిస్థాపక రీతిలో అభివృద్ధి చెందేలా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టనున్నారు.

# నేడు పిజి ఇ-సెట్-2024 ఫలితాలు

**పరీక్షలకు 90 శాతం హాజరు**

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీ ఇ-సెట్-2024 పరీక్షల ఫలితాలను నేడు(మంగళవారం) విడుదల చేయనున్నారు. పీజీ ఈ సెట్ పరీక్షలు ఈ నెల 10 నుంచి 13 వరకు జరిగాయి. పరీక్షల ఫలితాలను కేవలం 5 రోజుల్లోనే విడుదల చేయనున్నారు.

నేడు సాయంత్రం 4 గంటలకు జేఎన్‌టీయూ క్యాంపస్‌లో యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వీసీ, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేయనున్నట్టు పీజీ ఈ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ అరుణ కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలను హైదరాబాద్ తోపాటు వరంగల్‌లోనూ నిర్వహించారు. నాలుగు రోజులపాటు జరిగిన పరీక్షలకు 90.82 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పీజీ ఈసెట్-2024 నోటిఫికేషన్‌ను మార్చి 12న జారీ చేయగా.. పరీక్షలను ఈ నెల 10 నుంచి 13 వరకు నిర్వహించారు. మొత్తం 19 కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలను చేపట్టనున్నారు. పరీక్షలను హైదరాబాద్, వరంగల్‌న రీజినల్ కేంద్రాల్లో నిర్వహించారు. పరీక్షలకు హైదరా బాద్ రీజియన్‌లో 18,300 దరఖాస్తు చేసుకోగా వారిలో 16,538 హాజర య్యారు. వరంగల్ రీజియన్‌లో 4,412 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,088 మంది పరీక్షలకు హాజరయ్యారు. మొత్తంగా 22,712 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 20,626 మంది హాజరయ్యారు. పరీక్షలకి 90.82 శాతం మంది హాజరయ్యారు. పరీక్షలు ఆన్‌లైన్‌లో కొనసాగాయి.

# మెదక్‌లో గుండెపోటుతో అల్లుడు, అత్త మృతి

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 17, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా చేగుంట మండలం మక్కరాజుపేటలో గుండెపోటుతో ఇద్దరు మృతి చెందారు.గంటల వ్యవధిలోనే అత్త, అల్లుడి మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన నరసింహులు (58) ఆదివారం రాత్రి గుండెపోటుతో చనిపోయారు. అల్లుడి మరణం తట్టుకోలేకరోదిస్తున్న అత్త నర్సమ్మసైతం సోమవా రం ఉదయం గుండెపోటుకు గురై మృతి చెందారు.

# సింగరేణికి జాతీయ అవార్డు

**అత్యుత్తమ ఐటి సేవల కంపెనీగా గుర్తింపు**

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌కు ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి అవార్డు లభించింది. ఉద్యోగుల సమాచారానికి, సేవలకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని విస్తృతంగా వాడుతున్నందుకు గుర్తింపుగా ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్ కేటగిరీలో సింగరేణి ఐటీ విభాగానికి అత్యుత్తమ ఐటీ సేవల కంపెనీగా అవార్డుకు ఎంపికైంది. ఆదివారం రాత్రి జైపూర్‌లో జరిగిన జాతీయ స్థాయి సమావేశంలో ఈ అవార్డును సింగరేణి సంస్థకు ప్రదానం చేశారు. తదుపరి సోమవారం జిఎం జి దేవేందర్ నేతృత్వంలోని ఐటీ బృందం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సిఎండి ఎన్ బలరామ్‌కు ఈ పురస్కారాన్ని అంద చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ సాఫ్ట్‌వేర్ అమలు జరిపి దేశంలోనే మొట్ట మొదటి బొగ్గు కంపెనీగా సింగరేణి ఇప్పటికే గుర్తింపు తెచ్చుకుందన్నారు.

తాజాగా ఉద్యోగుల సమాచారాన్ని డిజిటలైజ్ చేస్తున్నందుకు సింగరేణి ఐటీ విభాగంలో మరొక అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనతి కాలంలోనే సింగరేణి సంస్థను పేపర్ లెస్ కంపెనీగా రూపుదిద్దాలని సూచించారు.

# అక్రమాలపుట్టగా మారిన నీట్ పరీక్షను రద్దు చేయాలి

**విద్యార్థి యువజన సంఘాల డిమాండ్**

**నేడు లిబర్టీ నుంచి 'స్టూడెంట్ మార్చ్'**



స్టూడెంట్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎస్ఎఫ్ఐ నేత మూర్తి, విజెఎస్ అరుణ్, పిడిఎస్‌యు మహేష్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** వైద్యవిద్య ప్రవేశాల కోసం జాతీయ నిర్వహించిన నీట్‌పరీక్ష అక్రమాల పుట్టగా మారిన నేపథ్యంలో తక్షణమే పరీక్షను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ, ఎన్ఎస్‌యుఐ నేత బల్మూరి వెంకట్ , ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, విజెఎస్, పిడిఎస్‌యు నాయకులు మహేష్, ధర్మేంద్ర యాదవ్, అరుణ్‌లు నీట్‌లో జరిగిన అక్రమాలపై తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ అక్రమాలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాని నరేంద్రమోదీ దేశప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలడి డిమాండ్ చేశారు. నీట్‌పరీక్షను నిర్వహించే సంస్థను రద్దు చేసి ..ఆపరీక్ష రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించాలన్నారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై ఈనెల 18న హిమాయత్‌నగర్ లిబర్టీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు స్టూడెంట్ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కేంద్రమంత్రులైన కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌ల నివాసాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# రాష్ట్రంలో అధ్వానంగా మారిన శాంతిభద్రతలు

**కేబినెట్‌ను విస్తరించి మంత్రిని నియమించే పరిస్థితి లేదు**

**సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు**

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎనిమిది నెలలుగా లాండ్ అండ్ ఆర్డర్ పూర్తిగా దిగజారిందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఇంటి తగాదాల వల్ల రాష్ట్రానికి హోంమంత్రి, విద్యాశాఖ మంత్రిని నియమించడం లేదన్నారు. కేబినెట్ విస్తరణ చేపట్టి మంత్రిని నియమించే పరిస్థితి లేదన్నారు. హోంమంత్రిని నియమిస్తే జరుగుతున్న ఘటనలపై కనీస చర్యలు అయినా తీసుకునేవారు అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల కోసం ఢిల్లీకి డబ్బులు పంపించే పనిలో ఉన్నారన్నారు. మంత్రులు వాళ్ల సంపాదనలో వాళ్లున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒక చోట మర్డర్లు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. వీటిపై కనీసం రివ్యూ చేసే సమయం కూడా సిఎం రేవంత్‌రెడ్డికి లేదన్నారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తాన్‌బాద్‌లో కూడా గంజాయి దొరుకుతుంది, ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఉపాధి దొరికే పరిస్థితి లేకపోవడంలో వలసలు వెళ్తున్నాయన్నారు. బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మంత్రులను పంపి చేతులు దులుపుకునే కార్యక్రమం చేశారన్నారు.

రెండు నెలల క్రితం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో దారుణ ఘటన జరిగింది. జూన్ 13న ఆరేళ్ల బాలికపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేశారన్నారు. సభ్య సమాజానికి తలవంపులు తెచ్చేలా ఈ ఘటన ఉందన్నారు. అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తి గంజాయి మత్తులో ఉన్నాడని తెలుస్తోందని, సిసి టీవిలో అమ్మాయిని ఎత్తుకెళ్లిన వీడియో రికార్డు అయిందన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయని, నిందితులకి కఠిన శిక్ష వేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. బాధిత కుటుంబానికి రూ.20లక్షల పరిహారం, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లో పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచ్‌లకు జీతాలు కూడా లేవు అన్నారు. పంచాయతీ రాజ్, రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖలో కూడా బిల్లులు చెల్లించడం లేదన్నారు. మున్సిపాలిటీలకు నిధులు లేవన్నారు. నాలాల సమస్యలు వస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించలేదని రాష్ట్ర ప్రభుత్వం చెంపలేసుకుని తప్పును ఒప్పుకోవాన్నారు. భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# టి20 వరల్డ్ కప్ సూపర్ 8కు 8 జట్లు




## రెండు గ్రూపులుగా కేటాయింపు

### మొత్తం 12 మ్యాచ్‌లు

### 19న అమెరికా, దక్షిణాఫ్రికా మధ్య ఫస్ట్ మ్యాచ్

### 20, 22, 24 తేదీల్లో టీమిండియా మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టి 20 వరల్డ్ కప్-2024 గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు దాదాపు ముగియడంతో సూపర్-8 స్టేజ్‌కు షెడ్యూల్ ఖరారయ్యాయి. అంటిగ్వా, బార్బడోస్, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్ వేదికగా సూపర్-8 దశలో మొత్తం 12 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ నెల 19వ తేదీ నుండి సూపర్-8 స్టేజ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. 19వ తేదీన అంటీగ్వాలో తొలి మ్యాచ్ అమెరికా, దక్షిణాఫ్రికా మధ్య జరగనుంది. అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా జరుగుతున్న టీ 20 ప్రపంచ కప్ రెండో స్టేజ్‌లో ఎవరు ఎవరితో ఏ వేదికపై తలపడుతారో ఫిక్స్ అయింది. రెండో స్టేజ్‌కి చెందిన జట్లను నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఫైనల్ చేసింది. టి 20 వరల్డ్ కప్, 9వ షెడ్యూల్ టోర్నీకి సంబంధించి గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు సోమవారంతో ముగిసినా, ఈ నెల 18వ తేదీన వెస్టిండీస్, అఫ్ఘాన్ మధ్య నామమాత్రంగా ఇంకో మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో 20 దేశాలకు చెందిన 20 జట్లు తలపడగా వీటిలో 8 జట్లు అధికారికంగా సూపర్-8కు చేరుకున్నాయి. మరో 12 జట్లు అధికారికంగా గ్రూప్ దశ నుండి ఎలిమినేట్ అయ్యాయి. ఆ ఈ మేరకు వీటి వివరాలను ఐసిసి సోమవారం ప్రకటించింది. సూపర్-8 మ్యాచ్‌ల కోసం 8 జట్లను 2 గ్రూపులుగా విభజించారు. గ్రూప్ 1లో ఇండియా, ఆస్ట్రేలియా, అఫ్ఘాన్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. అలాగే గ్రూప్ 2లో వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, అమెరికా జట్లు ఉన్నాయి. ప్రతీ జట్టూ ఈ గ్రూప్ దశలో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. రెండు గ్రూపుల్లో టాప్ నిలిచే రెండు జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ మ్యాచ్‌లు ఈ నెల 19వ తేదీ నుండి అంటిగ్వాల సూపర్-8 స్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. అమెరికా, దక్షిణాఫ్రికా మధ్య తొలి మ్యాచ్‌తో సూపర్-8 స్టేజ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. అదే రోజు సెయింట్ లూసియాలో వెస్టిండీస్, ఇంగ్లండ్ తలపడనున్నాయి. ఈ నెల 20వ తేదీన బార్బడోస్‌లో ఇండియా, ఆఫ్ఘనిస్థాన్ మధ్య మ్యాచ్ ఉంటుంది. కరీబియన్ వేదికగా ఈ టోర్నీలో ఇండియా తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ నెల 22వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా రెండవ మ్యాచ్ ఆడుతుంది. ఇక 24వ తేదీన సూపర్-8 స్టేజ్ మ్యాచ్‌లో బారత్ చివరి మ్యాచ్‌ను ఆస్ట్రేలియాతో తలపడనుంది.




# నేపాల్‌పై బంగ్లా హ్యాట్రిక్

## 21 పరుగుల తేడాతో ఘన విజయం

### వరల్డ్ కప్ సూపర్-8లో బెర్త్ ఖరారు

**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 వరల్డ్ కప్, 9 షెడ్యూల్ టోర్నీలో బంగ్లాదేశ్ హ్యాట్రిక్ సాధించింది. ఫలితంగా గ్రూప్ డి నుండి బాంగ్లాదేశ్ సూపర్-8లో బెర్త్ ఖరారు చేసుకుంది. ఈ మెగా టోర్నీలో భాగంగా కింగ్స్‌టౌన్‌లో సోమవారం జరిగిన గ్రూప్ డి లీగ్ మ్యాచ్‌లో నేపాల్‌పై 21 పరుగులు తేడాతో బంగ్లా జట్టు ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బాంగ్లాదేశ్ నేపాల్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో 19.3 ఓవర్లలో 106 పరుగులకే కుప్పకూలింది. జట్టులో షకీబ్ అలీ హుస్సేన్ 22 బంతుల్లో 17 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక జట్టులోని లిట్టన్ దాస్ 12 బంతుల్లో 10 పరుగులు, నజ్ముల్ హుస్సేన్ శాంటో 5 బంతుల్లో 4 పరుగులు, ట్వహిద్ హరిదోయ్ 13 బంతుల్లో 13 పరుగులు, జకీర్ అలీ 26 బంతుల్లో 12 పరుగులు, టాంజిమ్ హుస్సేన్ షకీబ్ 5 బంతుల్లో 3 పరుగులు, రషీద్ హోస్సైన్ 7 బంతుల్లో 13 పరుగులతో పేలవ ప్రదర్శన చేశారు. లామిచానె, దీపేంద్ర సింగ్, సోంపాల్, రోహిత్ పౌడెల్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేధనకు దిగిన నేపాల్ మరింత దారుణంగా ఆడింది. టాప్ ఆర్డర్‌లో ఆసిస్ తప్ప అందరూ దారుణంగా బ్యాటింగ్ చేసి తీవ్ర నిరాశ పరిచారు. జట్టులోని ఆసిఫ్ షైఖాన్ 14 బంతుల్లో 17 పరుగులు, రోతీహిత్ పౌడెల్, సన్దీప్ జోరా తలా ఒక పరుగు చేయగా, అనిల్ కుమార్ షా, గుల్‌సన్ ఝా, సొంపెల్ కామి ఒక్క పరుగు కూడా చేయకుండానే ఔటయ్యారు. అయితే మిడిలార్డర్‌లో కుశాల్ మల్లా 40 బంతుల్లో 27 పరుగులు, దీపేంద్ర సింగ్ 31 బంతుల్లో 25 పరుగులు చేసి జాగ్రత్తగా ఆడి నేపాల్ జట్టును గెలిపించేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. కానీ చివరికి 19.2 ఓవర్లలో 85 పరుగులకే ఆలౌట్ అయింది. పైగా నాలుగు వికెట్లు సైతం కోల్పోయింది. బంగ్లా బౌలర్ తన్జిమ్ 4/7 దెబ్బకు నేపాల్ కుప్పకూలింది. దీంతో నెదర్లాండ్స్ సూపర్-8కి చేరుకునే ఆశలు ఆవిరయ్యాయి.



# గ్రాండ్ ప్రిక్స్ బాక్సింగ్ టోర్నీలో లవ్లీకి రజతం

**న్యూఢిల్లీ:** గ్రాండ్ ప్రిక్స్-2024 బాక్సింగ్ టోర్నీలో భారత్ మహిళా బాక్స్‌కు రజత పతకం లభించింది. ప్రతిష్టాత్మక గ్రాండ్ ప్రిక్స్ బాక్సింగ్ టోర్నీలో భారత్‌కు చెందిన మహిళా బాక్సర్ లవ్లీనా బోర్గోహెయిన్ ఉత్కంఠ భరిత పోరులో రజతాన్ని చేజిక్కించుకుంది. చెక్ రిపబ్లిక్ వేదికగా ముగిసిన బాక్సింగ్ ఫైనల్ బౌట్‌లో లవ్లీనా 2-3తో చైనా బాక్సర్ లి కియాన్ చేతిలో పోరాడి ఓడింది. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు ఇటువంటి పోటీల్లో పాల్గొని పతకాన్ని సాధించడం తనలో మరింత పట్టుదల, ఆత్మ విశ్వాసానిన నింపిందని రజతం నెగ్గిన తర్వాత మీడియాతో లవ్లీనా పేర్కొంది.

# టి20 చివరి లీగ్‌లో అదరగొట్టిన శ్రీలంక




## నెదర్లాండ్స్‌పై 83 పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 వరల్డ్ కప్-2024 టోర్నీలో భాగంగా తమ చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు అదరగొట్టి భారీ విజయాన్ని నమోదు చేసింది. నెదర్లాండ్స్‌పై 83 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. గ్రూప్ డిలో భాగంగా సెయింట్ లూసియా వేదికగా సోమవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. తొలుత బ్యాటింగ్ చేసిన లంకేయులు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోర్ చేసింది. శ్రీలంక బ్యాటర్లలో ఓపెనర్ కుశాల్ మెండీస్ 29 బంతుల్లో 46 పరుగులు, 5 ఫోర్లు, చరిత్ అసలంక శరవేగంగా 21 బంతుల్లో 46 పరుగులు 1 ఫోరు, 5 సిక్స్‌లు చేసి జట్టులో టాస్ స్కోరర్లుగా నిలిచారు. వీరిద్దరితో పాటు, ధనుంజయ డిసిల్వా, 30 పరుగులు, లంక ఇన్నింగ్స్‌లో ఆంగ్లో మాథ్యూస్ 30 పరుగుతో రాణించారు. అలాగే కమెండు మెండీస్ 20 బంతుల్లో 17 పరుగులు చేయగా, వానిందు హసరంగ 6 బంతుల్లో 20 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టు స్కోరును పెంచడంలో సహాయ పడ్డారు. నెదర్లాండ్స్ బౌలర్లలో వాన్‌బీక్ 2 వికెట్లు పడగొట్టగా, కింగ్‌మా, దత్, వాన్‌మీకరన్, ప్రింగిల్ తలా ఒక వికెట్ చొప్పున సాదించారు. కాగా శ్రీలంక నిర్దేశించిన 201 పరుగల భారీ లక్ష్య ఛేదనలో నెదర్లాండ్స్ ఘోరంగా విఫలమైంది.

202 రన్స్ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ కేవలం 118 పరుగులకే ఆలౌట్ అయింది. నిజానికి ఓపెనర్లు మైఖేల్ లివిట్, మ్యాక్స్ ఓడౌడ్‌లు 4.2 ఓవర్లలో 45 పరుగుల స్కోరు చేశారు. కానీ ఓదౌద్ ఔట్ అయిన తర్వాత నెదర్లాండ్స్ బ్యాటర్లు క్రీజ్‌లో నిలదొక్కుకో లేకపోయారు. ఫలితంగా శ్రీలంక 83 పరుగులతో జయభేరి మోగించింది. నువాన్ తుషారా 3 వికెట్లు, పతిరన 2 వికెట్లు తీసుకున్నారు. చరిత్ అసలంక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. కాగా శ్రీలంక ఇప్పటికే సూపర్-8కు అవకాశాలను కోల్పోయింది.

# యూరో కప్‌లో నెదర్లాండ్స్ సంచలన విజయం

**న్యూఢిల్లీ:** యూరో కప్-2024లో నెదర్లాండ్స్ బోణీ కొట్టింది. ఈ మెగా ఈవెంట్‌లో భాగంగా హాంబర్గ్ వేదికగా పోలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 2-1తో నెదర్లాండ్స్ సంచలన విజయం సాధించింది. నువ్వా నేడా అన్నట్లుగా సాగిన ఈ గేమ్‌లో ఆఖరికి విజయం డచ్ జట్టునే వరించింది. తొలుత ఫస్ట్ హాఫ్ 16వ నిముషంలోఆడమ్ బుకస పోలెండ్‌కు మొదటి గోల్‌ను అందించాడు. అనంతరం 29వ నిముషంలో నెదర్లాండ్స్ ఫార్వర్డ్ కోడ గక్పో అద్భుతమైన గోల్ కొట్టి స్కోరును 1-1తో సమం చేశాడు. ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి ఇరుజట్లు ఎరో గోల్‌తో సమానంగా నిలిచాయి. ఈ క్రమంలో బ్రేక్ సమయంలో పోలెండ్ మేపూజర్ మిచాల్ ప్రొబియర్జ్ తమ జట్టులో ఒక మార్పు చేశాడు. జాకుబ్ మోడర్‌కు బదులుగా ఇంపాక్ట్ సబ్‌గా స్టిమాన్‌స్కి జాకుబ్‌ను తీసుకువచ్చాడు. కానీ ఎటువంటి ఫలితం లేదు. దీంతో ప్రొబియర్జ్ మళ్లీ 10 నిముషాల తర్వాత మరో రెండు మార్పులు చేశాడు. కానీ ఫలితం మాత్రం మార లేదు. ఇక సెకండ్ హాఫ్ ముగిసే సమయం దగ్గరపడుతుండటంతో 1-1తో డ్రాగా ముగుస్తుందని అంతా భావించారు. ఈ క్రమంలో డచ్ మేనేజర్ రోనాల్డ్ కోమాన్ తీసుకున్న ఓ నిర్ణయం అంచనాలను తారుమారు చేసింది. ఆఖరి బ్రేక్ సమయంలో రోనాల్డ్ కోమాన్ మెంఫిస్ డిపే స్థానంలో వౌట్ వెఘోర్స్‌ని ఇంపాక్ట్ సబ్‌స్ట్యూట్‌గా తీసుకువచ్చాడు. మైదానంలో అడుగు పెట్టిన వెఘోర్స్ ఆట మరికొదిసేపట్లో ముగుస్తుందనగా 83వ నిముషంలో గోల్ కొట్టి డచ్ జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించాడు.

# ఖరీదైన నగరాల్లో ముంబై టాప్..

**ముంబై, జూన్ 17:** దేశవ్యాప్తంగాముంబై ఖరీదైన నగరాల్లో మొదటిస్థానంలో ఉందని సర్వే వెల్లడించింది. కలల నగరంగా పేరున్న భారత వాణిజ్య రాజధాని ముంబైలో జీవనవ్యయం భారీగా పెరిగిందని నివేదికలో తెలిపారు. వ్యక్తిగతఖర్చులు, రవాణా ఖర్చులు, గృహ అద్దెలు, అధిక స్థాయిలో ఉన్నాయని సర్వేలో వెల్లడైంది. నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ముంబై గతంలో కంటే 11 స్థానాలు ఎగబాకి 136వ ర్యాంకుకు చేరుకుంది. ఢిల్లీ 4 స్థానాలు పెరిగి 164వ ర్యాంకు, చెన్నై, ఐదుస్థానాలు దిగజారి 189కి, బెంగళూరు ఆరు స్థానాలు తగ్గి 195కి, హైదరాబాద్ ఎలాంటి మార్పు లేకుండా 202 వద్ద స్థిరంగా ఉంది. పుణె ఎనిమిది స్థానాలు పెరిగి 205కి, కోల్‌కతా నాలుగు స్థానాలు పెరిగి 207కి చేరుకుంది. అంతకుముందు యేడాది కంటే 2023లో 20 స్థానాలు దిగజారి 147వ ర్యాంకుకు చేరుకున్న ముంబై 2024లో 136వ ర్యాంకుకు పెరిగింది. ఎకానమీలో వస్తున్న ఆర్థిక మార్పుల వల్ల ముంబైలో జీవన వ్యయం పెరుగుతోందని నివేదిక పేర్కొంది. అంతకు ముందు యేడాదితో పోలిస్తే 2023లో ఢిల్లీ 169 నుంచి 164కి, కోల్‌కతా 211 నుంచి రూ.207కి, పుణె 215 నుంచి 205కి చేరు కుంది. చెన్నై 184 నుంచి 189కి, బెంగళూరు 189 నుంచి 195కి, హైదరాబాద్ 202 వద్ద నిలకడగా ఉంది. ఆసియావ్యాప్తంగా ఉన్న అత్యంత ఖరీదైన నగరాల్లో ముంబై 21వ స్థానంలో, ఢిల్లీ 30వ స్థానంలో ఉన్నాయని నివేదిక తెలిపింది. ఢిల్లీలోగృహఅద్దెలు అత్యధికంగా 12-15 శాతం పెరిగాయి. ముంబైలో 6-8శాతం, బెంగళూరులో 3-6శాతం, పుణె, హైదరాబాద్, చెన్నైలో 2-4శాతం గృహ అద్దెలో పెరుగుదల కనిపించింది. ఆటోమొబైల్స్, ఆటోవిడిభాగాలు, నిర్వహణ, రవాణా ఖర్చులు పెరిగాయి. ఈ విభాగంలో బెంగళూరు తర్వాతి స్థానంలో ఉంది. ఇతర దేశాల్లోని ప్రతిభ కలిగిన ఉద్యోగులను ఆకర్షించడంలో స్థానికంగా ఉన్న హౌసింగ్ ఖర్చులు కీలకంగా మారుతాయని నివేదికతెలిపింది. దాంతోపాటు ఉద్యోగులజీవన నాణ్యతపై ప్రభావం పడుతుందని చెప్పింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటుందని, దాంతో సంస్థలు, ఇతర దేశాల్లోని ప్రతిభ ఉన్నవారిని ఆకర్షించే పనిలో ఉన్నాయని నివేదిక తెలిపింది. చాలా కంపెనీలు ముంబైలో తమ కార్యకలాపాలు సాగిస్తుండడంతో విదేశీ ఉద్యోగులకు తగిన జీవన ప్రమాణాలు అందించేలా ఏర్పాటు చేస్తున్నాయి. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో ఖర్చులు పెరిగాయి.



# ఐపిఒలతో ఇన్వెస్టర్లకు కాసుల వర్షం..

**ముంబై, జూన్ 17:** ఈ యేడాది వానాకాలం ఇన్వెస్టర్లకు లాభాల వర్షం కురవనుంది. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లపై కాసుల వర్షం కురిసే అవకాశం ఉంది. వివరాల్లోకి వెళితే, హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్‌తో సహాదాదాపు 56 కంపెనీలు తమ ఐపిఒ, ఎఫ్‌పిఒ ద్వారా రూ.90 వేల కోట్లకుపైగా సమీకరించాలని ప్లాన్ చేస్తున్నాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం సుమారు 17 కంపెనీలు తమ ఐపిఒలను ప్రారంభించేందుకు సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) నుంచి అనుమతి పొందాయి. ఈ కంపెనీల్లో ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్, అలైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిల్లర్స్ ఒక్కొక్కటి సుమారు రూ.1,500 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నాయి. వీటికి తోడు దాదాపు 38 ప్రైమ్ కంపెనీలు జూన్ 7 వరకు సెబికి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ని దాఖలు చేసి తగిన అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయి. పెద్ద ఐపిఒల జాబితాలో స్విగ్గీ రూ.8వేల కోట్లు, బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ రూ.7వేల కోట్లు, ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ రూ.7వేల కోట్లు, ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ రూ.5,500 కోట్లు, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్‌లున్నాయి. బలమై ఫండమెంటల్స్, పెద్ద రిటైల్ భాగస్వామ్యం భారతదేశ బలమైన స్థూల ఆర్థిక మూలాధారాలు, పెద్ద రిటైల్ భాగస్వామ్యం ఐపిఒ మార్కెట్‌ను నడిపిస్తున్నాయని కోటక్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ మేనేజింగ్ డైరెక్టర్, బోర్డు సభ్యుడు వి జైశంకర్ అన్నారు. పెరిగిన ప్రభుత్వవ్యయం, అనుకూలమైన రుతుపవనాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనం పొందుతుందని అంచనా వేయడంతోవృద్ధి ఎజెండా కొనసాగుతుందని భావిస్తున్నారు. ఇలాంటిసానుకూల పరిస్థితుల్లో మార్కెట్లలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ దేశీయ ఇన్వెస్టర్లు ఐపిఒల్లో పెద్ద పాత్ర పోషిస్తున్నారు.







# స్టాక్ మార్కెట్లకు బక్రీద్ సెలవు..

**ముంబై, జూన్ 17:** ఎన్నికల తర్వాత మరోసారి వారాంతంలో కాకుండా మరో రోజుల దేశీయ స్టాక్ మార్కెట్లు క్లోజ్ అయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్ జూన్ 17 సోమవారం బక్రీద్ పండుగ కారణంగా సెలవులోఉన్నాయి. దీంతో వరుసగా మూడు రోజుల పాటు సెలవుల అనంతరం జూన్ 18న మార్కెట్ తెరుచుకుంటుంది. బిఎస్‌ఇ సమాచారం ప్రకారం ఈక్విటీ సెగ్మెంట్, ఈక్విటీ డెరివేటివ్ సెగ్మెంట్, ఎస్ఎల్‌బి కూడా జూన్ 17న మూతపడ్డాయి. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా కూడా మూసివేయబడింది. అయితే ఎంసిఎక్స్ సేవలు మార్కెట్ మాత్రం సాయంత్రం 5 గంటల తర్వాత తెరవబడింది. టాప్ 10 అత్యంత విలువైన సెన్సెక్స్ కంపెనీల్లో ఐదు మార్కెట్ క్యాప్ గత వారం ఏకంగా రూ.85,582.21 కోట్లు పెరిగింది. స్టాక్ మార్కెట్ సానుకూల ధోరణి మధ్య, ప్రభుత్వ రంగ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. దీంతో ఇన్వెస్టర్లు చాలా ఆనందంగా ఉన్నారు.

# ఫండ్స్‌లో నయా ఇన్వెస్టర్ల జోరు

**న్యూఢిల్లీ, జూన్ 17:** మ్యూచువల్ ఫండ్స్ రంగంలో కొత్త ఇన్వెస్టర్ల జోరు కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం 2024-25 మొదటి రెండు నెలల్లోనే మ్యూచువల్ ఫండ్స్‌లో 81 లక్షల కొత్త ఖాతాలు (ఫోలియోలు) నమోదయ్యాయి. మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ డేటాను పరిశీలించగా, మే చివరి నాటికి ఫోలియోలు 18.6 కోట్లకు చేరాయి. ఈ యేడాది మార్చి చివరికి ఉన్న 17.78 కోట్ల ఫోలియోలతో పోలిస్తే 4.6 శాతం పెరిగాయి. ఏప్రిల్‌లో 36.11 లక్షల ఫోలియోలు ప్రారంభం కాగా, మే నెలలో 45 లక్షలుగా ఉన్నాయి. 2023లో నెలవారీ సగటు నూతన ఖాతాల ప్రారంభం 22.3 లక్షలుగా ఉంది. దీంతో పోలిస్తే ఏప్రిల్, మే నెలల్లో రెట్టింపు స్థాయిలో కొత్త ఖాతాలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఒక ఇన్వెస్టర్‌కు ఒక మ్యూచువల్ ఫండ్ పథకంలో పెట్టుబడిని సూచించేదే ఫోలియో. ఇలా ఒక ఇన్వెస్టర్ పలు రకాల పథకాల్లో ఇన్వెస్ట్ చేసినప్పుడు ఒకటికి మించిన ఫోలియోలు కలిగి ఉండడం సహజం. ఇన్వెస్టర్లలో అవగాహన పెంచేందుకు మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ అనుసరిస్తున్న పలు ప్రచార కార్యక్రమాలకు తోడు, ఈక్విటీల బలమైన ప్రదర్శన ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్‌తో పోల్చి చూసినప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో రాబడులు అంత ఆకరణీయంగా లేకపోవడం కూడా ఇన్వెస్టర్ల ధోరణిలో మార్పునకు కారణంగా పేర్కొంటున్నారు. అలాగే పెరుగుతున్న ఆదాయం, డిజిటల్ సాధనాల ద్వారా ఆర్థిక సాధనాల్లో పెట్టుబడులకు ఉన్న సౌలభ్యం వృద్ధికి అనుకూలిస్తున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. కొత్తగా వస్తున్న ఇన్వెస్టర్లలో ఎక్కువ మంది డిజిటల్ ఛానళ్లను ఎంపిక చేసుకుంటున్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఏప్రిల్, మే నెలలో వచ్చిన 81 లక్షల కొత్త ఫోలియో లలో 61.25 లక్షలు ఈక్విటీలకు సంబంధించినవి కావడం విశేషం. దీంతో పరిశ్రమవ్యాప్తంగా మొత్తం ఈక్విటీ ఫోలియోలు 12.89 కోట్లకు పెరిగాయి. మొత్తం ఫోలియోలలో ఈక్విటీల వాటా 69 శాతంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలల్లో డీమ్యాటిక్ విభాగంలోనే 23.19 లక్షల కొత్త ఖాతాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత స్మాల్‌క్యాప్ 8.04లక్షలు, మిడ్‌క్యాప్ ఫండ్ 7.74 లక్షలు విభాగాల్లో కొత్త ఖాతాల ప్రారంభం ఎక్కువగా ఉంది.




# దూకుడు పెంచిన అదానీ..




**ముంబై, జూన్ 17:** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ భూటాన్ ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్‌గేతో సమావేశమయ్యారు. చుఖా ప్రావిన్స్‌లో 570 మెగావాట్ల హైడ్రాలిక్ పవర్ కోసం డ్రక్ గ్రీన్ పవర్ కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. అలాగే కింగ్ జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్ దృష్టిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి భూటాన్ చేస్తున్న కృషిని గౌతమ్ అదానీ ప్రశంసించారు. భూటాన్‌లో జలవిద్యుత్, ఇతర ప్రాజెక్టులకు సహకరించేందుకు అదానీ సుముఖత వ్యక్తం చేశారు. అదానీ భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్‌ను కూడా కలిశారు. భూటాన్ కోసం రాజు దృక్పథం, గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీ కోసం పర్యావరణ అనుకూల మాస్టర్ ప్లాన్ నుంచి ప్రేరణ పొందారు. ఇదే క్రమంలో అదానీ మాట్లాడుతూ కార్బన్ నెగెటివ్, గ్రీన్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ కోసం ఈ పరివర్తన కార్యక్రమాలపై సహకరించడానికి తాను సంతోషిస్తున్నట్లు పేర్కొన్నారు.

# వాణిజ్యం

## భారత్ ఈక్విటీల్లో రూ.11వేల కోట్ల ఎఫ్‌పిఐలు

**న్యూఢిల్లీ, జూన్ 17:** లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రభుత్వం ఏర్పడడంతో దేశీయంగా పెట్టుబడులపై ప్రపంచ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు వస్తున్నాయి. రానున్న బడ్జెట్‌లో ప్రోత్సాహకాలు, రాయితీలు లభిస్తాయనే అంచనాలతో దేశంలో క్రమంగా పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ముగిసిన వారంలో విదేశీ పెట్టుబడిదారులు భారతీయ ఈక్విటీల్లో రూ.11,730 కోట్లను ఇన్వెస్ట్ చేశారు. ఎన్నికలకు ముందు స్తబ్ధుగా ఉన్నవారు ఫలితాల అనంతరం బలమైన పునరాగమనం చేశారు. ఫలితాలు వచ్చిన రోజు భారీగా పతనమైన మార్కెట్ క్రమంగా కోలుకుంది. దీంతో ఎఫ్‌పిఐలు దేశీయ ఈక్విటీలలో కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇదే సమయంలో జూన్ 14 వరకు నెలలో నికర అమ్మకాలు రూ.3,064కోట్లుగా ఉన్నాయి. మరోవైపు ఈ నెలలో ఎఫ్‌పిఐలు డెట్ మార్కెట్‌లో రూ.5,700 కోట్లకుపైగా ఇన్వెస్ట్ చేశారు. దేశంలో సంకీర్ణ కూటమి ఉన్నప్పటికీ, వరుసగా మూడోసారి కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడడం విధాన సంస్కరణలు, ఆర్థిక వృద్ధి కొనసాగింపుపై అంచనాలను పెంచిందని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియా అసోసియేట్ డైరెక్టర్ అన్నారు. ఈ యేడాది ఊహించిన దాని కంటే ద్రవ్యోల్బణం తక్కువగా ఉంటుందనే అంచనాలు కూడా ఎఫ్‌పిఐలు కొనుగోలుకు ఆసక్తి చూపించడానికి ఒక కారణం అయిందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. మేలో ఎఫ్‌పిఐలు ఈక్విటీల నుంచి రూ.25,586 కోట్లను ఉపసంహరించుకున్నారు. ఏప్రిల్‌లో రూ.8,700 కోట్లకుపైగా ఉపసంహరించుకున్నారు. అదే మార్చిలో రూ.35,098 కోట్లు, ఫిబ్రవరిలో రూ.1,539 కోట్లు నికర పెట్టుబడి పెట్టారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14